04-03Pg1exHMNWJQE:Layout 1 3/4/23 12:54 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
4-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 32, పేజీలు : 10+6 వెల : 6.50

మేఘాలయ సిఎంగా మరోసారి సంగ్మా

సమస్యలపై పోరాటానికి ఉద్యోగులు సిద్ధం: ఆస్కార్ రావు

# ఎపికి పెట్టుబడుల వరద

## రూ.13లక్షల కోట్లతో 340 ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనలు

## 6 లక్షలమందికి ఉపాధి అవకాశాలు

## ఎపి అభివృద్ధిలో భాగస్వామి అవుతామన్న ముఖేష్ అంబానీ

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఘనంగా ఆరంభం



శుక్రవారం విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీతో కలిసి ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:** విశాఖ వేదికగా ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) ప్రారంభమైంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు వాణిజ్య ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబాని, జీఎంఆర్ గ్రూపు అధినేత జి.మల్లికార్జునరావు, సయంట అధినేత మోహన్‌రెడ్డి, ఆదానీ పోర్ట్స్ సీఈవో కరణ్ ఆదానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమారమంగళం, బిర్లా, టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల సదస్సుకు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రారంభోత్సవ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు చర్చాగోష్టులు జరిగాయి. వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలపై వీరు చర్చించారు. సాయంత్రం 6 గంటలకు బీచ్‌రోడ్డులోని ఎంజీఎం మైదానంలో అతిథులకు రాష్ట్ర ప్రభుత్వం విందు ఏర్పాటు చేసింది. శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సదస్సు ముగియనుంది. శుక్రవారం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా 20 కీలక రంగాలలో లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ముందుగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, కరణ్ ఆదానీ, జీఎంఆర్ ప్రీతారెడ్డి తదిత రులతో కలిసిజ్యోతి ప్రజ్వలనచేసి సమ్మిట్ ప్రారంభించారు.

≫2

## 6 లేన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు గడ్కరీ ఆమోదం

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నేడు నీరు విద్యుత్ రవాణా కమ్యూనికేషన్ అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తోందన్నారు అదే సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నందుకు సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ చాలా కాలంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి 6 లైన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు సంబంధించి ఒక ముఖ్యమైన డిమాండ్ నా ముందు ఉంచారు. ఈ రహదారి 55 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఖర్చు రూ.6300 కోట్లు అంచనా, అని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేస్తున్నట్లు సభా సమక్షంలో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తన సహకారాన్ని అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..

### -లండన్‌లో రాహుల్

**లండన్,మార్చి 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను ఇటీవల చేపట్టిన భారత్‌జోడో యాత్రలో ఎదురైన ఓ అనుభవం గురించి సంచలన వ్యాఖ్యలుచేశారు. కాశ్మీర్‌లో పర్యటిస్తున్నపుడు తనకు ఉగ్రవాదులు ఎదురయ్యారని రాహుల్ వెల్లడించారు. 'ఆ సమయంలో వారు నన్ను వారు చంపేసేవారే.. కానీ, అలా చేయలేదు' అన్నారు. లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో '21వ శతాబ్దంలో లెర్నింగ్ టు లిజన్' అనే అంశంపై ప్రసం గిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర జమ్మూకాశ్మీర్‌లో సాగుతున్నపుడు ఎదురైన పరిస్థితులను రాహుల్ గుర్తు చేసుకున్నారు. 'ఆ ప్రాంతంలో ఉగ్రదాదులు జరిగే ముప్పు ఉందని, అక్కడ పాదయాత్ర చేయొద్దని భద్రతా సిబ్బంది నాకు చెప్పారు. కానీ, నేను మా పార్టీవాళ్లతో మాట్లాడి.. యాత్రలో ముందుకెళ్లేందుకే నిశ్చయించుకున్నా.. అలా నడుస్తున్నపుడు..ఒకసారి ఓ గుర్తు తెలియని వ్యక్తి నా దగ్గరకు వచ్చి నాతో మాట్లాడాలని చెప్పాడు. కాంగ్రెస్ నేతలు నిజంగానే జమ్మూకాశ్మీర్‌కు వచ్చి ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసుకోవాలనుకుంటున్నారా.? అని అడిగాడు. ఆ తర్వాత కొంతసేపటికి ఆ వ్యక్తి.. కాస్త దూరంగా ఉన్న కొంతమందిని చూపిస్తూ 'వాళ్లంతా ఉగ్రవాదులు' అని చెప్పాడు. ఆ సమయంలో నేను నిజంగానే సమస్యల్లో ఉన్నానేమో అనిపించింది. ఎందుకంటే అలాంటి పరిస్థితుల్లో ఉగ్రవాదులు నన్ను చంపేసేవారే. కానీ, అలా చేయలేదు. వినడానికి ఉన్న శక్తి అది అని రాహుల్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు వినడానికి

≫2

# విశాఖ నుంచే పాలన!

## బలమైన ఆర్థిక కేంద్రంగా ఆవిర్భావం: గ్లోబల్ సమ్మిట్‌లో సిఎం జగన్



శుక్రవారం విశాఖ గ్లోబల్ సమ్మిట్ వేదికపై సిఎం జగన్ సమక్షంలో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్ :** విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా మారుతోందని, ఇక్కడ బలమైన ఆర్థిక కేంద్రం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 సదస్సులో ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ పరిశ్రమల స్థాపనకు భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇక్కడి నుంచే పరిపాలన జరగడంవల్ల మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు యూనిట్లు పోర్టు ఆధారిత మౌళిక సదుపాయాలు, మెడిటెక్ జోన్, టూరిస్ట్ హాట్ స్పాట్‌లో విశాఖపట్నం దేశంలోనే అత్యంత బలమైన ఆర్థిక కేంద్రంగా ఆవిర్భవించిందని ఆయన అన్నారు. విశాఖలో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. విశాఖపట్నం కేవలం పారిశ్రామిక రంగంలో బలమైన నగరమే కాకుండా ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందిదని అన్నారు. ఈ సంవత్సరం ఎంతోకీలకమైందని, సెప్టెంబరు నెలలో ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు అనే లక్ష్యంతో జి 20 సదస్సు నిర్వహి స్తున్నామని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో ఈ సదస్సు అధ్యక్ష బాధ్యతలు అత్యంత కీలకంగా మరనున్నాయని ఆయన అన్నారు. మార్చి చివరి వారంలో జరిగే జి 20 వర్కింగ్ కమిటీ సమావేశాలకు విశాఖ నగరం కూడా ఆతిథ్యం ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవస్థల్లో భారత్ ఒకటని ఆయన వివ రించారు. ఈ దేశం తన సమర్థతను చాటుకుని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అగ్రగమ్య స్థానాల్లో ఒకటిగా ఉద్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధ్యాతను ఇచ్చే ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన నాలుగు ప్రధాన అంశాలు ముడిపడి ఉన్నాయని సిఎం వివరించారు. పర్యావరణ సానుకూలత విధానాలు, ఇండస్ట్రియల్-లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటలై జేషన్, ఎంటర్‌ప్రైజ్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటికి ఉన్నాయని అన్నారు. డీ కార్బొనేషన్ అత్యంత ముఖ్యమైనది, అవసరమైనదని, సాంప్ర దాయేతర ఇంధనం దిశగా మార్పు చెందడానికి తమ ప్రభుత్వం అత్యంత శ్రద్ద చూపుతోందని వివరించారు. సాంప్రదాయేతర ఇందన వనరులు ఎపీలో పుష్కలంగా ఉన్నాయని, 82 గిగావాట్ల సాంప్రదాయేతర ఇందనం ఉత్పత్తిని సాధించడానికి రాష్ట్రంలో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సోలార్, విండ్, పంప్‌డ్ స్టోరేజీ విధానాలు సంమిళితంగా పొందడానికి అవకాశాలు ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో ఏపీ ఒకటని ఆయన పేర్కొ

≫2



# 5న 'పోలవరం'పై కీలక సమావేశం

## ప్రాజెక్టు క్షేత్రం వద్దే భేటీ

### హాజరు కానున్న కేంద్ర జలసంఘం ప్రతినిధులు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిధులు విడుదల ఇతర అనేక కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 5వ తేదిన సమావేశం జరుగనున్నది. అత్యంత ప్రాధాన్యతతో కూడి అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటారు. ఈ డ్యాంకు సంబంధించిన పలు కీలకంశాలను సమావేశంలో చర్చిస్తారు. ఆయా అంశాలపై అధ్యయనం చేస్తారు. ఆకృతులకు, ఇతరంశాల్లో సాంకేతికంగా ముందుకు సాగేందుకు నిర్ణయాలు వెలువరించే డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్‌పీ) ఈ నెల 5వ తేదిన ప్రాజెక్టు క్షేత్రం వద్ద సమావేశం కానుంది. ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం ప్రతినిధులు, జలవిద్యుత్తు పరిశోధన సంస్థ, మట్టి పరిశోధనా కేంద్రం, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చిసెంటర్(ఎస్ఈఆర్‌సీ, చెన్నయి). ఐఐటీ డిల్లీ, తిరుపతి నిపుణులు కుడా వస్తున్నారు. ప్రధాన డ్యాం నిర్మాణానికి ఎంతో

≫4


శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన బచ్చుల అంత్యక్రియల్లో పాడె మోస్తున్న చంద్రబాబు, అచ్చెన్న

## ముగిసిన బచ్చుల అంత్యక్రియలు

3లో

### మాజీ మంత్రి నారాయణ దంపతులను

## ఇంటి దగ్గరే విచారించాలి

### హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పొంగూరు నారాయణపై నమోదైన అమరావతి ప్రాంత మాస్టర్ ప్లాన్, ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) అలైన్‌మెంట్ కేసు విచారణలో హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. నారాయణను, ఆయన భార్య రమాదేవితోపాటు నారాయణ విద్యాసంస్థల ఉద్యోగి ప్రమీలను ఇంటి దగ్గరే విచారించాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో అవతవకలకు పాల్పడ్డారని నారాయణ, మరికొందరిపై సీఐడీ కేసులు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి నారాయణ, ఆయన భార్య రమాదేవి, విద్యాసంస్థల

≫2




# 14నుంచి అసెంబ్లీ

## అదేరోజు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం: నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మార్చి14న జరుగనున్నాయి, ఈ సమావేశాల్లో తొలి రోజునే శాసనసభ, శాసన మండలిలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించి రాజ్‌భవన్‌నుంచి గవర్నర్ అబ్దుల్ నశీర్ నోటిఫికేషన్‌ను జారీ చేసారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గవర్నర్ ప్రసంగానికి 15వ తేదీన ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. అదే రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గవర్నర్ ప్రసంగంపై మాట్లాడతారు. ఉభయ సభలను 10 నుంచి 12రోజుల్లో ముగించే దిశలో కార్యచరణ రూపొందించారు. సమావేశాల్లో కీలకమైన బడ్జెట్‌ను 17వ తేదిన ప్రవేశపెడతారు. సమావేశాలకు ఉగాది సందర్భంగా మార్చి22న, ఆ మరుసటి దినాన శెలవులను ఇచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో మార్చి 28,29 తేదీల్లో జీ-20 సదస్సులు జరుగుతాయి. ఆ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలను వాటి కన్నా ముందుగా ముగించే అవకాశం ఉంది.. ఈ సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణ, రాజధానుల ఏర్పాటు తదితరంశాలపై చర్చించే అవకాశంగాని, తీర్మానం చేసే అవకాశంగాని లేదంటున్నారు. ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఆ దిశలో చర్చ అనవసరం అని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే విశాఖపట్టణానికి తాను కార్యనిర్వాహణంశాల పరంగా వెళ్ళడం, తన మజిలీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై సీఎం జగన్ ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశాలున్నాయని అధికారపార్టీ నేతలుఅంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న పదవీకాలం ముగియనున్న శాసనసభనుంచి ఎన్నికైన ఏడుగురి ఎంఎల్‌సీల పదవి కాలం ముగు స్తుంది. ఈ సమావేశాలు జరుగుతుండగానే ఏడుగురి ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు సచివాలయ ప్రాంగణంలో సీఎం జగన్ అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.

# పెండింగ్ పెట్టు-'లక్షలు' కొట్టు!

### రిజిస్ట్రేషన్‌శాఖలో అవినీతి అధికారులకు వరం 'ఎనీవేర్'

### కడపలోనే 1000 డాక్యుమెంట్లు పెండింగ్?

### అక్రమాలపై సిఎంకు ఫిర్యాదు

### డిఐజికి నివేదిక పంపిన డిఆర్

**రాజంపేట అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు శాఖలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు బరితెగించిన అవినీతి అధికారులకు వరంగా మారాయి. లోకల్‌గా రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు కొందరు సబ్‌రిజిస్ట్రార్‌లు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందనే కారణంతో పాటు అభివృద్ధి చెందిన సాంకేతికత దృష్ట్యా ఎక్కడైనా(ఎనీవేర్) రిజిస్ట్రేషన్ చేసుకొనేలా రూపొందించిన ఆప్షన్ వారి అవినీతికి ప్రధాన దారిగా మారింది. ఎనీవేర్ ఆప్షన్‌లో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసే సబ్‌రిజిస్ట్రార్‌లు కొందరైతే తమ దగ్గరకు వచ్చిన డాక్యుమెంట్లను వివిధ కారణాలతో పెండింగ్ పెట్టి లక్షలాది రూపాయలు అక్రమార్జనకు పాల్పడేవారు మరికొందరు. రాజంపేటలో ప్రభుత్వ భూములు స్థానికంగా కాకుండా తిరుపతిజిల్లా రేణిగుంటలో రిజిస్ట్రేషన్ జరిగి ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లు సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. కడపలో ఏకంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూమినే రాయచోటిలో కాకుండా కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం సంచలనం సృష్టించింది. బదిలీపై వెళుతూ కూడా బాధ్యతలు స్వీకరించే అధికారికి పెండింగ్ డాక్యుమెంట్లు అప్పగించకుండా వెళుతున్నారంటే వారి ధీమా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల సిఎంకు కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయం వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాయచోటి కలెక్టరేట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూములు కడపలో రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్‌పై బదిలీ వేటు వేసి కొద్దిరోజులకే తిరిగి అక్కడే పోస్టింగ్ ఇవ్వడం రిజిస్ట్రేషన్‌శాఖలోనే రికార్డుగా ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే సిఎంకు అక్రమాలపై ఫిర్యాదు చేసిన వారు వివరించినట్లు సమాచారం. కడపజిల్లాలో 1000కి పైబడి పెండింగ్ డాక్యుమెంట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్నట్లు సమాచారం. అనధికారికంగా పెండింగ్ పెట్టి ఒక్కో డాక్యుమెంట్‌కు లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రమైన కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఇలా వందలాది డాక్యుమెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. బదిలీ వేటుతో విజయవాడకు వెళ్లిన సమయంలోనే 190 డాక్యు మెంట్లు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. బాధ్యతలు స్వీకరించిన అధికారి ఈ విషయం గ్రహించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే తాను మరలా ఇదే కేంద్రానికి వస్తానని, అందుకే అప్పగించలేదని ఆ అధికారి ఉన్నతాధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెండింగ్ డాక్యుమెంట్ల సంఖ్యఇంకా కొన్ని వందలకు

≫2



## ప్రముఖ రచయిత్రి కె.రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత

3లో

# తిరుమలపై విద్యుత్ 'ధర్మ రథాలు'

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చేరుకునే భక్తులు వేలాదిమంది కొండపై ఒకచోట నుంచి మరో చోటుకి సులభంగా చేరవేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఉచిత ధర్మరథాలను నడుపుతోంది. ఈ ఉచిత బస్సుల వల్ల అత్యధిక శాతం మంది భక్తులు తిరుమలకొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుంచి జిఎన్‌సి, ఏఎన్‌సి, హెచ్‌విసి, అన్నమయ్యవనం, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఏటిసి, అదనపు ఇఒ కార్యాలయం, వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, చివరకు ఆనందనిలయం సమీపంలోనికి చేరుకునేందుకు వీలుగా ఉచితధర్మరథాలు డీజిల్‌తో నడిచేవి

≫4



04-03Pg2exHMNWJQE:Layout 1 3/4/23 12:55 AM Page 1



# ఎపికి పెట్టుబడుల వరద



శుక్రవారం విశాఖలో గ్లోబల్ సమ్మిట్ వేదికపై కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని సన్మానిస్తున్న సిఎం జగన్

≫అనంతరం పారిశ్రామిక వేత్తలను ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్య మంత్రి ప్రసంగించారు. రాష్ట్రానికి సమ్మిట్ వలన 340 పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్వెస్టర్లకు సమ్మిట్‌కు విచ్చేసిన మహా దిగ్గజాలకు ఆయన అభినందనలు తెలిపారు. రాజధానిగా మారనున్న విశాఖలో గ్లోబల్ సమ్మిట్ జరగడం గర్వంగా ఉందన్నారు. కొన్ని ఎంవోయులు శనివారం జరుగుతాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖ చిన్న ఏకనామిక్ హబ్‌గా మారుతుందన్నారు. ఇండియాలో అతి కీలకమైన రాష్ట్రంగా ఏపీ అవతరించిందని ఆయన తెలిపారు.

## పెట్టుబడులకు కారణం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్: మంత్రి అమర్నాథ్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్ చూసి వచ్చిన పెట్టుబడులు ఇవి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట వేదిక వద్ద శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబానీ, ఆదానీ, జిందాల్, ఒబెరాయ్, జిఎంఆర్ కృష్ణ ఎల్లా, భజంగా వంటి పారిశ్రామిక ప్రముఖులు రాష్ట్రంలో పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను గురించి ఎంత ఆజిటివ్ గా మాట్లాడారు. తెలుగు ప్రజలంతా చూశారని ఇంతకన్నా ఉదాహరణ ఏముంటుందని ప్రశ్నించారు. కరోనా సమయాన్ని కూడా తట్టుకొని నిర్ణీతసమయాన్ని ముందే ఏ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏ విధంగా చొరవ తీసుకుందో పారిశ్రామికవేత్తలు చెప్పిన మాటలు కూడా కళ్ళు ఉండి చూడలేని, నోరు ఉండి మాట్లాడలేని వారికి ఏం చెబుతామని మంత్రి అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని పారిశ్రామి కవేత్తలు నమ్ముతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని సహజ వనరులను వర్క్ ఫోర్స్‌ని చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు తరలి వచ్చారని ఆయన చెప్పారు. 14సెక్టర్లలో పెట్టుబడులు వస్తాయని ఆశించామని అవి 20 వరకు పెరగటం తమకు మరింత ఆనందంగా ఉందని అన్నారు. 13 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులలో కనీసం 90 శాతం గ్రౌండ్ అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఒక్కో పరిశ్రమకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి పెట్టుబడులు కార్యరూపం దాల్చిన చూడాలని సీఎం గట్టిగా చెప్పారని ఆయన అన్నారు. పెద్దఎత్తున పారి శ్రామిక సదస్సు విజయవంతంగా జరుగుతున్నా కొంతమంది దీనిపై విమ ర్శలు చేయడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీయడానికి అచ్చెన్నాయు డు ప్రయత్నిస్తున్నారని నేటి సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రము ఖులను వారు ఎప్పుడైనా చూసారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. 13 లక్షల కోట్లు పెట్టుబడితో 20 రంగాల్లోని 6 లక్షల మందికి ఉపాధితో 340 ప్రతిపాదనలు అందాయని ప్రకటించడం గర్వకారణం. ఈ రోజు మేము 11 లక్షల కోట్లతో 92 ఎంఒయులను అమలు చేస్తా ము, మిగిలినవిరేపు అమలుచేయబడతాయని అన్నారు. ఈ సమ్మి ట్‌లో మీరు మాకు ముఖ్యమని దేశీయ, అంతర్జాతీయ సమాజానికి తెలియచేయాలనుకుంటున్నాము. రాష్ట్రం అందించే అవకాశాలు, ఆరోగ్యకరమైనపోటీ, దీర్ఘకాలిక భాగస్వామ్యానికి దాని ప్రాధాన్యతను అన్వేషించాలన్నారు. మేము జి.20 హోస్ట్ చేస్తున్నందువల్ల 2023 భారతదేశానికి ముఖ్యమైన సంవత్సరం. మోడీ నేతృత్వంలోని భారతదేశం యొక్క జి20 నాయకత్వం మాకు నిర్ణయాత్మక క్షణం అవుతుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలో ఒకటి, విదేశీ ప్రత్యక్షపెట్టుబడులకు కూడా ఎపిరాష్ట్రానికి అగ్రగామిగా ఉంది, సుదీర్ఘ తీరప్రాంతంతో సమృద్ధిగా సహజ వనరులను కలిగి ఉంది, ఎపిలో అభివృద్ధి చెందిన ఓడరేవులు, 6 విమానాశ్రయాలు, 3 పారిశ్రామిక కారిడార్లు, వ్యూహా త్మక ప్రదేశం, నైపుణ్యం కలిగిన యువత, విధానఫ్రేమ్‌వర్క్‌తో చురుకైన ప్రభుత్వంతో కూడిన బలమైన ఇన్‌ఫ్రా రాష్ట్రానికి సహాయం చేస్తున్నాయి. ఎపి హెచ్ఎ 11 శాతం కంటే ఎక్కువ సంవత్సరానికి అత్యధిక జిఎస్‌డిపి వృద్ధిని సాధించిందన్నారు. ఎగుమతులుపెరిగాయి, ఎస్‌డిజి లక్ష్యాలతో నీతి అయోగ్ భారతదేశంలో మూడో స్థానంలో నిలిచింది.

**ఎపికి నాలుగ కీలక స్థంభాలు, గ్రీనికేషన్ డీకార్బనైజేషన్, పారిశ్రామిక, లాజిస్టిక్స్‌ఇన్‌ఫ్రా, -తూర్పు నుండి ఇంజా యొక్క పొడవైన తీరరేఖ గేట్‌వే, -డిజిటలైజేషన్, వ్యవస్థాపకత:** భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా ఎపికి అవకాశం ఉంది. మూడ పారిశ్రామిక కారిడార్లున్న ఏకైక రాష్ట్రం ఇది. దేశీయంగా అంతర్జాతీయ ఆమోదాలకోసం వన్‌స్టాప్ డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్ 21 రోజుల్లో అనుమతులు వస్తాయి. వ్యవస్థాపకత ఇది అనుకూలమైన వాతావరనంతో ఉంటుంది. ఇఒడిబిలో రాష్ట్రం స్థిరంగా మొదటి స్థానంలో ఉంది. సర్వేలో 97.89 శాతం. విజయం అనుకూలత గురించి మాట్లాడుతుంది. సంపూర్ణ చట్టాలను రద్దుచేయడంతో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమ ప్రమేయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో 26 నైపుణ్య కళాశాలలను కలిగి ఉంది. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధిని నిర్ధారించడానికి నేను అభినందిం చాలనుకుంటున్నాను. పునరుద్ఘాటించాలనుకుంటున్నా నన్నారు. ఎపిలోని వివిధ రంగాల సంభావ్యతను పాల్గొని, నిమగ్నమవ్వాలని, అన్వేసించాలని వ్యాపార నాయకులందరినీ మేము కోరుతున్నా మన్నారు. మేము ఒక ఫోన్‌కాల్ దూరంలో ఉన్నామని, ఇది మా హామీ అని మేము మీకు హామీ ఇవ్వాలి .వైజాగ్ ఎగ్జిక్యూటవ్ క్యాపి టల్‌గా ఉంటుందని, ఇది ఇఒడిబిలో మాకు సహాయపడుతుందని సిఎం జగన్మోహనరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.



విశాఖలో శుక్రవారం ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు



పారిశ్రామికవేత్త జిఎంఆర్‌ను సన్మానిస్తున్న సిఎం జగన్

# గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడుల జోరు

**ప్రభాతవార్త, న్యూస్‌నెట్‌వర్క్:** విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023లో దేశీయ. అంతరా ్జతీయ కార్పొరేట్ దిగ్గజాలు పాల్గొన్నాయి. మొదటి రోజు శుక్రవారం పలు సంస్థలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ఆమోదం తెలిపాయి. కీలక రంగాల్లోఎంవోయులు చేసుకున్నారు. ముఖేష్ అంబానీ స్వయంగా పాల్గొన్న ఈ సమ్మిట్‌లో 10 గిగావాట్ల రెన్యూబుల్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పా టుచేయనున్నట్లు ప్రకటించారు. జిందాల్ గ్రూప్ నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో మూడు మిలియన్ టన్నుల స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు సంస్థ చైర్మన్ జిందాల్ ఆమోదం తెలిపారు.

| | |
|---|---|
| ఎన్టీపీసా .... | 2.35 లక్షల కోట్లు |
| ఏబీసీ లిమిటెడ్ .... | 1.20 లక్షల కోట్లు |
| రెన్యూ పవర్ .... | 97,550 కోట్లు |
| ఇండోసొల్ .... | 76,033 లక్షల కోట్లు |
| ఏసీఎంఈ .... | 68,976 లక్షల కోట్లు |
| టీఈపీఎస్‌ఓఎల్ .... | 65,000 లక్షల కోట్లు |
| జేఎస్‌డబ్ల్యూ గ్రూప్.... | 50,632 లక్షల కోట్లు |
| హాంచ్ వెంచర్స్ .... | 50 వేల కోట్లు |
| అవాడా గ్రూప్ .... | 50 వేల కోట్లు |
| గ్రీన్ కో .... | 47 వేల కోట్లు |
| ఓసీఐఓఆర్ .... | 40 వేల కోట్లు |
| హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ .... | 30 వేల కోట్లు |
| వైజాగ్ టెక్ పార్క్.... | 21,844 కోట్లు |
| అదానీ ఎనర్జీ గ్రూప్ .... | 21,820కోట్లు |
| ఎకోరేస్ ఎనర్జీ .... | 15,500కోట్లు |
| సెరంటికా .... | 12,500కోట్లు |
| ఎన్‌హెచ్‌పీసీ .... | 12 వేల కోట్లు |
| అరబిందో గ్రూప్ .... | 10,365 కోట్లు |
| ఓ2పవర్ గ్రూప్ .... | 10 వేల కోట్లు |
| ఏజీపీ సిటీ గ్యాస్ .... | 10 వేల కోట్లు |
| జేసన్ ఇన్‌ఫ్రా .... | 10 వేలకోట్లు |
| ఆదిత్య బిర్లా గ్రూప్ .... | 9,300 కోట్లు |
| జిందాల్ స్టీల్స్ .... | 7,500 కోట్లు |
| టీసీఎల్ .... | 5,500 కోట్లు |
| ఏఎం గ్రీన్ ఎనర్జీ .... | 5 వేల కోట్లు |
| ఉత్కర్ష అల్యూమినియం .... | 4,500 కోట్లు |
| ఐవోసీఎల్ .... | 4,300 కోట్లు |
| వర్షిణి పవర్ .... | 4,200 కోట్లు |
| ఆశ్రయం ఇన్‌ఫ్రా .... | 3,500 కోట్లు |
| మైహోమ్స్ .... | 3,100 కోట్లు |
| వెనికా జల విద్యుత్ .... | 3 వేల కోట్లు |
| డైకిన్ .... | 2,600 కోట్లు |
| సన్నీ ఓపోటెక్ .... | 2,500 కోట్లు |
| భూమి వరల్డ్ .... | 2,500 కోట్లు |
| అల్ట్రాటెక్ .... | 2,500 కోట్లు |
| ఆంధ్రా పేపర్ .... | 2 వేల కోట్లు |
| మోండాలెజ్ .... | 1,600 కోట్లు |
| అంప్లస్ ఎనర్జీ .... | 1,500 కోట్లు |
| గ్రిడ్ ఎడ్జ్ వర్క్స్ .... | 1,500 కోట్లు |
| టీవీఎస్ .... | 1,500 కోట్లు |
| హైజెన్‌కో .... | 1,500 కోట్లు |
| వెల్స్‌పన్ .... | 1,500 కోట్లు |
| ఒబెరాయ్ గ్రూప్ .... | 1,350 కోట్లు |
| దేవభూమి రోప్‌వేస్ .... | 1,250 కోట్లు |
| సాగర్ పవర్ .... | 1,250 కోట్లు |
| లారస్ గ్రూప్ .... | 1,210 కోట్లు |
| ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ .... | 1,113 కోట్లు |
| డెక్కన్ ఫైన్ కెమికల్స్ .... | 1,110 కోట్లు |
| డ్రీమ్ వ్యాలీ .... | 1,080 కోట్లు |
| భ్రమరాంబ గ్రూప్ .... | 1,038 కోట్లు |
| మంజీరా హోటల్స్ .... | వెయ్యి కోట్లు |
| ఏస్ అర్బన్ డెవలపర్స్ .... | వెయ్యి కోట్లు |
| శారదా మెటల్స్ .... | వెయ్యి కోట్లు |
| ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్ .... | వెయ్యి కోట్లు |
| సెల్‌కాన్ .... | వెయ్యి కోట్లు |
| తుని హోటల్స్ .... | వెయ్యి కోట్లు |
| విష్ణు కెమికల్స్ .... | వెయ్యి కోట్లు |

# ఇంటి దగ్గరే విచారించాలి

≫ ఉద్యోగి ప్రమీలను ఈ నెల ఆరున విచారణకు హాజరు కావాలని సీఐడీ ఆదేశించింది. దీనిపై నారా యణ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపున హైకోర్టులో మాజీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. మహిళలను ఇంటి దగ్గరే విచారించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు లున్నాయని దమ్మాలపాటి కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని పిటిషనర్లును ఇంటి దగ్గరే విచారించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:03/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 135784
2nd Prize Rs.7000/- 46309
3rd Prize Rs.3500/-
15636 17216 20582 22097 30807
46849 48306 59542 85173 87644
4th Prize Rs.200/-
1863 1951 3493 5364 6425 7618 7651
7760 9222 9261
5th Prize Rs.100/-
2202 2844 2931 3733 4884 5254 6205
7464 7912 9944
6th Prize Rs.50/-
0068 1589 3394 5034 6268 7481 9231
0080 1659 3583 5073 6273 7967 9418
0444 2140 3608 5174 6559 8014 9449
0462 2208 3626 5195 6695 8098 9475
0477 2278 3651 5229 6732 8308 9512
0784 2286 3893 5405 6925 8436 9690
0903 2357 4090 5457 6947 8443 9767
0922 2461 4123 5538 7062 8500 9917
1093 2596 4261 5982 7083 8541 9959
1201 2933 4554 5995 7155 8563 9984
1209 2964 4688 6005 7220 8676
1219 3265 4738 6027 7243 8712
1251 3294 4818 6056 7264 8734
1335 3345 4954 6201 7384 9005
1395 3391 4971 6226 7404 9115

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 842135
2nd Prize Rs.7000/- 13405
3rd Prize Rs.3500/-
17460 20470 44076 44278 45901
49953 55661 64767 70406 97066
4th Prize Rs.200/-
1666 2410 3559 3561 5776 6030 6032
6979 7137 9096
5th Prize Rs.100/-
0587 2852 4268 4887 5421 6975 7181
7873 7876 8500
6th Prize Rs.50/-
0146 1386 2713 4402 5856 7139 8846
0257 1466 2749 4538 5886 7293 8860
0533 1786 2774 4655 6104 7331 9027
0562 1805 2786 4703 6111 7588 9092
0597 1973 3374 4710 6115 7788 9200
0605 2027 3376 4735 6150 7836 9400
0634 2073 3599 4920 6298 7945 9566
0641 2111 3661 4936 6736 8005 9706
0890 2281 3894 4957 6804 8159 9886
1002 2316 3948 5034 6817 8220 9969
1038 2562 4054 5187 6824 8317
1102 2617 4063 5335 7015 8614
1116 2623 4178 5400 7034 8659
1125 2624 4312 5648 7116 8762
1202 2676 4391 5849 7133 8831

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:03/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 352467
2nd Prize Rs.7000/- 26466
3rd Prize Rs.3500/-
09484 10023 24995 30787 37010
54256 67623 75052 81599 82987
4th Prize Rs.200/-
0216 1536 3280 3355 4546 5969 6069
7047 7092 9058
5th Prize Rs.100/-
0290 0683 1638 2551 3013 5472 5543
7565 8933 8942
6th Prize Rs.50/-
0061 1250 1923 3793 5755 7702 9150
0123 1394 1961 3802 5848 7939 9192
0125 1397 2052 3944 6014 7941 9305
0221 1497 2127 4076 6060 7985 9325
0360 1517 2257 4259 6286 8025 9405
0463 1531 2502 4348 6596 8040 9467
0480 1549 2548 4443 6709 8094 9551
0663 1679 2641 4481 6739 8293 9701
0737 1745 2914 4742 6894 8401 9811
0824 1783 3017 4808 7076 8429 9958
0869 1804 3063 4913 7102 8461
0975 1830 3349 4975 7251 8838
1158 1858 3378 5060 7301 8988
1162 1889 3516 5328 7442 9003
1170 1909 3748 5471 7580 9023

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 528526
2nd Prize Rs.7000/- 32649
3rd Prize Rs.3500/-
02537 02881 29200 32302 38512
41801 46140 54534 87370 88024
4th Prize Rs.200/-
0282 0893 2174 2833 3246 4906 6310
7920 7928 8126
5th Prize Rs.100/-
1482 2168 2480 4025 4648 4779 5083
5504 7410 7573
6th Prize Rs.50/-
0078 1213 3211 4835 5896 7112 8388
0235 1395 3408 4874 5915 7155 8422
0443 1528 3512 4960 5973 7244 8511
0465 1657 3713 5112 5994 7259 8855
0474 1723 3895 5139 6107 7266 8948
0610 1762 4005 5143 6202 7651 8954
0657 1854 4013 5148 6303 7712 8983
0828 2422 4151 5202 6410 7931 9401
0841 2466 4317 5213 6427 7933 9754
0966 2749 4448 5215 6693 7942 9909
0968 2753 4455 5570 6710 7999
1100 2781 4533 5694 6747 8010
1119 2989 4543 5702 6879 8029
1196 3046 4580 5765 7094 8130
1199 3114 4701 5844 7107 8246

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:03/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 727359
2nd Prize Rs.7000/- 68309
3rd Prize Rs.3500/-
09568 18952 27415 50648 60532
64388 71779 80441 82800 95867
4th Prize Rs.200/-
0036 2033 3690 5113 5126 7433 8999
9412 9827 9974
5th Prize Rs.100/-
0024 1190 2367 2905 3464 3558 6171
7045 7809 7981
6th Prize Rs.50/-
0162 2431 3365 4753 6149 7426 9072
0376 2485 3381 4807 6154 7658 9224
1012 2595 3470 4842 6268 7778 9447
1060 2680 3485 5099 6483 7959 9504
1063 2726 3517 5118 6504 8033 9515
1066 2759 3712 5342 6639 8111 9572
1193 2781 3892 5523 6707 8115 9597
1414 2802 4069 5558 6753 8154 9693
1599 2819 4159 5597 7033 8201 9863
1881 2931 4167 5781 7042 8211 9867
1957 3249 4368 5942 7048 8577
2065 3259 4489 6006 7084 8749
2078 3268 4531 6085 7105 8820
2110 3303 4606 6115 7142 8903
2133 3355 4710 6148 7158 9014

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 417893
2nd Prize Rs.7000/- 95915
3rd Prize Rs.3500/-
06514 24097 24545 30039 41197
41873 51676 53118 64708 92540
4th Prize Rs.200/-
0219 2869 3487 6009 6042 6605 6917
7512 7735 9547
5th Prize Rs.100/-
0117 1529 2038 2088 4433 5941 6271
6690 6831 9099
6th Prize Rs.50/-
0399 2101 3627 4594 5591 6488 8711
0514 2398 3733 4664 5594 6568 8734
0695 2514 3776 4699 5599 6650 9174
0947 2562 3784 4720 5849 6899 9451
1032 2594 3808 4871 5870 6903 9531
1044 2809 4187 4918 5886 7354 9763
1094 2829 4256 4990 6002 7427 9787
1133 2913 4261 5068 6049 7508 9849
1402 2947 4315 5128 6125 7561 9886
1552 2960 4390 5217 6189 7933 9942
1580 3005 4507 5227 6246 8087
1656 3082 4510 5450 6258 8339
1717 3160 4526 5510 6294 8465
1829 3231 4542 5520 6377 8580
1932 3254 4582 5530 6400 8645

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:03/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 667235
2nd Prize Rs.7000/- 05031
3rd Prize Rs.3500/-
12315 19494 20391 33822 62652
65660 67795 69750 74361 92511
4th Prize Rs.200/-
0239 2306 2800 4251 5293 5400 6879
6884 9233 9508
5th Prize Rs.100/-
0217 2212 2639 2829 3039 3417 7384
8026 9470 9876
6th Prize Rs.50/-
0065 1643 2807 4519 6145 7247 8799
0161 1666 2921 4603 6220 7268 8922
0210 1783 2979 4655 6227 7708 9021
0342 1789 3020 4812 6258 7931 9320
0496 1820 3537 4904 6334 7938 9325
0562 1982 3632 5181 6385 7939 9407
0697 2018 3677 5229 6434 7961 9418
0773 2032 3683 5317 6510 8065 9700
0799 2058 3790 5335 6524 8178 9886
0880 2105 4124 5373 6624 8355 9936
1135 2257 4176 5692 6831 8385
1265 2324 4241 5774 7078 8592
1273 2551 4371 5800 7080 8599
1286 2591 4459 5835 7177 8663
1543 2677 4504 6038 7197 8779

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 943240
2nd Prize Rs.7000/- 73355
3rd Prize Rs.3500/-
05986 11457 14752 27440 28803
39896 41229 47736 56177 91942
4th Prize Rs.200/-
1237 3152 3749 5139 5252 6451 6708
7087 7388 9566
5th Prize Rs.100/-
0831 1029 2923 3311 4932 5135 6622
7969 8850 9889
6th Prize Rs.50/-
0001 1865 3556 4794 6094 7914 9133
0179 2091 3589 4854 6172 8030 9215
0296 2137 3635 5086 6429 8080 9226
0501 2167 3997 5255 6532 8081 9313
0716 2169 4026 5266 6584 8353 9318
0746 2264 4159 5358 6643 8371 9467
0797 2278 4169 5434 6905 8390 9625
0849 2298 4193 5465 6926 8619 9688
0871 2358 4208 5493 6964 8644 9885
1231 2732 4348 5726 7303 8887 9903
1541 2895 4596 5740 7370 8929
1543 2930 4608 5890 7402 8951
1599 3401 4640 5957 7442 9054
1614 3520 4654 5977 7529 9090
1698 3545 4699 6004 7549 9104

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:03/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 632716
2nd Prize Rs.7000/- 54823
3rd Prize Rs.3500/-
14659 16124 16375 16913 19854
41447 50215 61337 68832 83359
4th Prize Rs.200/-
1722 2809 3135 4851 5723 6749 7100
8116 8851 9084
5th Prize Rs.100/-
3176 3273 4116 5496 6326 7032 7315
7449 7525 7670
6th Prize Rs.50/-
0116 2325 3557 5192 6672 7488 8884
0439 2399 3606 5251 6753 7502 8987
0628 2471 3634 5368 6766 7769 9095
0748 2479 3694 5851 6879 7773 9153
0859 2524 3722 6074 6880 7856 9162
1006 2554 3941 6241 6935 7937 9322
1235 2658 4059 6267 6937 7998 9705
1375 2950 4167 6372 6995 8086 9741
1472 3079 4255 6428 7021 8111 9758
1697 3228 4519 6447 7023 8150 9763
1762 3268 4569 6456 7035 8184
1828 3307 4637 6501 7137 8293
1855 3336 4725 6545 7271 8549
1865 3428 4760 6613 7364 8582
2185 3546 4838 6627 7396 8776

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 434938
2nd Prize Rs.7000/- 73917
3rd Prize Rs.3500/-
00467 11371 12319 19607 26221
67977 74059 77972 93284 97770
4th Prize Rs.200/-
0903 1421 4234 4750 4970 5341 5932
7799 8284 8699
5th Prize Rs.100/-
3364 5085 5413 5415 5456 5570 5779
7045 7488 8942
6th Prize Rs.50/-
0063 1354 2781 3960 5267 7222 9245
0262 1672 3023 3978 5351 7245 9427
0269 1930 3104 4084 5702 7443 9434
0310 1973 3114 4123 5943 7623 9440
0335 2013 3156 4140 6062 7831 9474
0345 2026 3225 4199 6076 8046 9576
0456 2125 3302 4576 6096 8058 9597
0466 2136 3332 4605 6435 8127 9733
0478 2158 3537 4744 6500 8186 9781
0482 2176 3617 4767 6719 8756 9939
0528 2357 3724 4780 6731 9000
0740 2465 3770 5096 6768 9099
0931 2661 3784 5155 7020 9163
1054 2692 3905 5178 7067 9178
1311 2754 3942 5215 7079 9183

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:03/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 237303
2nd Prize Rs.7000/- 94803
3rd Prize Rs.3500/-
15563 26494 37569 48440 48984
59658 61197 61579 72631 83642
4th Prize Rs.200/-
0700 0908 2359 2913 5881 7002 7205
7890 8594 9699
5th Prize Rs.100/-
0172 1018 1235 1581 3185 4447 5353
6806 9111 9439
6th Prize Rs.50/-
0003 1597 3495 4987 6637 7797 9166
0098 1661 3635 5349 6702 8265 9170
0143 1783 3741 5408 6710 8267 9212
0183 1860 3760 5601 6742 8279 9291
0278 1897 3853 5622 6762 8284 9430
0525 1951 3875 5679 6821 8332 9564
0921 2155 3964 5702 7147 8435 9573
1021 2182 4041 5752 7276 8500 9598
1073 2279 4241 5813 7307 8508 9644
1081 2455 4249 6013 7321 8587 9869
1130 2707 4317 6093 7473 8632
1190 2931 4736 6151 7563 8713
1427 3000 4755 6299 7609 8993
1518 3028 4811 6454 7676 9018
1591 3454 4961 6630 7706 9060

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 647803
2nd Prize Rs.7000/- 71952
3rd Prize Rs.3500/-
14438 14781 25320 36330 36924
58663 69700 71520 82770 93739
4th Prize Rs.200/-
1510 1803 1930 2296 2632 3417 4165
4368 6104 7843
5th Prize Rs.100/-
0714 1733 1857 2291 3316 4303 4635
5567 7177 8944
6th Prize Rs.50/-
0137 1228 2847 4181 6223 7238 9090
0140 1453 2899 4249 6269 7284 9299
0172 1529 2906 4377 6438 7301 9301
0186 1657 2925 4432 6589 7567 9333
0201 1728 2944 4552 6661 7790 9561
0411 1798 3038 4617 6694 7899 9610
0455 1933 3214 4647 6716 7965 9835
0537 1958 3475 4659 6820 8005 9901
0544 1997 3543 4689 7020 8035 9925
0634 2032 3640 4732 7051 8037 9943
0736 2408 3820 4765 7096 8086
0932 2613 3822 4980 7116 8524
1013 2650 3857 5281 7118 8535
1094 2800 3992 5653 7141 8628
1206 2841 4092 5819 7157 9018

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పర్యాటక వైభవం: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:** విశాఖలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో మొదటి రోజు వివిధ రంగాలతో పాటు పర్యాటక రంగంలోనూ పెట్టుబడులు వెల్లువెత్తాయని రాజ్యసభ సభ్యులు వైకాపాజాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం గ్లోబల్క్ష ఇన్వెస్టర్స్ సమ్మిట్ కి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఒక్క పర్యాటక రంగంలోనే 21050.86కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆ రంగానికి చెందిన దిగ్గజ సంస్థలు, ఒబెరాయ్, తాజ్, గ్వారీ సన్ గ్రూప్స్ ముందుకు వచ్చాయని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు స్టార్ హోటల్ వచ్చాయిని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు,స్టార్ హోటళ్లు, వాటర్ స్పోర్ట్స్ వంటి 122 పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు పారి శ్రామిక దిగ్గజాలు సిద్ధపడినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడుల ద్వారా 39000 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తామని పరోక్షంగా వేల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. **చరిత్ర సృష్టించిన విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్:** గ్లోబల్ ఎన్విస్టర్ ్స సమ్మిట్ విశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని విజయసాయిరెడ్డి అన్నారు. సమ్మిట్ లో 25దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని 46మంది దౌత్యవేత్తలు పాల్గొన్నారని అన్నారు. అలాగే 30మంది గ్లోబల్ బిజినెస్ లీడర్లు పాల్గొన్నారని అన్నారు. 15ఫోకస్ సెక్టార్ సెస్సన్స్ నిర్వహించినట్లు తెలిపారు. పలువురు పారిశ్రామిక దిగ్గజాలు ఎంవోయూలపై సంతకాలు చేసినట్లు తెలిపారు. 1400 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. సమ్మిట్ మొదటి రోజే పెద్ద ఎత్తున విజయవంతంమై చరిత్ర సృష్టించిందని ఆయన అన్నారు.

# విశాఖ నుంచే పాలన!

≫ న్నారు. ఈ ప్రాజెక్టులు ప్రారంభించడానికి అవసరమైన భూప్రాంతాలను కూడా ప్రభుత్వం గుర్తిం చడని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భౌగోళిక లక్షణాలు ఉన్నా యని, 34 గిగావాట్ల పంప్‌డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టులకు అవకాశం ఉందని, అతి పెద్దదైన తీర ప్రాంతాన్ని వినియోగించుకుని గ్రీన్ హైడ్రోజన్ విని యోగం, ఉత్పత్తి, ఎగుమతులకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. దేశంలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని సిఎం జగన్ అన్నారు. విశాఖ – చెన్నయ్ పారిశ్రామిక వాడ, చెన్నయ్ – బెంగళూరు పారిశ్రామిక వాడ, హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక వాడలు రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వివరించారు. డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఈ కారిడార్లు సమీపంలో ఉన్నాయని, వీటికి పోర్టులతో అద్భుత రవాణా అనుసంధానం కూడా ఉందని చెప్పారు. ఈ పారిశ్రామిక కారిడార్లలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న టెన్ నోడ్స్ ఇండస్ట్రియల్ హబ్‌లుగా తయారు అవుతున్నాయని ఆయన వివరించారు సరుకు రవాణా సమయంలో ఖర్చులను ఆదా చేయడానికి రాష్ట్రంలోని వ్యూహాత్మక ప్రాంతాల్లో 5 మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. సముద్ర ఉత్పత్తులను పెంచడానికి, ప్రాసెసింగ్‌ల కోసం కొత్తగా 9 హార్బర్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వివిధ పారిశ్రామిక రంగాలకు సంబంధించి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు కూడా రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు సంబంధించి నిర్థిష్టంగా క్లస్టర్లు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇవి చక్కటి మౌళిక సదుపాయాలను నిపుణులైన మానవ వనరులను అందిస్తాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.



శుక్రవారం విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# పెండింగ్ పెట్టు- 'లక్షలు' కొట్టు!

≫ చేరినట్లు సమాచారం. గతనెల జిల్లాస్థాయి సబ్‌రిజిస్ట్రార్ సమావేశంలో ఇదే విషయాన్ని కడపజిల్లా రిజి స్ట్రార్ ప్రశ్నించినట్లు తెలిసింది. అంతేగాకుండా పెండింగ్ డాక్యుమెంట్ల సమస్య బయటపడితే ఎక్కడ సమ స్య తనకు చిక్కుకుంటుందోనన్న భయంతో డిఆర్ ఇటీవలే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజికి ప్రత్యేక నివే దిక పంపినట్లు తెలిసింది. పెండింగ్ డాక్యుమెంట్లలో లోకల్ డాక్యుమెంట్లకంటే ఎనీవేర్ ఆప్షన్‌లో వచ్చినవే ఎక్కువ అని తెలుస్తోంది. ప్రధానంగా నిషేదిత భూములకు సంబంధించినవే అధికంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అసలు విషయానికి వస్తే రిజిస్ట్రేషన్‌శాఖ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం కార్యాల యానికి వచ్చిన ఏ డాక్యుమెంట్ అయినా అకౌంట్ ఎలో నమోదు పరచాలి. పెండింగ్ పెట్టాల్సి వస్తే కారణం పేర్కొంటూ మినిట్ బుక్‌లో నమోదు చేయాలి. ఈ అకౌంట్‌లన్ని ప్రతిరోజు క్లోజ్ చేయాల్సిందే. అయితే శాఖాపరంగా అవినీతి తారాస్థాయికి చేరి ఉన్నతస్థాయిలో అజమాయిషి కొరవడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే పెండింగ్ డాక్యుమెంట్‌లు పెరిగిపోతున్నాయి. కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ శ్యామలాదేవిని పెండింగ్ డాక్యుమెంట్లపై వివరణ కోరగా గతంలో పనిచేసిన సబ్‌రిజిస్ట్రార్ సుబ్బరాయుడు పెండింగ్ పెట్టి వెళ్లారని, ప్రస్తుతం ఏమీ లేవని అన్నీ తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై డిఐజికి కడప జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డిని గత 2 రోజులుగా వివరణ కోరేందుకు ప్రయత్నించినా స్పందించలేదు. ఏది ఏమైనా రిజిస్ట్రేషన్‌శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నతస్థాయిలో అందుబాటులో ఉన్న ఆడిటింగ్ వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి వ్యవస్థను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..

≫ వెల్లానన్న కారణంతోనే వాళ్లు తనపై దాడి చేయలేదని రాహుల్ అన్నారు. రాహుల్ గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడు లోని కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్రను ప్రారంభించి 12 రాష్ట్రాల మీదుగా కొనసాగించి, ఈ యేడాది జనవరి 30న కాశ్మీర్‌లో యాత్రను ముగించిన విషయం తెలిసిందే. కాశ్మీర్‌లోకి జోడో యాత్ర ప్రవేశించినపుడుభద్రతాపరమైన సమస్యలు ఎదు రయ్యాయి.ఆ సందర్భాన్నే తాజాగా రాహుల్ తన కేంబ్రిడ్జి ప్రసంగంలో గుర్తు చేశారు.

## వారం - వర్జ్యం

**4-3-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, శార్తి శతభిషం
ద్వాదశి ఉ.11-46; పుష్యమి సా.06-52
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలుంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో విజయం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. పనులు పూర్తి చేస్తారు. వాహన యోగం.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఖర్చులు అధికంగా వుంటాయి.

**కన్య:** కంటి సమస్యలుంటాయి. స్త్రీల వల్ల సమస్యలుంటాయి.

**తుల:** మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**ధనుస్సు:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. అసహనంగా ఉంటుంది.

**మకరం:** వ్యాపారం నెమ్మదిస్తుంది. ఇతరులకు సామాన్య ధన లాభం.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. అధిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** మానసిక ప్రశాంతత కరువ వుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కాలినడక భక్తులకు త్వరలో 'దివ్యదర్శనం'టోకెన్లు!



## వీలైనంత త్వరగా కాషన్ డిపాజిట్ జమచేసేలా చర్యలు

## 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన వచ్చే భక్తులకు వీలైనంత త్వరగా "దివ్యదర్శనం"టోకెన్లు జారీకి ఏర్పాట్లు చేస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. టోకెన్లు జారీపై సమగ్ర నివేదిక తయారుచేసి, విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈ టోకెన్లు జారీచేసేలా యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూపొందిస్తామన్నారు. ఇష్టదైవమ్ దర్శనార్థమ్ తిరుమలకు వచ్చిన భక్తులు అద్దె గదులు పొందే సమయంలో వసూలుచేస్తున్న కాషన్ డిపాజిట్ నగదు త్వరగా భక్తుల అకౌంట్‌కు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటుమన్నారు. ఎవరికైనా సాంకేతిక కారణాలతో డిపాజిట్ తిరిగి రావడం ఆలస్యమైతే వసతికల్పన విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. అంతేగాక భక్తులకు తక్కువ అద్దె గదుల కేటాయింపు సమయంలో 500 రూపాయలు, వెయ్యిరూపాయలు వసూలు చేస్తున్న కాషన్ డిపాజిట్‌ను వీలైనంత త్వరగా రీఫండ్ జరిగేలా కూడా చూస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరిగింది. దేశం నలుమూలల నుంచి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలు, సలహాలు, సూచనలపై ఇఒ ధర్మారెడ్డి సావధానంగా మాట్లాడారు. హిందూపురం నుంచి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడిచి వచ్చే భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలనికోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ విధివిధానాలు ఖరారుచేసి త్వరలో అమలుచేస్తామన్నారు. పులివెందుల నుంచి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తిరుమలకు వచ్చామని, వసతి కోసం తీసుకున్న గదికి కాషన్ డిపాజిట్ చెల్లించామని,అయితే మూడునెలలుగా డిపాజిట్ జమకాలేదని తెలిపారు. దీనిపై స్పందించిన ఇఒ క్రెడిట్,డెబిట్ కార్డుద్వారా డిపాజిట్ చెల్లించిఉంటే మూడురోజులలో అదే అకౌంట్‌కు డబ్బులు జమ అవుతాయన్నారు. వసతి కల్పన విభాగం అధికారులు మీ విషయం పరిశీలిస్తారని ఆయన చెప్పారు. విశాఖపట్నంకు చెందిన పవన్‌కుమార్ మాట్లాడుతూ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చామని, వెంకన్న ఆలయంలోనికి ప్రవేశించే సమయంలో, దర్శనానంతరం వెలుపలకు వచ్చేటపుడు తోపులాట ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. ఈ సమాధానంగా ఆలయంలో భక్తుల మధ్య తోపులాట లేకుండా చూస్తామన్నారు.

మహబూబ్ నగర్‌నుంచి వినయ్ మాట్లాడుతూ తిరుమలలో జలప్రసాదిని నీరు బాగా ఉండటం లేదని, ప్లాస్టిక్ సీసాలు నిషేధించడంతో భక్తులు తాగునీటికి ఇబ్బందిపడుతున్నారని అన్నారు. దీనిపై స్పందించిన ఇఒధర్మారెడ్డి ప్రతిరోజూ జలప్రసాదిని నీటిని పరీక్షిస్తామని డ్యామ్‌లోని నీటిని కూడా పరీక్షించిన తరువాతే సరఫరా చేస్తు న్నామన్నారు.గదుల కేటాయింపుకౌంటర్ల వద్ద తక్కువ ధరకు టప్పర్‌వేర్, రాగి సీసాలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.

దువ్వాడ నుంచి హరిబాబు, కడప నుంచి భాస్కర్ మాట్లా డుతూ మార్చినెలలో గది బుకింగ్‌కు యుపిఐ పేమెంట్ చేశామన్నారు. కానీ రశీదు రాలే దని, గదులు ఖాళీ చేసే సమయంలో కొందరు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన భక్తులు ఎవరూ ఎవరికీ డబ్బులు ఇవ్వకండని, విజి లెన్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

హైదరాబాద్ నుంచి మాలతి మాట్లాడుతూ అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో కూడా తిరుమలలో పునఃప్రవేశపెట్టండని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా తిరుమలకు వస్తున్న భక్తులు అంగప్రదక్షణ టోకెన్లకు గంటలు క్యూలో వేచివుండాల్సి వస్తోందని, భక్తుల విజ్ఞప్తి మేరకే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు.

విజయవాడ నుంచి విజయరామారావు మాట్లాడుతూ ఆర్జితసేవల ధరలు కనీసం 500రూపాయలు చేశారని, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం టిక్కెట్లను కూడా పెంచారన్నారు. దర్శనం టిక్కెట్ 300 రూపాయలని, సేవల్లో కూర్చు నేందుకు 200 రూపాయలు గా నిర్ణయిం చాము. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీ మాట్లా డుతూ తిరుమలలో 100 రూపాయలు అద్దె గదికి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ తీసుకుంటున్నారని, సామాన్యభక్తులకు ఇబ్బందిగా ఉందన్నారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒ భాస్కర్,వింగ్ విజిఒ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బచ్చుల అర్జునుడి అంత్యక్రియలు

### పాడె మోసిన చంద్రబాబు, అచ్చెన్న

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ టీడీపీ నేత బచ్చుల అర్జునుడు అంత్యక్రియలు ఆయన సొంతూరు మచిలీపట్టణంలో ముగిసాయి. ఆయన భౌతిక కాయానికి తెలుగుదశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షుడు అచెన్న నాయుడు నివాళులర్పించారు. అర్జునుడి భౌతికకాయానికి నివాళిని అర్పించే సందర్భంలో చంద్రబాబు బావోద్వేగానికి గురయ్యారు.



శుక్రవారం మచిలీపట్నంలో బచ్చుల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

బచ్చుల అర్జునుడు అంతిమ యాత్రలో పాల్గొన్న చంద్రబాబు, అచ్చెన్నలు స్వయంగా ఆయన పాడే మోసారు.ప్రభుత్వ లాంచనలతో అర్జునుడి అంత్యక్రియలు జరిగాయి. ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,దేవినేని ఉమామహేశ్వరరావు,మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ ఇతర తెలుగుదేశం నాయకులు బచ్చుల అంతిమ యాత్రలో పాల్గొన్నారు.అర్జునుడు వంటి నిస్వార్ద పార్టీ నాయకుడు,అంకితభావం కలిగిన వ్యక్తి మరణించడం పార్టీకి తీరని లోటని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కమిట్‌మెంట్‌తో ఆయన పార్టీ కోసం పనిచేసా రన్నారు.ప్రభుత్వ అధికారిక లాంఛనలతో బచ్చుల అంత్యక్రియలను నిర్వహించారు. జనవరి26న ఆయన హృదయ సంబంధ వ్యాధికి గురయ్యారు.అప్పటి నుంచి విజయవాడలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న మరణించారు. ఆయన అంత్యక్రియలో భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, పార్టీలకతీతంగా అభిమానులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో సొమ్మసిల్లి పడిపోయిన 17 మంది విద్యార్థినిలు

**అంబాజీపేట,మార్చి3, ప్రభాతవార్త:** 'ఖేలో ఇండియా' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు విద్యార్థుల ప్రాణాలమీదకు వచ్చింది.దీనికి బాధ్యులం మేము కాదంటే..మేము కాదు.. అంటూ ప్రధానోపాధ్యాయుడుతో పాటు తోటి ఉపాధ్యాయులు తప్పించుకోజూసారు. ఫలితం వస్తే అందరికీ..వికటిస్తే ఒక్కరికే..అనేలా ఉన్న ఉపాధ్యాయుల తీరును చూసిన పలువురు ముక్కున వేలేసుకున్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు ( బాలికలు) శుక్రవారం ఉదయం గం: 11:30లు దాటిన సమయంలో మండుటెండలో 600 మీటర్ల పరుగు పరీక్ష నిర్వహించారు.అప్పటికే కొన్ని పరీక్షలలో పాల్గొన్న 25 మంది విద్యార్థినులు బాగా అలసిపోయి ఉండడంతో ఎండ వేడిమిని తట్టుకోలేక 17 మంది కళ్ళు తిరిగి సొమ్మసిల్లిపోయారు.వీరిలో కొంతమందికి శ్వాస తీసుకోవడంలో ఉబ్బందులు,ఆయాసం,వాంతులు వంటి లక్షణాలతో బాధపడుతున్న విద్యార్థినుల పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కబురు పంపడంతో వైద్య సిబ్బంది





అంబాజీపేట జెడ్పీహైస్కూల్ విద్యార్థినిలకు చికిత్సనందిస్తున్న వైద్యులు,విద్యార్థినిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న వైద్యురాలు గౌతమి

వచ్చి విద్యార్థినులను పీహెచ్‌సీకి తరలించారు.పీహెచ్‌సీ వైద్యురాలు వి.గౌతమి తన వైద్య సిబ్బందితో కలిసి సకాలంలో చికిత్స నందించడంతో త్వరగా కోలుకున్నారు. బాగా నీరసించిన నలుగురు విద్యార్థులు ఎన్.నవ్యశ్రీ,ఆకుల అభినయ శ్రీమహాలక్ష్మి,అడబాల తనూజ,ఎం.మరియమ్మలకు సెలైన్‌ను ఎక్కించారు.వీరంతా సకాలంలో కోలుకోవడంతో ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్ళారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు,అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

**చికిత్స ఆలస్యం అయితే ప్రమాదమే: పీహెచ్‌సీ వైద్యురాలు గౌతమి :** అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలో వైద్య చికిత్స అందిచండంలో ఆలస్యం అయితే ప్రమాదం జరిగేదని పీహెచ్‌సీ వైద్యురాలు వి.గౌతమి తెలిపారు. వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండలు బాగా పెరిగాయని, కొంతమంది విద్యార్థినులు ఉదయం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వచ్చి ఎండలో పరుగు పెట్టడం వలన సొమ్మసిల్లి పడిపోయారన్నారు. సకాలంలో వైద్య సేవలు అందడంతో ప్రమాదం తప్పిందన్నారు.

**విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే, అధికారులు :** అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో సొమ్మసిల్లి పడిపోయిన విద్యార్థినులను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,డీఎంఅండ్ హెచ్ఒ ఎం.దుర్గారావుదొర, కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, తహశీల్దారు తోరం మంగతాయారు,ఇన్‌చార్జి ఎంపీడీఓ ఐ.రత్నంరాజు,ఎంఈఓ జయంతి వెంకట కనకదుర్గ,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మిలు పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## 22న తిరుమలలో శోభకృత్ నామ ఉగాది ఆస్థానం, 30న శ్రీరామనవమి ఆస్థానం

### ఇబ్బందికర రోగుల నుంచి అవయవదానం చేయాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 22వతేదీ శోభకృత్ తెలుగునూతన నామసంవత్సరం సందర్భంగా దేవదేవుని ఆలయంలో ఉగాది ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి, శాస్త్రోక్తంగా బంగారువాకిలిలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే ఈనెల 30తేదీ ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామ పట్టాభిషేకం ఆస్థానం నిర్వహిస్తారన్నారు. ఈ రెండు పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. తీవ్ర జబ్బులతో బాధపడుతూ,బ్రెయిన్ డెడ్ అయిన రోగుల కుటుంబసభ్యులు అవయవదానంలో గుండె దానం చేయడానికి ముందుకు వస్తే, మరో చిన్నారికి ప్రాణం పోసినట్లు అవుతుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం పలు అంశాలపై మీడియాప్రతినిధులతో మాట్లాడారు. తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నెలరోజుల్లో రెండు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి గుండెను దానం చేయడానికి వారి కుటుంబసభ్యులు ముందుకు రావాలని, మరో చిన్నారికి ప్రాణం పోసిన వారవుతారని ఇఒ తెలిపారు. గుండె దానం చేయాలనుకున్న వాళ్లు ముందుగా టిటిడికి తెలియజేస్తే వైద్యబృందం సకాలంలో వచ్చి గుండె సేకరించి దాన్ని సకాలంలో మరో చిన్నారికి అమర్చి ప్రాణాలు కాపాడగలిగిన వారమవుతామన్నారు. తిరుమలలో గదుల కేటాయింపు ,డిపాజిట్ తిరిగి చెల్లించే ప్రక్రియలో మార్చి 1నుంచి ప్రయోగాత్మకంగా ముఖగుర్తింపు సాంకేతికత అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. తిరుమలలోని గోకులం అతిధిగృహం కార్యాలయంలో శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు రోజుకు 400 ఆఫ్‌లైన్‌లోపునరుద్దరించామన్నారు. భక్తులు ఆధార్‌కార్డుతో నేరుగా తిరుమలకు వస్తే 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు పొందవచ్చున్నారు.తిరుమలకు వచ్చిన భక్తుల పాదరక్షలు భద్రపరిచేందుకు 11చోట్ల కౌంటర్లను ఏప్రిల్ రెండవ వారంలో ఏర్పాటు చేస్తున్నామని ఇఒ తెలిపారు. మార్చి 7వతేదీ మంగళవారం కుమారధారతీర్థ ముక్కోటి ఏర్పాట్లు చేశామని,18నతిరుమలలో అన్నమాచార్య వర్ధంతి ఘనంగా నిర్వహిస్తామన్నారు. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో వైద్యసేవలు క్యాన్సర్ రోగులకు వైద్యసలహాలు,సూచనలు ఇవ్వడంతోబాటు ఎప్పటికప్పుడు చికిత్సకు సంబంధించిన విషయాలు తెలియజేయడంకోసం క్యాన్సర్‌కేర్‌ట్రాకర్ యాప్‌ను ప్రారంభించామని,దేశంలోనే ఈ యాప్‌ను మొట్టమొదటగా స్విమ్స్‌లోనే ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుమలలో భక్తులు ప్రియంగా పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి అసహనం, ఆవేదన వెలిబుచ్చారు. గత ఫిబ్రవరి నెలలో వెంకన్నను 18.42లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా, కానుకలద్వారా 114.29కోట్లు రూపాయలు ఆదాయం లభించిందన్నారు. 92.96లక్షల లడ్డూలు విక్రయించడం జరిగిందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ సదా భార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ హక్కుల వేదిక జాతీయ నేత మండవ ఆత్మహత్యాయత్నం

### కావలి తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**కావలి(నెల్లూరు), మార్చి 3 ప్రభాతవార్త:** వికలాంగుల కాలనీకి రక్షణ కల్పించాలని, వైసిపి నేతల చొరబాటు, దౌర్జన్యాలు అడ్డుకోవాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ముసునూరు దివ్యాంగుల





పెట్రోలు పోసుకుంటున్న మండవ దివ్యాంగుల కాలనీలో అక్రమ నిర్మాణాలు

కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు పెట్రోలు పోసుకొని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది. తీవ్ర సంచల నం సృష్టించింది. పోలీసులు రంగప్రవేశం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి తహాశీల్దార్ కార్యాలయం వద్దకు శుక్రవారం వికలాంగ హక్కుల వేదిక జాతీయ నేత మండవ, వికలాంగ నేతలు వెళ్లారు. తహాశీల్దార్ మాధవరెడ్డి బయటకు వచ్చి తమ గోడును వినాలని,దివ్యాంగుల కాలనీలో వైసిపి నేతల అక్రమ నిర్మాణాల అరాచకాల్ని అడ్డుకోవాలని నినాదాలు చేశారు. తహాశీల్దార్ మాధవరెడ్డి బయటకు రాకపోవడం, కార్యాలయ తలుపులు వేయించి లోపల కూర్చోవడంతో మండిపడ్డ వికలాంగ నేత మండవ వెంకట్రావు వున్నపళంగా పెట్రోలు వంటి మీద పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే వికలాంగులు, అక్కడ వున్న జనం కేకలు వేయడం, నిప్పు అంటించుకోకుండా అడ్డుపడటం జరిగింది. ఆకస్మిక పరిణామంతో వేసిన కేకలు తహాశీల్దార్ కార్యాలయ ఆవరణం ఉద్రిక్తత వాతావరణానికి గురైంది. సంఘటన సమీపంలో వున్న రూరల్ ఎస్ఐ వెంకట్రావు, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రిలు పోలీస్ సిబ్బందితో పరు గులు తీశారు. ఎటువంటి ఉపద్రవాలు చోటుచేసుకుండా ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డ వెంకట్రావుపై నీళ్ళు పోశారు. తహాశీల్దార్ కార్యాలయంలోకి మండవను పోలీస్ అధికారులు తీసు కెళ్లారు.చర్చలుజరి పారు. ఈ సందర్భంగా మీడియాతో మండవ వెంకట్రావు మాట్లాడారు. దశల వారీ పోరాటాల ఫలితంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ప్రత్యేకంగా దివ్యాంగుల కాలనీని నిర్మించుకోవడం జరి గిందన్నారు. అయితే ఈ కాలనీలోకి వైసిపి నేతలు జొరబడి స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెడుతూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ముసునూరు లోని దివ్యాంగుల కాలనీని రక్షించాలని, వైసిపి నేతల అక్రమ చొరబాటుపై తహాశీల్దార్, విఆర్వోలకు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ అధికారులు తమ మొర ఆలకించకుండా ఆక్రమణ దారులకు మద్దతు ఇస్తున్నారని మండవ వాపోయారు. ఇక చేసేదేమి లేక తహాశీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగిందని మండవ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు, వికలాంగుల కాలనీకి రక్షణ కరవైందని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దివ్యాంగుల కాలనీలోని స్థలాల్ని ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వైసిపి నేతలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శివదీక్ష తీసుకున్న సురేష్ గురుకుల్

### శిష్యరికం ఆమోదించిన స్వామినాధన్ గురుకుల్

### స్వామి అమ్మవార్ల అభిషేకాలకు మరో గురుకుల్

**శ్రీకాళహస్తి,మార్చి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టులకు అభిషేకం చేయటానికి మరో గురుకుల్‌కు దీక్ష ఇచ్చారు. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదా యబద్దంగా జరిగిన కార్యక్రమాల్లో శుక్రవారం ఆలయంలో సురేష్ దంపతులకు కలశస్థానం చేయించారు.

**మూడు రోజులుగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భరద్వాజగోత్రికులు స్వామి అమ్మవార్ల సేవల్లో తరిస్తున్నారు. వారే స్వామి అమ్మవార్ల మూల విరాట్టులను తాకి అభిషేకాలు నిర్వహిస్తారు.ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం.ఈ నేపధ్యంలో ఈ ఆలయంలో పురాతన కాలం నుంచి వెంకటేశ్వరగురుకుల్, సదాశివ గురుకుల్, బాబూ గురుకుల్స్ భరద్వాజ గోత్రీకులుగా మిరాసిదారులుగా ఇక్కడి ఆలయాన్ని పరిరక్షిస్తూ సంప్రదాయంప్రకారం పూజలు,అభిషేకాలు నిర్వహించేవారు.అయితే 1983 తరువాత మిరాశి రద్దు అయిన తరువాత కొంత కాలానికి వారు ఉద్యోగస్తులుగా మారారు. అప్పటి నుంచి కొత్తతరం పూజలకు సిద్దమయ్యారు. ప్రస్తుతం అభిషేకాలను నిర్వహించుటకు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, వరదా గురుకుల్, రాజేష్ గురుకుల్, నిరంజన్ గురుకుల్స్ ఉన్నారు.వారే అభిషేకాలు జరపాలి. అంతేకాక వారే స్వామి అలంకరించే నవగ్రహకవచాన్ని తొలగించాలి దర్శన భాగ్యం కల్గించాలి. వీరేకాకుండా ఇటీవల తమిళనాడుకుచెందిన ఓ పూజారికి కూడా దీక్ష ఇచ్చారు.

**శాస్త్రోక్తంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అలంకార గురుకుల్‌గా ఉంటూ స్వామి అమ్మవార్లను ఎంతో ఆకర్షణీయంగా అందంగా తీర్చి దిద్దుతూ ప్రజల మన్ననలను అందుకుంటున్న సురేష్ గురుకుల్ అనే సూరి గురుకుల్‌కు ప్రస్తుతం దీక్షను తీసుకోవటానికి శిష్యరికానికి ఎంపిక చేసారు. సురేష్ దంపతులను తేరువీధిలోని ఇంటి నుంచి ఆలయం మర్యాదలతోపల్లకిలో ఆలయానికి చేర్చారు. యాగశాల వద్ద కలశ స్థాపన చేసారు. యాగశాలలో హోమాలు ఏర్పాటు చేసారు. డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ప్రధానార్చకులు సంబంధం,కరుణాకర్ గురుకుల్స్ సారధ్యంలో పొరోహితులు అర్ధగిరి యాగశాల పూజలను హోమాలను జరిపించారు. రాత్రి ఆలయ ఆవరణలోనే సురేష్ దంపతులు నిద్రించారు. వారికి ఏర్పాట్లను దేవస్థానం పర్యవేక్షించింది. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో పూజలు యాగశాలలో ఏర్పాటుచేసిన కలశాలను ఉద్వాసన జరిపారు ఊరేగింపుగా ఆ కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. అలాగే ఆ నీటితోనే సురేష్ దంపతులకు స్నానమాచరింపజేసారు.

**శిష్యరికం :** జ్యోతి గోచరులు భరాద్వాజ వంశ పరంపర స్థలపతులు స్థానికులు మిరాశిదారులు తొండమండలం ఆది-శైవా చార్యులకు గురుస్థానం అయిన వైదికాగమ పీఠాధిపతులు శివచార్యులు తర్పురుష శివగురువులు డాక్టర్ ఎస్.ఎం.కె స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భరద్వాజ వంశపరంపర స్థలపతులు, స్థానికులు,మికాశిదారులు ఎస్ఎంకె స్వానినాధన్ గురుకుల్,ఎస్ఎంకె శాంతమ్మ, ఎస్ఎంకె శ్రీకాళహస్తీశ్వర గురుకుల్,ఎస్ఎంకె కృష్ణమూర్తి గురుకుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్స్ పాల్గొన్నారు.శుక్రవారం సాయంత్రం నుంచి సురేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు జరిపించారు.ఈ కార్యక్రమాలను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, వెంకటముని,రాజా, దాములు పర్యవేక్షించారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దీక్ష తీసుకున్న సురేష్ గురుకుల్‌తో ఛైర్మెన్ శ్రీనివాసులు

## తిరుమలేశుని దర్శించుకుంటే మనసు ప్రశాంతత

### తెలంగాణ సిఎస్ శాంతకుమారి



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ప్రశాంతత కలుగుతుందని, స్వామివారి ఆశీస్సులతో రెట్టింపు ఉత్సాహం వస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంత కుమారి విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆమె వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పవిత్ర పుష్కరిణిలో కన్నులపండువగా మొదలైన తిరుమలేశుని తెప్పోత్సవాలు

### తొలిరోజు సీతాలక్ష్మణసమేత ఆంజనేయశ్రీరామచంద్రమూర్తిగా దర్శనం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని పవిత్ర పుష్కరిణిలో ఏడుకొండల వేంకటేశ్వరుని సాయంసంధ్యవేళ సాలకట్ల తెప్పోత్సవాలు వేడుకగా మొదలయ్యాయి. తొలిరోజు శుక్రవారం సాయంత్రం దేవదేవుడి ఉత్సవ మూర్తి మలయప్పస్వామి సీతాలక్ష్మణసమేత ఆంజనేయశ్రీరామచంద్రమూర్తిగా అలంకారంలో ఆలయంవద్ద నుంచి మాడవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ, భక్తజన రలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉద్యానవనవిభాగం ఎంతో అందంగా తీర్చిదిద్దిన తెప్పపై ఉత్సవమూర్తులు ఆసీనులయ్యారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆసీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. గుమ్మడికాయ దిష్టి తీసి తెప్పను ఆలయఅర్చకులు, ఇంజనీరింగ్‌విభాగం, ఆటివి,వాటర్‌వర్క్స్ విభాగం సిబ్బంది మెల్లగా కదిలించారు. భక్తుల గోవిందనామస్మరణల నడుమ తెప్ప పుష్కరిణిలో మూడుప్రదక్షణలు చేసింది. భక్తులు ఏడుకొండల వాడా గోవిందా అంటూ రెండుచేతులెత్తి తమను ఆశీర్వదించాలని మొక్కారు. పుష్కరిణి మెట్టు దశావతారాలు విద్యుత్‌దీప కటౌట్లుభక్తులనుఆకట్టుకున్నాయి. ఈతెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ పి. హరీంద్రనాథ్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ గిరిధర్, బాలిరెడ్డి, సిఐలు జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏవిఎస్ఒలు సురేంద్ర,సాయిగిరిధర్, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 10లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. తమిళనాడు చెన్నై కేంద్రంగా రోహిణీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాల డిడిని శుక్రవారం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒ సదా భార్గవి,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్‌కు అందజేశారు.

## నాలుగేళ్లలో గుర్తుకురాని పారిశ్రామిక వేత్తలు ఇప్పుడు కనిపించారా?

### ఎన్నికల స్టంట్ అన్న టిడిపి ఎమ్మెల్యే నిమ్మల



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగుసంవత్సరాలలో పెట్టుబడులు పెడతామని, పరిశ్రమలు నెలకొల్పు తామని ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలను పంపేసి, ఎన్నికల ముందు సిఎం జగన్ ప్రజలను మోసగించేలా కొత్త మోసపు మాటలు మాట్లాడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే, అసెంబ్లీ ఉపనాయకుడు నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో సమ్మిట్ పెట్టి ఏమి సాధిస్తారని, పరిశ్రమలను పెట్టే వాళ్ళు వస్తారా?లేక కాలక్షేపం కోసం నిర్వహించుకుంటారా అని ఎద్దేవాచేశారు. నెలలో 10వతేదీ దాటినా ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితిలో ఉన్న జగన్ ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు తిరగబడుతుంటే ప్రజలను పక్కదారిపట్టించడానికి ఇలా మోసపు కార్యక్రమాలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగేళ్ళుగా రాని పరిశ్రమలను ఇప్పుడు ఏమి తీసుకువస్తారు,ఎవరికి రాష్ట్రాన్ని తాకట్టుపెడతారు? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఏడాదిలో వైసిపి ప్రభుత్వం పోవడం ఖాయమని, మళ్లీ ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారని ఆందోళన చెందారు. శుక్రవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకుని ఈ రాష్ట్రం బాగుపడాలంటే టిడిపికి మంచిరోజులు తీసుకురావాలని ప్రార్థించానన్నారు.

## ప్రముఖ రచయిత్రి కె.రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 3 ప్రభాతవార్త :** ఆరుద్ర సతీమణి రచయిత్రి, కవి కె.రామలక్ష్మి (92) వయోభారంతో మృతి చెందారు. మలక్‌పేట అస్మాన్‌ఘడ్‌లో నివసిస్తున్న ఆమె శుక్రవారం మృతి చెందారు. మొదటి మహిళా జర్నలిస్ట్‌గా పేరు గాంచిన ఆమె జీవనజ్యోతి, గోరింటాకు సినిమాలకుగాను నంది అవార్డును అందుకున్నారు. అదే విధంగా పలు అవార్డులను ఆమె అందుకున్నారు. 1978లో ఉత్తమ జర్నలిస్టుగా రామానాయుడు అవార్డును అందుకున్నారు. 1930 డిసెంబర్ 31న కోట నందూరులో జన్మించిన ఆమె మద్రాసు విశ్వ విద్యాలయంనుండి బిఎ పట్టా పొందారు. 1951నుంచి రచనలు ప్రారంభించారు. ఆంగ్ల, ఆంధ్ర సాహిత్యం, ప్రాచీనాంధ్ర సాహిత్యం అభ్యసించారు. తెలుగు స్వతంత్రలో ఇంగ్లీష్ విభాగానికి ఉప సంపా దకులుగా పని చేసారు. స్త్రీ సంక్షేమ సంస్థ విధులు నిర్వర్తించారు. 1954లో కవి, సాహిత్య విమర్శకుడు ఆరుద్రతో రామలక్ష్మికి వివాహం జరిగింది. అనంతరం 'రామలక్ష్మి ఆరుద్ర' కలం పేరుతో రచనలు సాగించారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రచయితగా సుమారు 100కు పైగా పుస్తకాలు రచించారు. పలు సినిమాలకు సైతం ఆమె కథలు అందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తన నివాసంలో కన్నుమూసారు. రచయిత్రి రామలక్ష్మిఆరుద్ర మృతి పట్ల పలువురు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## చోడవరం ఏటిపాయ వద్ద ముగ్గురు యువకులు గల్లంతు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం ఏటిపాయ వద్ద ముగ్గురు యువకులు నీళ్ళలో గల్లంతయ్యారు,ముగ్గురు యువకులు ఏటిపాయలో కొట్టుకుని పోతుండగా సమీప ప్రజలు వారిని రక్షించే ప్రయత్నం చేసారు.ప్రకృతి విపత్తుల నియంత్రణ అధికారులకు,పోలీసులకు సమాచారం అందించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

విజయనగరం జిల్లాలో (ఆర్అండ్‌బి) డివిజను, విజయనగరం పరిధిలో డిస్ట్రిక్ట్ కమిషన్ భవనం యొక్క అత్యవసర మరమ్మత్తులు మరియు పునర్నిర్మాణం పని కొరకు టెండర్ పిలువబడినది. పని విలువ: రూ.9.00 లక్షలు. టెండర్ స్వీకరణ కొరకు ఆఖరు తేదీ: 16.03.2023 సా.4 గం.వరకు. తదుపరి వివరాలను ఈ కార్యాలయములో చూడగలరు.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ అండ్ బి), విజయనగరం.

DIPR.No.8008/CL/Advt/1/1/2022-23 తేదీ: 03.03.2023

# శాంతిభద్రతల పర్యవేక్షణలో రాజీపడొద్దు

## వరుస పండగల దృష్ట్యా బందోబస్తు, సిసిటివిల పనితీరుపై కొత్వాల్ సమీక్ష



వరుస పండగల దృష్ట్యా బందోబస్తు, సిసిటివిల పనితీరుపై కమాండ్ కంట్రోల్‌లో ఉన్నతాధికారులతో సమావేశమైన కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఈ నెలలో వరుసగా రానున్న హోలి, ఉగాది, శ్రీరామనవమి పండగలకు బందోబస్తుతోపాటు నగరంలో సిసిటివిల నిర్వహణపై సిటీ కొత్వాల్ ఆనంద్ శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి శాంతిభద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ ఎఆర్ శ్రీనివాస్‌తోపాటు అన్ని జోన్ల డిసిపిలు, అదనపు డిసిపిలు పాల్గొన్న ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ నెలలో వరుసగా పండగలు వస్తున్నందున శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎక్కడా రాజీ లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పండగల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని ఆయన కోరా రు. దీంతోపాటు నగరంలో వున్న సిసిటివిలు సవ్యంగా పనిచేసేలా చూడాలని, దీంతోపాటు కొత్త సిసి కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ యన కోరారు. దీంతో పాటు కొత్తగా ఏర్పాటు కానున్న డి.కాం (డ్రోన్ అండ్ కెమెరాల నిర్వహణ) ప్రాజెక్టు పగడ్బందీగా అమలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. సిసి టివిల పనితీరుపై థర్డ్ పార్టీ తనిఖీలు నిర్వహిస్తామని, ఈ క్రమంలో ఎక్కడా తేడా రాకుండా ఆయా జోన్ల అధికారులు జాగ్రత్తగా వుండాలని కమిషనర్ ఆదేశించా రు. సిసి టివిల వల్ల నేరాల నివారణ సులభమైనందున వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్‌ల కోసం వస్తున్న దరఖా స్తులు పెరిగాయని, ఈ పద్దతి బాగుందని ఆయన అన్నారు. పోలీసులు ఆరోగ్యంగా వుండేందుకు మరి న్ని ఆరోగ్య పథకాలు అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా నూతన్, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

# తిరుమలపై విద్యుత్ 'ధర్మ రథాలు'

≫ ఉన్నాయి. ఎ,బి విభాగాలుగా ఈ బస్సులు ఎంతోకాలం నుంచి తిరుగుతున్నాయి. తిరుమలలో పర్యా వరణ పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు విద్యుత్‌తో నడిచే బస్సులను విరాళంగా అందించేందుకు ఒలెక్ట్రాసంస్థ ఇప్పటికే టిటిడికి హామీ ఇచ్చింది. ఈ 10 ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే అందజేయడానికి చర్యలు తీసు కుంది. ఈ బస్సులను టిటిడి రవాణా విభాగం జిఎం శేషారెడ్డి,రవాణా విభాగం అధికారులతో కలసి పని తీరును, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇదివరకు డీజిల్‌తో నడిచే బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడుతున్నారు. ఈ బస్సులు తీసుకువచ్చే విషయంపై శుక్రవారం తిరుమలలో మీడియాతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పలు అంశాలు వెల్లడించారు. తెల్లవారుజామున 3గంటల నుంచి అర్ధరాత్రి 1గంట వరకు తిరుమ లలో అనేక చోట్లకు ఈ ధర్మరథాలు తిరుగుతున్నాయి. లక్షలాదిమంది భక్తులను గమ్యస్థానాలకు ఉచితంగా చేరవేస్తున్నాయి. ఈ స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయి. ఇవి ఎంతగానో భక్తులకు ఉపయోగకరంగా మారనుందని ఇఒ తెలిపారు. అంతేగాక ఉచిత ధర్మరథాల బస్సులకు ఇంధనం ఖర్చుకూడా పొదుపు అవుతుందన్నారు.ఇప్పటికే తిరుమలలో టిటిడి అధికారులు ఎలక్ట్రిక్ కార్లు, ద్విచక్రవాహనాలు, చివరకు భక్తులను తిరుమలకు, తిరుపతికి చేరవేయడానికి ఆర్టీసి అధికారులు కూడా 40వరకు ఎలక్ట్రిక్ బస్సులను వినియోగిస్తూ సత్ఫలితాలు పొందుతున్నారు. త్వరలో ఉచిత బస్సులు కొండపై ఎలక్ట్రిక్‌తో నడిచేవి రానుం డటంతో భక్తులకు శబ్ధ కాలుష్యం,వాయు కాలుష్యం నుంచి పూర్తిగా రక్షించినట్లేనని చెబుతున్నారు.

# 5న 'పోలవరం'పై కీలక సమావేశం

≫ కీలకమైన డయాఫ్రంవాల్ భవిష్యత్తును సమావేశంలో నిర్ణయిస్తారు.జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ ప్రతినిధులు ఇప్పటికే వీలైనంత మేర డయాఫ్రం వాల్ సామర్ధ్యం తేల్చే పరీక్షలు పూర్తి చేసారు.వారు తమ నివేదికను తీసుకొని నేరుగా సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది.దీనికి సంబంధించి ఫవర్ పాయింట్ ప్రజంటేషన్‌కుడా ఇచ్చే అవకాశం ఉంది,వారి నివేదిక ఆధారంగా డయాఫ్రం వాల్ ధ్వంసమైనంత వరక నిర్మించడమా? లేక తిరిగి కొత్తది పూర్తిగా నిర్మించడమా! అన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు వెల్లడించే అవకాశం ఉంది.దీని ఆదారంగానే తదుపరి పనులు చేపట్టేందుకు వీలుంటుంది.అదే విధంగా జలవిద్యుత్తు పరిశోధక సంస్ద ప్రతినిధులు ఇచ్చే నివేదికపై కుడా చరి ్చంచనున్నారు.ప్రధాన డ్యాం నిర్యించాల్సిన ప్రాంతంలో భారీ వరదలతో నదీ గర్భంలో ఇసుక బాగా కోసుకుని పోయింది,అక్కడ సాధారణ భూభౌతిక పరిస్దితులు లేకపోవడంతో కోత ప్రాంతంలో తిరిగి అదే గట్టిదనం తీసుకునిరావడానికి అధికారులు నిర్ణయించి చర్యలు తీసుకున్నారు..అదే విధంగా పూడ్చివేసేందుకు అనేక చర్యలు తీసుకున్నారు.ఇవి ఎంత వరకు ఫలితాన్ని ఇచ్చాయన్న దానిపై రకరకాలు పరీక్షలు చేసారు,కోతపడిన ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలపైన నిర్ణయాలు ఉంటాయి,నదీ మార్గాన్ని స్పిల్‌వే వైపు మళ్ళించేందుకు అప్రోచ్ ఛానల తవ్వుతున్నారు.550 మీటర్ల వెడల్పుతో ఈ పనులు పూర్తయ్యాయి.ఈ క్రమంలో అధ్యయనాలు,పరిశీలనలో తేలిన సాంకేతిక అంశాలపై చర్చిస్తారు,స్పిల్‌వే నిర్మాణానికి సంబంధించి కొన్ని పియర్లలో లోపాలు,వాటిని సరి ద్దిన అంశాలకు సంబంధించి చెన్నయికి చెందిన స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చి సెంటర్ పరిశీలించి సిఫార్సులు చేసింది,వారి నివేదికలపై చర్చ జరిగే అవకాశం ఉంది.ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఇటీవల ప్రాజెక్టును క్షేత్రస్ధాయిలో పరిశీలించారు.సాంకేతిక అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకు న్నారు.ప్రాజెక్టు పరిస్దితులపై సీఎం జగన్‌కుడా పూర్తిస్ధాయి దృష్టి కేంద్రీకరించి ఉన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,నిధులు విడుదల ఇతర అనేక కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 5వ తేదిన సమావేశం జరుగతున్న నేపథ్యంలో నిర్మాణం ఏ నిర్దిష్టవ్యవధిలో పూర్తవుతుందనే అంశంపైన అవగా హనకు వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం పోలవరం నిర్మాణపనులు ఆయా విభాగాల్లో జరుగుతూనే ఉన్నాయి.

## సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సన్నబియ్యం సరఫరా చేయాలి

### దొడ్డుబియ్యం పంపుతున్నారంటూ అధికారులపై పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు జాజుల ఫిర్యాదు

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నటువంటి కళాశాల వసతిగృహాలు, బిసిగురుకులాల్లో సన్నబియ్యం పేరుతో గతంలో మాదిరిగానే మళ్ళీ దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్నారని ,దొడ్డ బియ్యంలో మెరిగెలు,రాళ్ల రావడంతో విద్యార్థులు దొడ్డ బియ్యం తినలేక అర్ధాకలితో పస్తులు ఉంటున్నారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను కలిసి సంక్షేమహాస్టళ్లకు అందిస్తున్న బియ్యంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కళాశాల వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లల్లో ,బిసి గురుకులాల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్తుంటే పౌరసరఫరాలశాఖ అధికారులు మాత్రం దొడ్డ బియ్యం, మెరుగులు, రాళ్ల ఉన్నటువంటి బియ్యాన్ని సరఫరా చస్తున్నారని ఈబియ్యంతో వండిన అన్నం ముద్దలు ముద్దలుగా ఉండటంతో విద్యార్థులు అవి తిని తరచూ అనారోగ్యంపాలు అవుతున్నారన్నారు. పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ వెంటనే స్పందించి అన్ని జిల్లాల డిప్యూటీ జనరల్ మేనేజర్లతో మాట్లాడి సంక్షేమ హాస్టళ్లలో,బిసి గురుకులాల్లో వేసేటువంటి బియ్యాన్ని ఏవిధంగా ఉన్నాయో తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించినట్లు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

## పోటీ చేయడం ఖాయం.. గెలవడం పక్కా

### సర్వే పేరుతో జిమ్మిక్కులను మానుకోవాలి: మాజీ మంత్రి నాగం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త:** కొందరు రాజకీయ నేతలు ప్రజలను మోసం చేసేందుకు రాజకీయ జిమ్మిక్కులతో సర్వేల పేరుతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వెంటనే వాటిని మానుకోవాలని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడం ఖాయమని, గెలువడం పక్కా అని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తప్పుడు సర్వేలను సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తగదని, ఆరు పర్యాయాలు ఎమ్మెల్యే గెలుపొందిన తనకు ఎన్నికల్లో అనుసరించాలి ్సన వ్యూహాలపై ఎంతో పట్టు ఉందని, 15 సంవత్సరాలుగా వైద్య సేవలు, 30 సంవత్సరాలకు పైగా రాజకీయ సేవలు అందించిన తనను గెలిపించడం ఖాయమని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఊయ్యాలవాడ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను తప్పుద్రోవ పట్టించి మోసపు హామీలను ప్రకటించి ఎన్నికల రోజున రైతుబంధు వేయడం వల్లే తాను ఓటమి చెందానని, రాబోవు ఎన్నికల్లో తన సత్తా చాటుతానన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, జెడ్పీటీసీ సుమిత్ర బాలయ్య, మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాయకులు నారాయణగౌడ్, అహ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



డిఎస్సీ 2008 అభ్యర్థుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

## డిఎస్సీ-2008 బిఎడ్ మెరిట్ అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 3, ప్రభాతవార్త:** డీఎస్సీ 2008 బీ.ఎడ్ మెరిట్ అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో 33 జిల్లాల డీఎస్సీ 2008 బీ.ఎడ్ మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సాంబశివరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ డీఎస్సీ 2008 అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా న్యాయం జరగకపోవటం విచారకరమని అన్నారు. తక్షణమే డీఎస్సీ 2008 అభ్యర్థు లకు న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగేవరకు సీపీఐ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఓయూ జేఏసీ చైర్మన్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ 2009 నుండి డీఎస్సీ అభ్యర్థులు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. గత సెప్టెంబరులో హైకోర్టు కూడా తీర్పు ఇచ్చినప్పటికీ ఇంత వరకు ప్రభుత్వం స్పందించకపోవటం అన్యాయమని అన్నారు. అసోసియేషన్ అధ్యక్ష ఎల్.రవి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫరీద్ మాట్లాడుతూ 2016లో మాకు ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ 2008 ఆంధ్రా అభ్యర్థులకు అక్కడ ఉద్యోగాలు వచ్చాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, హైకోర్టు తీర్పును అమలుపరచాలని, డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు ఎం.భాస్కర్, 33 జిల్లాల డీఎస్సీ 2008 అభ్యర్థులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు

# 33శాతం రిజర్వేషన్ అంటూ ఎమ్మెల్సీ కవిత కొత్తరాగం

● వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి బిడ్డ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కొత్త రాగం అందుకోవడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. బంగారం పోయిందని దొంగలే ధర్నా చేసిందన్నారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన మీరు, మహిళలకు 33శాతం సీట్లు ఎందుకు కేటాయించలేదన్నారు. 2014 ఎన్నికల్లో మహిళలకు ఇచ్చింది ఆరు సీట్లు అంటే 5.88శాతం అని, ఇదేనా మహిళలకు మీరు ఇచ్చే గౌరవం అన్నారు. 2018లో మహిళలకు నాలుగు సీట్లు అంటే 3.36శాతం ఇచ్చారని, శాసన మండలిలో 34 మంది సభ్యులు అంటే మూడు సీట్లు అన్నారు. అంటే 8.82శాతం ఇదేనా మహిళల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధి అన్నారు. 17 పార్లమెంటు స్థానాలకు మహిళలకు రెండు సీట్లు అంటే 11.76శాతం అన్నారు. తెలంగాణలో తొలి కేబినెట్‌లో మహిళలకు చోటు లేదని, ఇప్పుడు ఇద్దరు ఉన్నారన్నారు. మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడంలో మీ తండ్రికి వచ్చిన అడ్డంకి ఏమిటని ప్రశ్నించారు. మీరు దీక్ష చేయాల్సింది ఢిల్లీలో కాదు, ప్రగతిభవన్ ముందు, ఫాంహౌజ్ ముందు అన్నారు. బతకమ్మ ఆడుతూ లిక్కర్ స్కాంకు పాల్పడిన మీరు మహిళలకే తలవంపులు తెచ్చారన్నారు. ఇప్పుడు ఆ స్కాంను పక్కదారి పట్టించేందుకు ఈ కొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు.

## ప్రాణాలకు తెగించి పోరాడిన అప్పటి మెయిన్‌సెంట్రీ వెంకట్‌రెడ్డికి

# రాచకొండ సిపి చౌహాన్ అభినందనలు



గతంలో సెంట్రీగా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డిని అభినందిస్తున్న సిపి పిఎస్ చౌహాన్

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), మార్చి 3, ప్రభాతవార్త:** అలనాటి బొమ్మల రామారం పోలీస్ స్టేషన్‌పై సాయుధ నక్సలైట్ దాడిని గుర్తు చేసుకుని అప్పుడు విధుల్లో ఉన్న గుత్త వెంకట్ రెడ్డిని రాచకొండ సీపీ పీఎస్ చౌహాన్ అభినందించారు. 1999 వ సంవత్సరంలో తను నల్గొండ ఏఎస్‌పిగా పనిచేస్తున్న సమయంలో బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ మీద జరిగిన నక్సలైట్ ధాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీస్ సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డిని శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని తన ఆఫీస్‌కు పిలిపించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని వారిని అభినందించారు.
1999 జనవరి 30న అర్ధరాత్రి హఠాత్తుగా జరిగిన సాయుధ నక్సలైట్ దాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీస్ సిబ్బందిలో ఒకరైన వెంకట్ రెడ్డి అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు జరిగిన నలబై మందికి పైగా పాల్గొన్న ధాడిలో అప్పుడు మెయిన్ సెంట్రీగా భాధ్యతలు నిర్వర్తిసున్న కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి తన తోటి ఆరుగురు సిబ్బందితో కలిసి ప్రాణాలను లెక్క చేయకుండా ఒక కాలులో బుల్లెట్ దిగినప్పటికి పోరాడి దాన్ని లెక్క చేయకుండా నక్సలైట్ ల దాడి నుంచి స్టేషన్‌ను, సిబ్బందిని రక్షించారు. ఈ దాడిలో పోలీసులకు ఎలాంటి ప్రాణా నష్టం జరుగలేదు.
ఇద్దరు నక్సలైట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఆదాడిలో పోరాడిన పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన గుర్తింపు ఇస్తుందని సీపీ తెలిపారు. ఎప్పుడు ఏ ఆపద ఉన్నా తనను సంప్రదించాలని సీపీ చౌహాన్ వెంకట్ రెడ్డికి ధైర్యం చెప్పారు. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వెంకట్ రెడ్డి కూతరు స్నేహ రెడ్డిని సీపీ అభినందించారు. ప్రిపరేషన్‌కు అవసరమైన గైడెన్స్, ప్రోత్సాహం అందిస్తామని సీపీ పేర్కొన్నారు.

# ప్రేమించడమే పాపమైంది..

## ప్రియురాలి ముందే ప్రియుడి దారుణహత్య

## పోలీసుల అదుపులో నిందితులు



మృతుడు హరీశ్ (ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మార్చి 3, ప్రభాతవార్త:** చెల్లిని ప్రేమించాడనే అక్కసుతో అన్న తన క్రూరత్వానికి పని చెప్పాడు. తను ప్రేమించిన అమ్మాయి తనకు కాకుండా పోతుందనే ఉద్దేశంతో అమ్మాయి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు భయపడి నగరశివారులో తన ప్రేయసితో తలదాచుకున్నాడు. పరువు కోసం పాకులాడే అమ్మాయి కుటుంబసభ్యులు వీరిద్దరి ప్రేమను తిరస్కరించి అమ్మాయికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఆ అమ్మాయి తన ప్రేమికుడి కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమైంది. కొద్ది రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకొని ఎవరి ఇంట్లో వారు నివసిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా వీరిరువురు కలుసుకుంటు న్నారు. పది రోజుల క్రితం నగరశివారులోని దూలపల్లిలో ఒక గదిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అన్న స్నేహితులతో కలిసి చెల్లెలి ప్రియుడిని తన కళ్లముందే కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హత్యచేసి పరారయ్యారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు లు ముందుగా గుర్తుతెలియనివ్యక్తి దారుణహత్యగా భావించారు. గురువారం క్లూస్ టీంతో పోలీసులు దర్యాప్తు చేయగా చెల్లిని ప్రేమించినందుకు అన్న ప్రతీకారంతో హత్య చేసి పరారైన సంఘటనగా భావించారు. వివరాల్లోకి వెళితే.. పేట్‌బషీరా బాద్ సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం హరీష్(28) డ్రైవర్, డీజే ఆపరేటర్‌గా పని చేసుకుంటూ ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండేవాడు. అయితే కొద్ది రోజుల క్రితం అమ్మాయి,తల్లిదండ్రులు, హరీష్ షిరిడీ దర్శనానికి విడివిడిగా వెళ్ళారు. షిర్డీలో అమ్మాయికి,హరీష్‌కు పరిచయం ఏర్పడి ప్రేమకు దారితీసింది. వీరి ప్రేమ వ్యవహారం ముదిరిపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు హరీష్‌పై నిఘా పెట్టారు. దీంతో హరీష్ ఆరు నెలల క్రితం సూరారంలోని తన తల్లి నివాసానికి మకాం మార్చాడు. 10 రోజుల క్రితం అమ్మాయి కుటుంబసభ్యులు హరీష్ నివాసాని వచ్చి గొడవకు దిగారని సమాచారం? విసుగు చెందిన హరీష్ నాలుగు రోజుల క్రితం తను ప్రేమించిన అమ్మాయిని వివాహం చేసుకొని దూలపల్లిలో ఉంటున్న తన అక్క ఇంటి వద్ద అద్దెకు తీసుకొని కాపురం ప్రారంభిం చాడు. వివాహం చేసుకున్నారని తెలుసుకున్న అమ్మాయి కుటుంబసభ్యులు హరీష్ అడ్డు తొలగించాలని పథకం వేశారు. ఈ క్రమంలో అమ్మాయి అన్న దీనదయాల్ హరీష్ కదలికలపై నిఘా పెట్టి అదును కోసం ఎదురు చూశాడు. హరీశ్ దూలపల్లి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో అడ్డగించి దీనదయాల్ తన స్నేహితులతో అమ్మాయి కళ్ళముందే నిర్దాక్షిణ్యంగా కత్తులతో దాడిచేసి హత్య చేసిన అనంతరం తన చెల్లిని తీసుకెళ్లిపోయాడు. కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్ష్యతోనే తమ కుమారుడిని హత్య చేశారని హరీష్ కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అమ్మాయి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# హోంగార్డు అభ్యర్థులకు ఎపి హైకోర్టులో ఊరట

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరి పరిగణించి,ప్రాథమిక రాత పరీక్ష,మెరిట్ కార్డు ఆధారంగా దేహదారుఢ్య పరీక్షకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి,పోలీసు నియామక బోర్డు చైర్మన్,డీజీపీకి నోటీసులు జారీ చేసింది.కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో తమను ప్రత్యేక క్యాటగిరిగా పరిగణించకపోవడాన్ని సవాలు చేస్తూ సిహెచ్ గోపి, మరో ముగ్గ ురు హోంగార్డులు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు.వారి తరపున న్యాయవాది శీనకుమార్ హైకోర్టులో వాదనలు విన్పించారు.కటాఫ్ మార్కులతో సంబందం లేకుండా తమను దేహ దారుఢ్య పరీక్షకు అర్హులుగా గుర్తించాలని హోంగార్డులు హైకోర్టులో వాదించారు. కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరి పరిగణించి,ప్రాథమిక రాత పరీక్ష,మెరిట్ కార్డు ఆధారంగా దేహదారుఢ్య పరీక్షకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఏపీ హైకోర్టు ఆదేశించింది.

బాలికపై అత్యాచారం చేసిన నిందితునికి యావజ్జీవం

**గుంటూరు లీగల్, మార్చి 3,ప్రభాతవార్త :** 12సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి యావజ్జీవ కారాగారశిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సోకోర్టు న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బాలిక తన తల్లితో కలసి దుర్గి మండలం లోని ఓ గ్రామంలో నివశిస్తుంది.మూడో తరగతి వరకు మాత్రమే చదువుకొని అనారోగ్యరీత్యా ఇంటివద్దనే ఉంటుంది.2018 మే 12న బాలిక ఇంట్లో పనులు చేయలేక అస్వస్థతతో ఉండగా బాలిక తల్లిమందలించింది.దీంతో అప్పటికి రెండు నెలల క్రితం తనపై జరిగిన అత్యాచారం గురించి తల్లికి వివరించింది.రెండు నెలల క్రితం దుర్గిలో ఉంటున్న తన అత్త ఇంటికి వెళ్ళే క్రమంలో ఆటో డ్రైవర్ కామ రామాంజీ ఆటోలో బాలిక ప్రయాణం చేసింది.

# రైసు మిల్లర్ల నుంచి బియ్యం సేకరణకు విజిలెన్స్ బృందాలు

## ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు

## రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు షురూ

## పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రైసు మిల్లర్ల నుంచి(కస్టమ్ మిల్లింగ్ రైస్) సేకరణ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అధికారులను ఆదేశించారు. సిఎంఆర్‌లో జరుగుతున్న జాప్యంపై శుక్రవారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో సంస్థ ఎండి అనిల్‌కుమార్‌తో కలిసి చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎంఆర్ సేకరణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి యుద్ధ ప్రాతిపదికన భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ) బియ్యాన్ని అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి 25 మంది పౌరసరఫరాల సంస్థ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పౌరసరఫరాల సంస్థ ఉన్నత అధికారులతోన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైసు మిల్లులలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.
ముందుకు సిఎంఆర్ పెండింగ్‌లో ఉన్న జిల్లాల నుంచి తనిఖీలు ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం రైసు మిల్లులో ఉందా లేదా? గడువు ప్రకారం సిఎంఆర్ అప్పగించారా? పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ ఎంత? వంటి అంశాలతో పాటు కరెంటు బిల్లులు, ఎంబి రిజిస్ట్రర్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని అమ్ముకున్న రైసు మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎంఆర్‌లో జాప్యం చేస్తున్న మిల్లుల నుంచి ధాన్యాన్ని ఇతర మిల్లులకు షిఫ్టింగ్ చేయలన్నారు.
ప్రజాపంపిణీ కోసం అవసరమైన బియ్యాన్ని మిల్లర్ల నుంచి పౌరసరఫరాల సంస్థ ఇప్పటికే సేకరించడం జరిగిందని, ఇక నుంచి ప్రతి బియ్యం గింజను ఎఫ్‌సిఐకి అప్పగించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరసరఫరాల సంస్థ తీసుకోబోదని స్పష్టం చేశారు. సిఎంఆర్ అప్పగింతో ఎంత జాప్యం జరిగితే కార్పోరేషన్‌పై అంత ఆర్థిక భారం పడుతుందన్నారు .ఈ విషయాన్ని గుర్తించి అధికారులు మరింత క్రియాశీలకంగా వ్యవహరిం చాలన్నారు.
2021-22లో రెండు సీటజన్‌లలో గడువులోగా రైస్‌మిల్లర్ల నుంచి బియ్యం తీసుకోక పోవడంతో కొంతవరకు ఎఫ్‌ఐసి కారణం అయితే కొంత పౌరసరఫరాల సంస్థ అధికారుల అలసత్వం కూడా ఉందన్నారు.
ప్రత్యేక బృందాలకు ఆయా జిల్లాల అధికారులు సహకరించాలని, ఏ మాత్రం సహాయ నిరాకరణ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సిఐ సిఎంఆర్ ఇవ్వకపోతే ఆ బియ్యానికి బదులుగా 25శాతం జరిమానాతో నగదు రూపంలో వసూలు చేస్తామే తప్ప బియ్యాన్ని మాత్రం తీసుకో బోమన్నారు. ఇదే విషయాన్ని మిల్లర్లకు కూడా తెలియజేయాలన్నారు. 2019-20కి సంబంధించి 118 మంది మిల్లర్లపై విధించిన 25శాతం జరిమానాను వసూలు చేయాలన్నారు. అదేవిధంగా మార్చి 25వ తేదిలోగా ఆయా జిల్లా అధికారులు ఎఫ్‌సిఐకి బిల్స్ సబ్‌మిట్ చేయాలని, ఈ రెండు అంశాలను కూడా ప్రత్యేక బృందాలు తమ తనిఖీల్లో ఆదేశించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 4 మార్చి 2023


## ఏపీ విశ్వసనీయతకు చిరునామా



- 11.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు : ఎంపీ విజయసాయిరెడ్డి

7లో

## శ్రీనివాస్ విశాఖ బాధ్యత నీదే....

### మేయర్ పాలనపై సీఎం ప్రశంసలు



ఆరిలోవ, మార్చి 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సులో భాగంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శ్రీనివాస్ దంపతులకు ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు. ఇంటిలిజెన్స్ రిపోర్ట్ ప్రకారం మిగతా7లో




# విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రాష్ట్రంతో



# రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

- విశాఖలో ప్రారంభమైన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023
- ఇండియాకి ఏపీ ఎంతో ముఖ్యం కానుంది
- 340 పెట్టుబడుల ప్రతిపాదనలు
- 6 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు
- ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాం అని అంబానీ వెల్లడి



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖ వేదికగా ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) ప్రారంభమైంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు వాణిజ్య ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబాని, జీఎంఆర్ గ్రూపు అధినేత జి.మల్లికార్జునరావు, సయంట అధినేత మోహన్‌రెడ్డి, ఆదానీ పోర్ట్స్ సీఈవో కరణ్ ఆదానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమారమంగళం, బిర్లా, టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల సదస్సుకు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రారంభోత్సవ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు చర్చాగోష్టులు జరిగాయి. వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలపై వీరు చర్చించారు. సాయంత్రం 6 గంటలకు బీచ్‌రోడ్డులోని ఎంజీఎం మైదానంలో అతిధులకు రాష్ట్ర ప్రభుత్వం విందు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సదస్సు ముగియనుంది. శుక్రవారం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా 20 కీలక రంగాలలో లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ముందుగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, కరణ్ ఆదానీ, జీఎంఆర్ ప్రీతారెడ్డి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మిట్ ప్రారంభించారు. అనంతరం పారిశ్రామిక వేత్తలను ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్ట్రానికి సమ్మిట్ వలన 340 పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్వెస్టర్లకు సమ్మిట్‌కు విచ్చేసిన మహా దిగ్గజాలకు ఆయన అభినందనలు తెలిపారు. రాజధానిగా మారనున్న విశాఖలో గ్లోబల్ సమ్మిట్ జరగడం గర్వంగా ఉందన్నారు. కొన్ని ఎంవోయులు శనివారం జరుగుతాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖ చిన్న ఏకనామిక్ హబ్‌గా మారుతుందన్నారు. ఇండియాలో అతి కీలకమైన రాష్ట్రంగా ఏపీ అవతరించిందని ఆయన తెలిపారు.






## 6 లైన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు గడ్కరీ ఆమోదం

### రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందంటూ హర్షం



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరింస్తుందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నేడు నీరు విద్యుత్ రవాణా కమ్యూనికేషన్ అన్ని అందుబాటులో ఉన్నాయనా న్నరు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తోందన్నారు అదే సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నందుకు సంతోషంగా ఉందని మిగతా 7లో

## పెట్టుబడులకు కారణం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్

### - ఈ ఎంఓయుపిలు 90శాతం వరకు ఫలప్రదమవుతాయి
### : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్ చూసి వచ్చిన పెట్టుబడులు ఇవి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట వేదిక వద్ద శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబానీ, ఆదానీ, జిందాల్, ఒబెరాయ్, జిఎంఆర్ కృష్ణ ఎల్లా, భజంగా వంటి పారిశ్రామిక మిగతా7లో

## ఏపీలో పెట్టుబడులకు జీఐఎస్ గొప్ప వేదిక

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యం లోని రాష్ట్ర ప్రభుత్వం నేటినుంచి రెండు రోజుల పాటు శుక్రవారం శనివారల్లో విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించేందుకు గొప్ప వేదికని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఈమేరకు గురువారం ఆయన పలు అంశాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మిగతా 7లో



## దీర్ఘకాలిక భాగస్వామ్యానికి దాని ప్రాధాన్యత అన్వేషించాలి

### -13లక్షల కోట్ల పెట్టుబడితో 340 ప్రతిపాదనలు అందడం గర్వకారణం
### -6 లక్షల మందికి ఉపాది-జి20 నాయకత్వం మాకు నిర్ణయాత్మక క్షణం అవుతుంది.

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

13 లక్షల కోట్లు పెట్టుబడితో 20 రంగాల్లోని 6 లక్షల మందికి ఉపాధితో 340 ప్రతిపాదనలు అందాయని ప్రకటించడం గర్వకారణం. ఈ రోజు మేము 11 లక్షల కోట్లతో 92 ఎంఒయులను అమలు చేస్తాము, మిగిలినవిరేపు అమలుచేయబడతాయని అన్నారు. ఈ సమ్మిట్‌లో మీరు మాకు ముఖ్యమని దేశీయ, అంతర్జాతీయ సమాజానికి తెలియచేయాలనుకుంటున్నాము. రాష్ట్రం అందించే అవకాశాలు, ఆరోగ్యకరమైనపోటీ, దీర్ఘకాలిక భాగస్వామ్యానికి దాని ప్రాధాన్యతను మిగతా 7లో

## కన్నుల పండగగా ప్రారంభమైన ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలు

తెల్లవారు జామున నుంచే బారులు తీరిన భక్తులు

గోవింద నామస్మరణతో మారు మ్రోగిన వెంకన్న ఆలయం

పట్టు వస్త్రాలతో స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు - అన్ని దారులు ఉపమాక వైపే



12లో

## వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముత్తంశెట్టి ప్రచారం



7లో

### ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు గెలుపునకు

## ఎమ్మెల్యే వాసుపల్లి విస్తృత ప్రచారం



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం నుంచి పూర్తిస్థాయి ఆధిక్యం కట్టబెట్టడమే లక్ష్యంగా 33 నుంచి 27 వార్డులలో గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ క్షేత్రస్థాయిలో ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ మిగతా 7లో

## పలు కీలకరంగాల్లో ఎపి ప్రభుత్వం ఎంఒయు

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

నగరంలో జరుగుతున్న గ్లోబల్ ఇండస్ట్రియల్ సమ్మిట్‌లో పలు కీలక రంగాల్లోఎపి ప్రభుత్వం ఎంఒయులుకు శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగా ఎన్టీపిసి ఎంఒయురూ.2.35 మిగతా 7లో



# కృషిప్రణాళికల ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**ఎంఈవో డివిడిప్రసాద్**

నక్కపల్లి, మార్చి 3 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పదవతరగతి విద్యార్థులకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగావేటప్టిన పదవతరగతి విద్యార్థులు కృషిప్రణాళికలు సద్వినియోగంచేసుకుని ఉన్నతలక్ష్యాలు సాధించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని ఎంఈవో డివిడిప్రసాద్ అన్నారు. గురువారంనక్కపల్లి హైస్కూలు బాలికల హైస్కూలులో అమలవుతున్న కృషిప్రణాళికలపై విద్యార్థులకుసూచనలు అందించారు. కృషిప్రణాళికలో భాగంగా గురువారం నుండి ఆయా విద్యార్థులు చదువుతున్నారా లేదా అనే అంశాలను పరిశీలించి తెలుసుకున్నారు. హెచ్ఎం రాణిలలితమాట్లాడుతూ విద్యార్థులను రెండువిభాగాలుగా విభజించి ప్రతిభావంతులను వెనుకబడినవిద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణతతో పాటుఎక్కువమంది విద్యార్థులు 10కి10 సాధించేదిశగా కృషిచేస్తున్నామని ఆమె అన్నారుఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి అన్ని సబ్జెక్టులలో వారి ప్రతిభను అంచనావేసి పర్యవేక్షణ జరుపుతున్నామన్నారు. కృషి కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలను ఇస్తుందనడంలో సందేహం లేదన్నారు. ఈకార్యక్రమంలో బాలికోన్నతపాఠశాలల హెచ్ఎం పుష్పరాగం, ఉపాధ్యాయులుఎన్ఎస్ఎస్ ఆచార్యులు, టివిరమణ, కేసత్రిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**భూమి హద్దురాళ్లను పరిశీలన**

కశింకోట, మార్చి 3, ప్రభాతవార్త



అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కశింకోట మరియు తీడ గ్రామాలలో జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి పర్యటించారు. ముందుగా మండల కేంద్రమైన కశింకోటలో భూమి సర్వేలో భాగంగా భూమి హద్దు రాళ్ళు వేయడాన్ని పరిశీలించారు. భూమి హద్దురాళ్ళ వేయడానికి ఎంతమంది కూలీలు అవసరం ఉంటుంది, సర్వేకి రోజుకి ఎన్ని సర్వే పాయింట్లు ఇవ్వగలరు అనేదానిపై సర్వేయర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో తీడ గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను, సచివాలయాలను,వైద్య కేంద్రాలను తనిఖీ చేశారు. మాలపాటి చెరువు సందర్శించారు.అక్కడ చెరువు ఎంతమంది కూలీలతో పని చేయడం జరిగింది, ఎంత ఖర్చు అయింది, ఈ చెరువు వలన ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది అని అక్కడ ఉన్న రైతులను, ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ చెరువు మొత్తం 14 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని,సుమారుగా 150 ఎకరాల భూమికి నీరు అందుతుందని ఎంపిడిఓ కొంకి అప్పారావు జిల్లా కలక్టరుకు వివరించారు.అలాగే చెరువు గుట్టు పైన 80 కొబ్బరి మొక్కలు వేసి పెంచుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొంకి అప్పారావు,తహశీల్దారు సురేష్‌నాయుడు,ఉపాది ఎపిఓ శివ,జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు రోజారాణి,స్థానిక సర్పంచ్ సిరికి సత్యనారాయణ తదితరలులు పాల్గొన్నారు.

# అరకలోయలో నేడు నకిలీ (ఎస్టీ) గిరిజనులపై విస్తృత చర్చ

అరకులోయ, మార్చి 3, ప్రభాతవార్త:

అరకులోయ గిరిజన ఉద్యోగుల భవనంలో నేడు సాయంత్రం మూడు గంటలకు ఏఐఎస్‌టిఈఏ మరియు జేఏసి ఆద్వర్యంలో నకిలీ (ఎస్టీ) గిరిజనులపై విస్తృత మైన చర్చ జరగనున్నట్లు గిరిజన ఉద్యోగుల సంఘం మరియు జేఏసి నాయకులు పి నందో, జె సింహాచలం, జె సాంబ, జి మహదేవ్, డి రాజ, బి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా కొంతమంది నకిలీ లు ఎస్టీ వాల్మీకి కుల ధృవీకరణ పత్రం పొంది యున్నారన్నారు. ఇటువంటి వారిపై విస్తృత చర్చ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ చర్చ లో ప్రతి ఒక్క ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు, విధ్యార్ధి, వివిద సంఘ నాయకులు, మేధావులు పాల్గొని వారి యెక్క సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

# మెను ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలి

గొలుగొండ మార్చి 3, ప్రభాతవార్త



అంగనవాడీల్లో ప్రభుత్వం అదిస్తున్న మెను ప్రకారం పిల్లలకు అహారం అందించాలని ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు అన్నారు. చోద్యం -1 అంగన్‌వాడీ కేంద్రాన్ని అయన శుక్రవారం సందర్శంచారు. ఇక్క అమలు చేస్తు మెను వివరాలు,వంటకాలను పరిశీలించి పౌష్టికహారం నిల్వల నమెదు రిజిష్టర్‌ను తనిఖీ చేసారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మెనును క్రమం తప్పకుండా పిల్లలకు అందించాలన్నారు. వారి అరోగ్యం పట్ల శ్రద్దతీసుకోవాలని,గర్భీనీలు,భాలింతలు అందిస్తు పౌష్టికహర వివరాలు అడిగారు. గుడ్లు పోషక అహారం అందుతుంది లేనిది అడిగారు. అంగనవాడీలపై ఫిర్యాదులు అవస్తున్నట్లు ప్రభుత్వం ద్వారా తమక అదేశాలు అందాయని అందులో భాగంగానే తనికీలు చేపట్టినట్లు విలేఖర్ల తెలిపారు.

# బరువు తక్కువగా పుట్టి పాలు తాగలేని స్తితిలో గిరిజన శిశువు... పాలు లేక తల్లి

రాజవొమ్మంగి, మార్చి 3 ప్రభాతవార్త





పుట్టికతోనే అవయవ లోపం, బరువు తక్కువగా శిశువు జన్మించడంతో బాటు పాలు త్రాగలేని స్దితిలో శిశువుకి ఉంది. పాలు లేక ఇబ్బంది పడుతున్న గిరిజన మహిళామాతృమూర్తి పరిస్థితి దయనీయం.తల్లితో బాటు శిశువుని మెరుగైన వైద్యసేవల నిమిత్తం అడ్డతీగల సిహెచ్‌సికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ గడుఓకుర్తి పంచాయతీ లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల దోనెలపాలెం గ్రామంలో అమ్మగారింటికి ప్రసవానికి వచ్చిన సిద్ధ శ్రీవల్లి జనవరి 8తేదీన దోనెలపాలెంలో అమ్మగారింటి వద్దే ఆడశిశువుకి జన్మనివ్వడం జరిగింది. అంబులెన్స్‌లో తల్లి, శిశువుని ఆశవర్కరు దేవి జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని రావడంతో వైద్యపరీక్షలు చేసి కాకినాడ రిఫర్ చేసారు. శిశువు పుట్టికతో పైపెదవి చీలి, బరువు తక్కువగా పుట్టిడంతో కాకినాడ ఆసుపత్రిలో వారం రోజులు వైద్యసేవలు అనంతరం దోనెలపాలెం గ్రామానికి తల్లి బిడ్డ రావడం జరిగింది. తల్లికి పాలు లేకపోవడం, పాలు త్రాగే పరిస్దితి శిశువుకి లేకపోవడంతో గురువారం సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఐసిడియస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ కలిసి తల్లి శ్రీవల్లికి అవగాహన కల్పించి అడ్డతీగల ఆసుపత్రికి తరలించారు. అడ్డతీగల ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. అక్కడ వైద్యాధికారి సుస్మను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా శిశువు బరువు తక్కువగా ఉందని, పెదవి చీలి పాలు త్రాగలేని పరిస్థితిని గుర్తించామన్నారు. తల్లికి పాలు లేని స్థితి ఉందన్నారు. బరువు పెరిగిన పిదప కాకినాడ ఆసుపత్రికి తీసుకుని వెళ్తే అక్కడ శిశువు పెదవికి వైద్యం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. సిద్ధ శ్రీవల్లి అత్తవారిల్లు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం పిహెచ్‌సి పరిధిలో గల బాపన్నదార గ్రామం కాగా, అమ్మగారిల్లు దోనెలపాలెం గ్రామానికి ప్రసవానికి వచ్చింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్వడీ వర్కరు ఆదిలక్ష్మి, ఆశవర్కరు కుంజం దేవి, కుంజం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# రూ.50 లక్షలతో ఆర్‌అండ్‌బి రోడ్డు మరమ్మతు పనులు

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం నుండి వైకుంతపురం గ్రామాల మద్య ఉన్న ఆర్‌అండ్‌బి రహదారి అత్యవసర మరమ్మత్తులు పనుల్లో భాగంగా 10కి.మీ. రూ.20లక్షలు, జెడ్డంగి..కొమరాపురం మీదుగా గొంటువానిపాలెం రహదారి ప్రాంతంలో 9 కి.మీ. ఆర్‌అండ్‌బి రహదారి ప్రాంతంలో మరమ్మత్తులుతో బాటు రోడ్డు మార్జిన్లకు మట్టివేయడం, ఒక వరుస తారుతో రోడ్డు గండ్లు ప్రాంతంలో చేయడానికి రూ.30 లక్షలు నిధులతో పనులు జరుగుతున్నట్లు ఏఇ ప్రదీఫ్ తెలిపారు. పనులు టెండర్ ద్వారా జరుగుతున్నాయన్నారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలంటూ సిపిఎం నిరసన

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త



కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలంటూ సిపియం పార్టీ ఆద్వర్యంలోశుక్రవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ కేశవరం గ్రామంలో కట్టెల పొయ్యపై గ్యాస్ సిలండర్‌ను పెట్టి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈసందర్భంగా సిపియం నాయకులు మేలిన రమేష్, మఱుగుల రాజబాబు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ధరలు పెరగటంతో సతమతమవుతున్న సామాన్యులను ఇప్పుడు వంటగ్యాస్ రూ.50లు, వాణిజ్య సిలండర్ రూ.350లు పైబడి బారం మోపడం వలన దారుణమన్నారు. తక్షణం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించకపోతే ఉద్యమాన్ని ఉధృక్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపియం నాయకులు లోతా శ్రీను, లోతా వెంకటలక్ష్మి, మేలిన గంగ, లోతా అర్జున్, యం.శివ, పి.వెంకటరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ

పాయకరావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త

ప్రధానమంత్రి కౌశిల్ వికాశ యోజన పథకంలో భాగంగా 15ఏళ్ళు మొదలుకుని 45 సంవత్సరాలవయస్సుకలిగి 10వ తరగతి లేదా ఆపైతరగతులు చదివిన నిరుద్యోగ పురుష అభ్యర్దులకఅసిస్టెంటు ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వనున్నట్లు పాయకరావుపేప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిఫాల్ కొత్తపల్లి సత్యనారాయణ తెలిపారు. అభ్యర్దుల సౌలభ్యం కోసప్రభుత్వ ఐటిఐ నందు ఉచితంగా అన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. ఆధార్‌కార్డు జెరాక్సుఫోన్‌నెంబర్ ఈ మెయిల్ ఐడితో పాయకరావుపేట ప్రభుత్వ ఐటిఐలో సంప్రదించాలన్నారు8247505171 ఫోన్‌నెంబర్‌కు సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చుననిఐటిఐ ప్రిన్సిఫాల్ కొత్తపల్లి సత్యనారాయణ తెలియజేశారు.

# సత్యవరంలో గౌరీశంకర్ల మహోత్సవం నేడు

పాయకరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఈనెల 4వ తేదీ శనివారం గౌరీశంకర్‌ల ఆలయంలో గౌరీశంకర్ల మహోత్సవం అత్యంతవైభవంగా జరగనుంది. జిల్లా నలుమూలల నుంచి లక్షలసంఖ్యలో భక్తులు గౌరీశంకర్ల ఆలయాలలో దైవదర్శనానికి విచ్చేస్తారు. ఈ సంధర్భంగా భారీఎత్తున బాణాసంచా కాలు ్చతారు. భారీలైటింగ్ ఏర్పాటు చేస్తారు. మహోత్సవాలను పురస్కరించుకుని పెద్దఎత్తున భక్తులు లాంతర్లతో గౌరీదేవిని దర్శించు కోవడం ఇక్కడ ఆనవాయితీ. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. రికార్డింగ్ డ్యాన్సు తదితర కార్యక్రమాలు జరగకుండా పోలీసులు భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. గౌరీశంకరులను దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు ఐశ్వర్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. గరగల డ్యాన్సు డ్యాన్సు మస్తీ, ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలు శ్రీరామగౌరీ ఆలయకమిటీ సభ్యులు ఏర్పాటుచేశారు. పెద్దఎత్తున వచ్చే భక్తులకు దైవదర్శనం సంపూర్ణంగా జరిగేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఎమ్మెల్సీఅభ్యర్ధి సుధాకర్‌కు మద్దతుగా జిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి ప్రచారం

పాయకరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్ మద్దత్తుగా అనకాపల్లి జిలావైఎస్సార్సీపి పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారుప్రచారంలో భాగంగా శుకృవారం ముస్లిం వీది కొమ్మనవారివీదిలో పట్టభద్రులను కలసి సుధాకర్‌క ‘మొదటిప్రాధాన్యత ఓటువేయాలని కోరారు. సుధాకర్‌ను గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పిరాదిరాజు, ఎస్సీ నాయకులు నెలపర్తినాగరాజు, నల్లబెల్లిసత్యనారాయణ, బూత్‌కన్వీనర్ గెద్దాడరత్నకుమార్, ఎండి షాహిద్, అలాగే కాళ్ళనూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి

సింహచలం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సిగా పోటీచేస్తున్న సీతం రాజు సుధాకర్‌ను గెలిపించాలి అంటూ 98వార్డు వైఎస్సా ఆర్ నాయకులు కోలుసు ఈశ్వరరావు యర్ర. వరహానం ‘సింహం ,కో-ఆప్ అధ్యక్షులు క్ర్రి. అప్పల స్వామి లంక.సత్తిబాబు ,కోరారు. వార్డులో పలు ప్రాంతాలలో తిరిగి ఓటర్లును మొదట ప్రాధన్యత ఓటు వేసి గెటిపిం చాలని కోరారు. రాష్ట్రంలో విద్య,వైద్య రంగాలతో పాటు అన్ని రంగాలల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కి ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,మేధావులు మద్దతు ఇవ్వాలని వార్డు అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో దోంతల. సంతోష్, ధర్మ.నాగరాజు, ఆదిరెడ్డి ,దమ్ము ఎర్రజీరావు ,సిం హాద్రి తదితరలు పాల్గొన్నారు.

# ముందేసి... చిందేసి... ఆపై..!

**- కానిస్టేబుళ్ళపై వాచ్‌మెన్ దాడి - ఒకరి పరిస్థితి విషమం..?**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

మందేసి.. చిందిస్తూ.. హల్చల్ చేస్తున్న ఓ వాచ్‌మెన్‌ను విధుల్లో ఉన్న పోలీసులు వారించడంతో నిషా నెత్తికెక్కడంతో ఏకంగా ఆ వాచ్‌మెన్ రక్షక భటులు పైన దాడికి ఎగబడ్డారు. ఇనుప రాడ్డు తీసుకొని దాడి చేశాడు. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్ళకు గాయాలయ్యాయి. కాగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటన ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్‌కి గురువారం అర్ధరాత్రి ఓ వాచ్‌మెన్ మద్యం మత్తులో హల్చల్ చేస్తున్నాడని డైల్ 100కు సమాచారం వచ్చింది దీంతో కానిస్టేబుల్స్ ఎల్. కృష్ణారావు, కెబివి కిషోర్ కాకానినగర్ వద్ద ఉన్న సాయి ప్రియ ఎనేవ్ అపార్ట్మెంట్ వద్దకు వెళ్లారు. అక్కడ వాచ్‌మెన్ గోపి మద్యం సేవించి చిందులేస్తుండడంతో పోలీసులు అతనిని మందలించారు. మద్యం మత్తులో ఉన్న వాచ్‌మెన్ గోపి ఇద్దరు పోలీసులతో గొడవపడ్డాడు. ఈ తరుణంలో గోపి ఇనుపరాడు చేత్తో పట్టుకొని ఇద్దరి పోలీసులపై దాడి చేశాడు. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్ళ తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వారిని సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో ఆరోగ్య భద్రతా స్కీమ్‌లో అడ్మిట్ చేశారు. ఇందులోని ఒకరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. వాచ్ మెన్ గోపిని పోలీసులు అదుపులోని తీసుకొని విచారిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు,

# 6న కరాయిగుడలో విశ్వశాంతి బాల్య లీల బ్రహ్మయజ్ఞం

అరకులోయ, మార్చి 3, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీ పరిదిలోకి వచ్చే తురాయిగుడ గ్రామంలో ఈ నెల 6 వ తేదీన విశ్వశాంతి బాల్య లీల బ్రహ్మయజ్ఞం భక్తి,శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు అలేఖ మహిమభక్తుల సేవా సంఘం నిర్వాహక కమిటీ అధ్యక్షులు కిల్లో పితంబర్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కరాయిగుడ గ్రామంలో కొపినదరి అలేఖ మహిమ ధర్మం శాఖ సమితి స్వర్గీయ సిద్ధి గణేశ్వర బాబా ఆశయాల మేరకు ప్రతి ఏడాది ఫాల్గుణ మేశా చతుర్ధశి నాడు రాత్రి సమయంలో విశ్వ శాంతి బాల్య లీల బ్రహ్మయజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా బ్రహ్మయజ్ఞం ను వైభవంగా, భక్తి,శ్రద్దలతో జరుపుతున్నట్లు చెప్పారు. మహోత్సవం 6 వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటల నుండి మరుచటి రోజు మంగళవారం ఉదయం 6 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవం లో సాధుభక్తులందరూ పాల్గొనాలని ఆయన కోరారు. బ్రహ్మయజ ్ఞం కు ఒడిషా రాష్ట్రం డెంకనాల్ జిల్లా నుండి సాధుభక్తులు ముఖ్యఅతిదిలుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు.

# మాటువేసిమరీ గంజాయి స్మగ్లర్లను పట్టుకున్న పోలీసులు

కొయ్యూరు, మార్చి 3, ప్రభాతవార్త

ముందస్తు సమాచారం ప్రకారం మాటువేసిమరీ గంజాయి తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్న సంఘటన వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరు సిఐ ఎ.స్వామి నాయు డు ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, సిబ్బంది మండలంలోని చీడిపాలెం శివారులో మాటువేసే నెపంతో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరువ్యక్తులు అటు గావస్తూ ద్విచక్రవాహనంపై వస్తూ పోలీసులనుచూసి వాహనాన్ని వెనకకుతిప్పి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా కొయ్యూరు ఎస్ఐ రాజారావు, సిబ్బంది వారిని వెంబడించి తనిఖీచేయగా వారివద్ద 8కిలోల గంజాయిపట్టుబడింది.

# ముగిసిన లోకులగాంధీ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నీ

**విజేతటీంలను అభినందించిన , విశ్వేశ్వర్రాజు, ఎంపిపి, నేనుసైతం శివప్రసాద్**

కొయ్యూరు, మార్చి 3, ప్రభాతవార్త



గతనెల6న మండలంలోని కొండగోకిరి వేదికగా ప్రారంభమైన లోకులగాంధీ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంటు దిగ్విజయంగాసాగి శుక్రవారం ఘనంగా ముగిసింది. శుక్రవారం ఎంతోఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌మ్యాచ్‌లో బోయలగూడెంజట్టు ప్రథమవిజేతగా, కింద్రజట్టు ద్వితీయవిజేతగా నిలిచాయి. కాగా ఫైనల్‌మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించిన రాష్ట్రఎస్టీకమిషన్ ఛైర్మన్ విశ్వేశ్వర్రాజు, ఎంపిపి బడుగురమేష్, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, జెడ్పీటిసి వారానూకరాజు, గొలుగొండ ఎంపిపి మణికుమారి, బిజెపి మండలాధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు, అడిగర్లసతీష్, సర్పంచ్ ముసిలినాయుడు, వైసిపినేత జల్లిబాబులు తదితరులు విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. ఈ సంధర్భంగా లోకులగాంధీ రాజకీయంగా, ట్రస్టుద్వారా ప్రజలకుచేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అతని పేరిట టోర్నమెంటు నిర్వహించిన కొండగోకిరి దత్తపుత్రుడు మురళీకృష్ణ, యువసైన్యం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గాంధీ కుటుంబసభ్యులు కిరణ్‌మాస్టారు, లోకులరమేష్, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు హెచ్‌ఆర్‌ఏసిపి దుప్పట్లు పంపిణీ

అరకులోయ, మార్చి 3, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని ములియగలుగు గ్రామంలోని వృద్ధులకు మానవ హకు ్కల నేర నిరోధక సంఘం సేవా కార్యక్రమంలో బాగంగా దుప్పట్లు ను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం హెచ్‌ఆర్‌ఏసిపి ఏపి రాష్ట్ర ఏజెన్సీ కమిటీ అధ్యక్షులు కె కృష్ణకుమారి మాట్లాడుతూ తమ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు పి ధర్మ, సభ్యులు పి పద్మ, అరుణ లతో కలిసి ములియగలుగు గ్రామంలో వృద్ధులు కు దుప్పట్లును పంపిణీ చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతంలో సేవ చేయడం తమ అదృష్టంగా బావిస్తున్నామని, అందుకే సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. భవిష్యత్ లో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు.

# విదేశీ వర్సిటీల నిపుణులు గీతం సందర్శన

రుషికొండ, మార్చి 3, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పం దాలను కుదుర్చుకోవడానికి ఆసక్తి కనబరుస్తు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు ప్రతినిధులు శుక్రవారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అమెరికాలోని ప్రఖ్యాత లూయిస్‌విల్లే విశ్వవిద్యాలయం సాంప్రదాయేతర ఇంజనీరింగ్ పరిశోధన విభాగం కాన్‌సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ మహేంద్ర సుంకర గీతం అధ్యాపకులను విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తమ విశ్వవిద్యాలయంలో ప్రయోగశాలలో అభివృద్ధి చేయడానికి ఆసక్తి కనబరిచారు. అనంతరం గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాలను సందర్శించారు. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ బయోమెడికల్ ఇంజనీరింగ్ విభాగం వ్యవస్థాపక అధిపతి ప్రొఫెసర్ విజయ్ వైద్యనాధన్ సహితం గీతం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి బయోటెక్నాలజీ విభాగం విద్యార్థులతో సమావేశ అయ్యారు.బయోమెడికల్ ఇంజనీరింగ్ కు పెరుగుతున్న ప్రాధాన్యత పరిశోధనలు ఉన్నత ఉపాధి అవకాశాలను ఆయన వివరించారు. భారతీయ విద్యార్థులు తమ విశ్వవిద్యాలయంలో పరిశోధనలలో సాధిస్తున్న ప్రగతిని తెలియజేశారు. కార్యక్రమంలో గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఖాశింబీ కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్ వంశీ కిరణ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యంపై గీతంలో వాక్‌థాన్

రుషికొండ, మార్చి 3,ప్రభాతవార్త



ఈ ఏడాది నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ముందస్తుగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు శ్రీకారం చడుతూ శుక్రవారం మహిళా చైతన్యంపై వాక్‌థాన్ నిర్వహించారు. గీతం మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వాక్‌దాన్ ను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ బి గీతాంజలి, గీతం మహిళా సాధికారిక విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ మాధురి ఖాశీ, ప్రముఖ క్రీడాకారిణి ఉషశ్రీ, హాజరై విదా ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాలలో పురుషలతో సమానంగా రాణిస్తున్నారని మహిళా విద్య ద్వారానే సమాజంలో ప్రగతి సాధ్యమన్నారు. ర్యాలీలో విద్యార్థులు మహిళా చైతన్యం పై బోర్డులను ప్రదర్శించారు.

# ఐకెపిలో బయటపడ్డ నిధుల దుర్వినియోగం

**సిసి సస్పెండ్-ఇద్దరు ఎపియంలకు షోకాజ్ నోటీసులు**

చింతూరు మార్చి 3 ప్రభాతవార్త

చింతూరు ఐఎపిలో 2018,2019లో జరిగిన నిధుల దుర్వినియోగంలో జీడిగుప్ప సిసి పి.రవికుమార్‌ని చింతూరు ఐటిడిఎ ఇన్‌చార్జ్ పివో సూరజ్‌గనోరే సస్పెండ్ చేశారు.నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలతో విచారణ చేపట్టిన అధికారులు సిసిని సస్పెండ్ చేయటంతో పాటు విధుల్లో అలక్ష్యం వహించిన ఇద్దరు ఎపియంలకు షోకాజు నోటిసులు జారిచేశారు.ఇద్దరు బుక్‌కీపర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారిచేశారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజనల్ ఆఫీస్ :
10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ ట్రైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03., e-mail: sarvis@bankofbaroda.com

**హైపొతికేషన్ చేసిన చరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన**

దిగువ తెలిపిన ఋణగ్రహీత బకాయి చెల్లింపులో విఫలమైనందున, బ్యాంక్ వారు స్వాధీనం చేసుకున్న / సీజ్ చేసిన దిగువ తెలిపిన హైపొతికేషన్ చేసిన దిగువ తెలిపిన చరాస్తులను పార్టీల మధ్య గల హైపొతికేషన్ అగ్రిమెంట్ ప్రకారం లభించిన అధికారాలను ఉపయోగించి సదరు చరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలానే"** పద్ధతి పై మరియు దిగువ తెలిపిన వేలం నోటీసులో పేర్కొన్న నియమ-నిబంధనల ప్రకారం వేలం వేయబడును.

ఋణగ్రహీత మరియు హామీదారు పేరు & చిరునామా : **1) మెస్సర్స్ రాజరాజేశ్వరి బెటర్ వ్యాల్యు ఫిట్‌నెస్,** డి.నెం.15-1-36, ఫ్లాట్ నెం.14, మొదటి అంతస్తు, సాయి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్స్, మహారాణిపేట, విశాఖపట్నం-530013. **2) శ్రీ మొవ్వ ఛత్రపతి శివాజీ రావు (హామీదారు), మెస్సర్స్ రాజరాజేశ్వరి బెటర్ వ్యాల్యు ఫిట్‌నెస్,** డి.నెం.15-1-36, ఫ్లాట్ నెం.14, మొదటి అంతస్తు, సాయి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్స్, మహారాణిపేట, విశాఖపట్నం-530013. **3) శ్రీమతి మొవ్వ రాజరాజేశ్వరి, పార్ట్‌నర్: మెస్సర్స్ రాజరాజేశ్వరి బెటర్ వ్యాల్యు ఫిట్‌నెస్,** డి.నెం.15-1-36, ఫ్లాట్ నెం.14, మొదటి అంతస్తు, సాయి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్స్, మహారాణిపేట, విశాఖపట్నం-530013. **4) మొవ్వ ఎన్.వి.యస్.శ్రీలక్ష్మి, పార్ట్‌నర్: మెస్సర్స్ రాజరాజేశ్వరి బెటర్ వ్యాల్యు ఫిట్‌నెస్,** డి.నెం.15-1-36, ఫ్లాట్ నెం.14, మొదటి అంతస్తు, సాయి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్స్, మహారాణిపేట, విశాఖపట్నం -530013.

**బకాయి: రూ.93,71,000/-** (అక్షరాల తొంభై మూడు లక్షల డబ్బై ఒక వేల రూపాయలు మాత్రమే) + **తేది.30-06-2019** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం ఇంకా విధించని వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

హైపొథికేటడ్ చరాస్తుల వివరములు: మిషనరీ - మొత్తం నిల్వలు, మెషినరీ & ఎక్విప్‌మెంట్ (జిమ్ ఐటమ్స్)

| వ. నెం. | వివరం & సామర్థ్యం / ప్రయోజనం | కంపెనీ పేరు (లేదా) తయారీ | పరిమాణం |
|---|---|---|---|
| 1 | Hyper extention Bench | Indian Made | 1 |
| 2 | Abdomen Bench | Insdus Gym | 1 |
| 3 | Precor Stretch Trainer – Streching is an important component in a proper warm-up and cool -down at the start and end of each workout. (Weight – 27 KG) | Precor | 1 |
| 4 | Tread mill (Model – MXT3X) | Matrix | 3 |
| 5 | Cross Trainer | Matrix Co. | 2 |
| 6 | Leg extension -with weight 200 LBS | Indus Gym | 1 |
| 7 | Seated Chest Press - with Weight 220 LBS | Indus Gym | 1 |
| 8 | Seated Leg Press - with wieth 375 LBS | Indus Gym | 1 |
| 9 | PecFlye/Rear Delt. - 150 | Indus Gym | 1 |
| 10 | Leg Curl wieght 200 | Indus Gym | 1 |
| 11 | Assisted Chin UP/DIP - 150 | Indus Gym | 1 |
| 12 | Lat Pull Down - 200 | Indus Gym | 1 |
| 13 | Plain Bench | Indus Gym | 1 |
| 14 | Inc/flat Adjustble Bench | Indus Gym | 1 |
| 15 | Barble Stand - with steel barbles | --- | 1 |
| 16 | Utility Stool | Indus Gym | 1 |
| 17 | Smith Machine | Indus Gym | 1 |
| 18 | Tricep/Bicep Pully- weight 300 LBS | Indus Gym | 1 |
| 19 | Recumbent Bike (Model – MX-R1X) | Matrix Co. | 1 |
| 20 | Upright bike (Model – MX-U1X) | Matrix Co. | 1 |
| 21 | Power weight Fled | --- | --- |
| 22 | Battle Rope | --- | 1 |
| 23 | Airobic Stepper pvc | Reebot | 2 |
| 24 | Fitness Ball (GYM Ball) | Reebok | 2 |
| 25 | Loop | --- | 2 |
| 26 | Steel Barbles | Strics | 3 |
| 27 | Steel Barbles | unlings | 1 |
| 28 | cattle Ball 4 nos - 4Kg | --- | 2 |
| 29 | cattle Ball - 8Kg | --- | 1 |
| 30 | Catle Ball - 12Kg | --- | 1 |
| 31 | medicine Ball – 2Kg (Medicine Ball) | Nivia | 1 |
| 32 | Pushup Stand | --- | 1 Piece |
| 33 | Plastic cones pvc | --- | 8 Piece |
| 34 | Ankle Weight | Mikado | 1 pair |
| 35 | OlipicPlatc/weights - 2.5 LBS (Rubberised Weight Paltes) | --- | 4 |
| 36 | OlipicPlatc/weights - 5.0 LBS (Rubberised Weight Paltes) | --- | 10 |
| 37 | OlipicPlatc/weights - 10 LBS (Rubberised Weight Paltes) | --- | 10 |
| 38 | OlipicPlatc/weights - 25 LBS (Rubberised Weight Paltes) | --- | 6 |
| 39 | OlipicPlatc/weights - 35 LBS (Rubberised Weight Paltes) | --- | 6 |
| 40 | OlipicPlatc/weights - 45 LBS (Rubberised Weight Paltes) | --- | 4 |
| 41 | Skipping rope | --- | 1 |
| 42 | Gym Belt | Usi | 2 |
| 43 | Steel Dumbles 1Kg | --- | 2 piece |
| 44 | HexaDumbles – 1Kg | --- | 2 piece |
| 45 | Dumbles- 5 LBS (Rubberised Dumbells) | --- | 3 pieces |
| 46 | Dumbles- 7.5 LBS | --- | 3 pieces |
| 47 | Dumbles- 10 LBS | --- | 2 Pairs |
| 48 | Dumbles- 12.5 LBS | --- | 2 Pairs |
| 49 | Dumbles- 15 LBS | --- | 2 Pairs |
| 50 | Dumbles- 20 LBS | --- | 2 Pairs |
| 51 | Dumbles- 25 LBS | --- | 2 Pairs |
| 52 | Dumbles- 30 LBS | --- | 2 Pairs |
| 53 | Dumbles- 35 LBS | --- | 1 pair |
| 54 | Dumbles- 40 LBS | --- | 1 pair |
| 55 | Dumbles- 45 LBS | --- | 1 pair |
| 56 | Dumbles-50 LBS | --- | 1 pair |
| 57 | Dumbles- 55 LBS | --- | 1 pair |
| 58 | Dumbles- 60 LBS | --- | 1 pair |
| 59 | Dumbles-65 LBS | --- | 1 pair |
| 60 | Dumbles- 70 LBS | --- | 1 pair |
| 61 | Dumbles- 75 LBS | --- | 1 pair |
| 62 | Dumbles- 80 LBS | --- | 1 pair |
| 63 | 3MM thick Vinyl Flooring a) Woodgrain Design b) Blue armboard Design | --- | 97 pieces |
| 64 | Yoga Mats | --- | 6 pieces |
| 65 | Pedestal fans | crompton hi flo | 5 |
| 66 | Sony 32 inch LCD TV | --- | 1 |
| 67 | CASSATE type AC s (3Ton – 3No's) | MITUSBISHI CASSATE AC | 3 |
| 68 | Sound System Speakers - Small | --- | 5 |
| 69 | Wooper | --- | 1 |
| 70 | CC Camera | --- | 7 |
| 71 | Voltas Water Cooler | voltas | 1 |
| 72 | Locker Cupboards (Gents & Ladies Rooms) | --- | 4 |
| 73 | Split AC (one small, three are big) (1.5 T – 3 No's) (1.1 Ton – 1 No) | MITUSBISHI heavy duty jet flo | 4 pieces |
| 74 | Sofa n chair | --- | 1 set |
| 75 | computer systems | hp | 2 Nos |
| 76 | Epson Prtiner | --- | 1 |
| 77 | Hp System | --- | 1 |
| 78 | Glass Teapoy Small | --- | 1 |
| 79 | wooden n glass partitions | | --- |
| 80 | Glass Table | --- | 1 |
| 81 | Dumble Stand (12 FT 3 Tier) | --- | 1 |
| 82 | GENSET | KG1 – 62.5 WS2 | 1 |

**రిజర్వు ధర : రూ.11,12,000/- (అక్షరాల పదకొండు లక్షల పన్నెండు వేల రూపాయలు మాత్రమే) (జిమ్ ఐటమ్స్: రూ.8,55,000/- మరియు జెన్‌సెట్: రూ.2,57,000/-)**

**ధరావత్తు: రూ.1,11,200/- (అక్షరాల ఒక లక్ష పదకొండు వేల రెండు వందల రూపాయలు మాత్రమే)**

**బిడ్ పెంపుదల : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)**

**గమనిక: మేము జిమ్ వస్తువులు మరియు జెన్‌సెట్ రెండింటికీ కలిపి బిడ్‌లను స్వీకరిస్తే మరియు జిమ్ వస్తువులు లేదా జెన్ సెట్ కోసం మేము బిడ్‌లను స్వీకరిస్తే, మేము జిమ్ వస్తువులు మరియు జెన్ సెట్ రెండింటినీ కలిపి, రెండు వస్తువులకు బిడ్‌లు ఇచ్చిన వ్యక్తికి విక్రయిస్తాము.** వేలం యొక్క స్థలం: విశాఖపట్నం, వేలం యొక్క తేది: **14.03.2023, సమయం: మ।। 02.00 గం।।ల నుండి 06.00 గం।।ల వరకు.** ఆసక్తి కలిగిన కొనుగోలుదారులు / బిడ్డర్లు హైపోతికేటేడ్ చరాస్తులను **తేది.13.03.2023న ఉ।। 11.00 గం।।ల నుండి సా।।4.00 గం।।ల** వరకు తనిఖీ చేసుకొనవచ్చును. **బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: 10.03.2023, సా।।5.00 గం।।లు. ఆసక్తి కలిగిన కొనుగోలుదారులు / బిడ్డర్లు ధరావత్తును ఆర్‌ఓఎస్ఎఆర్‌బి, విశాఖపట్నం, ఓడి అకౌంట్ నెం. 12700400000322, IFSC Code: BARB0ASILME (Fifth letter is Zero) నకు చెల్లించగలరు.** అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా బ్యాంక్ **వెబ్‌సైట్ : https://www.bankofbaroda.com/e-auction.htm** మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **వెబ్‌సైట్ : (http:// bob:auctiontiger.net).**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.**మరిన్ని వివరముల కొరకు ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.7995565212, మొబైల్ : 8292217500 నందు సంప్రదించగలరు.**

2) హైపొథికేటేడ్ చరాస్తులు రిజర్వు ధరకంటే తక్కువగా విక్రయించబడదు.

3) బిడ్డర్ల మధ్య ఇంటర్‌సె బిడ్డింగ్ నిర్వహించబడుతుంది.

4) అత్యధిక బిడ్డర్ వేలం జరిగిన ఏడు రోజులలోపు మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి, లేకుంటే అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు అప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు హైపొథికేటెడ్ చరాస్తులు మళ్ళీ విక్రయించబడతాయి. విజయవంతమైన బిడ్డర్‌కు నిర్ణీత ఫారమ్‌లో విక్రయ ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు మరియు విజయవంతమైన బిడ్డర్ వర్తించే చట్టాలు ప్రకారం వర్తించే విధంగా చట్టబద్ధమైన బకాయిలు/పన్నులు/ఛార్జీలు/రుసుములు/ చెల్లించవలసిన భీమా మొదలైనవి భరించాలి.

5) ఎటువంటి కారణాలు చూపకుండానే నిబంధనలు మరియు షరతులను మార్చుటకు లేదా విక్రయాన్ని వాయిదా వేయడానికి లేదా రద్దు చేయడానికి బ్యాంక్‌కు హక్కు కలదు.

**6) మరిన్ని వివరముల కొరకు ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.7995565212, మొబైల్ : 8292217500 నందు సంప్రదించగలరు.**

**తేది : 03-03-2023**
**ప్రదేశం : విశాఖపట్నం**

**సం/- అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు గెలుపునకు
# ఎమ్మెల్యే వాసుపల్లి విస్తృత ప్రచారం

5వపేజీ తరువాయి

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించిన సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా శుక్రవారం 33వ వార్డులో మూడు సచివాలయాలు సిబ్బంది, శ్రీకాశ్యప్, ప్రియాంక విద్యోదయ, ప్రభుత్వ పాఠశాలలు ఎంజీఎమ్ ఆర్సిమ్ స్కూల్స్ వెంకటేశ్వమెట్ట కుమ్మరి వీధి, ప్రైవేట స్కూల్స్ దొండపర్తి రామాలయం, అశోక్‌నగర్ ఆశీలమెట్ట ఏరియాలలో ఎమ్మెల్యే వాసుపల్లి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పట్టభద్రులు ఉన్న ప్రతి ఇంటింటించి వెళ్లి ఓటర్లను కలుసుకొని వారికి డోర్ స్టిక్కర్ ప్రచార కరపత్రాలను అందజేసి తన వైసీపీ అభ్యర్థికి సుధాకర్ పేరుకు ఎదురుగా ఒకటి అనే అంకెతో తమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని కోరుతూ ప్రచారం జోరుగా చేశారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు ప్రెసిడెంట్ రంధిగోపి, జేసీఎస్ ఇంచార్జి కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్ పాలా శ్రీహరిరెడ్డి, బొర్రా శ్రీనివాస్‌రెడ్డి, వేగి వెంకటమహేష్, వేగి వెంకట అప్పారావు, 27వ వార్డు ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వరరెడ్డి, డైరెక్టర్ పద్యనాభ అమ్మాజీ అజయ్ రెడ్డి, మధు, శివారెడ్డి, 33వ వార్డు కార్యకర్తలు, బ్రహ్మం దుర్గాప్రసాద్ చిన్నమ్మలు, అనురాధ, సత్యవతి, లక్ష్మీకాంతం గంగ, లక్ష్మి ఊర్వశి, శివ, బహ్మాజీ 27వ వార్డు కార్యకర్తలు ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బోణి దేవా, బొడ్డేటి కిషోర్, సచివాలయం కన్వీనర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పట్టభద్రలు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి గెలుపు ప్రజాస్వామ్యం



అగనంపూడి, మార్చి 3, ప్రభాతవార్త

జివిఎంసి 79,85 వార్డులు అనుసంధానంగా ఉన్న అగనంపూడిలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని శనివాడ సచివాయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల , ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కొండయ్య వలస సచివాలయం,అగనంపూడిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుడిగాలి పర్యటన చేసారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విష సంస్కృతితో రాష్ట్ర పరిపాలనతో ఉద్యోగులు అనేక ఇబ్బందులుకు గురవుతున్నారన్నారు.వారి తరుపున విద్యావంతుడు, మేధావి సాటి ఉపాధ్యాయుడిగా పోటీ చేయుచున్న వేపాడ చిరంజీవిరావుని గెలిపించాలని కోరారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ నా గెలుపుతో ఉపాధ్యాయులు, ఉద్యోగుల యొకక అపరిష్కృత సమస్యలను శాసనమండలిలో లేవనెత్తి పరిష్కారానికి కృషిచేస్తానని ఏటా జాబ్ క్యాలెండర్ విడుదలకు కృషి చేస్తానని, ఉద్యోగుల సిపిఎస్ సమస్యప పోరాటానికి మద్దతు తెలుపుతానని , స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు, నిర్వాసితులు పక్షాన నిలిచి కృసిచేస్తానని,ఫార్మానిర్వాసితుల సమస్యలపై నిర్వాఇతులు పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. 79 వరవార్డుకార్పొరేటర్‌రౌతు శ్రీనివాసరావుపాల్గొన్నారు. అనంతరం 79,85 వార్డు టిడిపినాయకులు నెల్లిశ్రీనివాసరావు,బలిరెడ్డిసత్యానారాయణ,కత్తి ముత్యాలు,కసిపల్లి శ్రీనివారావు, కరణం సత్యాం శీరంశెట్టి బాబ్జిరావు, దానబాల పైడికొండ, బొబ్బాది సూర్య, కత్తి తిలక్, పలకా అచ్యుతరావు, గుదేఅప్పలరాజు, గు ్రంనూకరాజు తదితరులుఅగనంపూడిహైస్కూల్ ఎదురుగా టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని మొదటప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఉత్తరాంధ్ర ఓట్లను అడిగే నైతిక హక్కు, వైసిపిక లేదు: బుద్దా నాగజగదీష్



అనకాపల్లి, మార్చి 3, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాంగా టిఆర్‌కాలనీ హైస్కూల్, కొండ కోప్పాకహైస్కూల్‌లో భోజనవిరామ సమయంలో ఎన్నికల ప్రచారకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ పట్టభద్రులు స్థానిక సమంస్థల ఎమ్మెల్సీ ఎని ్నకలలో ఓటు అడిగేనైతిక హక్కు ముఖ్యమంత్రివైఎస్ జగన్మోహనరెడ్డికి, వారి మంత్రులకు , వారి ఎమ్మెల్సీలకు లేదని ఘాటుగా జగదీస్ విమర్శించారు. నాలుగు సంవత్సరాల్లోరాష్ట్రానికి ప్రత్యేకించి ఉత్తరాంధ్రకు వైసిపి ఏమిచేసిందని ఓటర్లు ప్రశ్నించాలన్నారు. 2020 జనవరి 24న శాసనసభలో శాసనమండలి రద్దు అని ముఖ్యమంత్రి ప్రకటించానని గుర్తుచేసారు. నాడు శాసనమండలిలో వైసిపికి బలం లేకపోవడం వలన రద్దుచేస్తామనడం ఇప్పుడు బలం పెరిగిందని కౌన్సిల్‌కి పోటీచేయడం జగన్మోహనరెడ్డి చెప్పడం రెండు నాలుకల ధోరణికి స్పష్టమవుతుందని జగదీష్ అన్నారు.జగన్ ఓటమి భయం పట్టుకుందని మంత్రులు బొత్స సత్యనారాయణ ధర్మాన ప్రసాదరావు, గుడివాడ అమర్నాథ్, సిదిరిఅప్పలరాజు, ఉత్తరాంధ్రలో ఇంటింటికి [illegible] ఎద్దేవ చేసారు. ఉద్యోగులకు [illegible] డిఎ ల గురించి [illegible] సజ్జల రామకృష్ణారెడ్డి ఎన్నికల కోడ్ వల్ల డిఎ ప్రకటించలేకపోతున్నామని చెప్పడం [illegible] జగదీష్ అన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు [illegible] ఆంధ్రా యూనివర్సిటీని విసి ప్రసాదరెడ్డి వైసిపి కార్యాలయంగా మార్చేసారని, [illegible] విద్యా సంస్థలను [illegible] జగదీష్ [illegible] పరిపాలనారాజధాని అని చెప్పివేలకోట్లు విలువైన ఆత్మకూ భూములు, దసపల్లా భూములు, టి.పార్కు భూములను విజయసాయిరెడ్డి దోచేసారన్నారు. ఇప్పటికైనా కబ్జాల్లో భూములు ఆపి ఉద్యోగులకు ఇచ్చినహామీలునెరవేర్చాలని మీ పాదయాత్రలో [illegible] జగదీష్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర [illegible] కార్యదర్శిబుద్ద కాశీ విశ్వేశ్వరరావు జిల్లా నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ అధికసంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## 5న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టార్ సిటి లయన్స్‌క్లబ్, విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను ఈనెల 5వ తేదీ ఉదయం 8.30 గంటలకు దాబాగార్డెన్స్‌లోగల అల్లూరి విజ్ఞాన కేంద్రం మిని బిగ్ హాల్లో నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎం.త్రినాధరావు కార్యదర్శి వి.వల్లికుమారి, తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిబిరంలో షుగర్, బిపి, దంత పరీక్షలు, కంటిపరీక్షలు, జనరల్ ఫిజిషియన్ డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు.ఇతర వివరాలకు 9395111133 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, ప్రధానకార్యదర్శి చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## అమేజాన్ ఫ్రెష్ పై రంగుల సూపర్‌వేల్యూడేస్ చేసుకొండి

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

అమెజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ. 250వరకు క్యాష్ బ్యాక్ ఆనందించవచ్చు అమెజాన్ కస్టమర్స్ రూ. 200వరకు తమ మొదటి అమెజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై క్యాష్ బ్యాక్ ను ఆనందించవచ్చు. [illegible] పూజ, పార్టీ సామాగ్రి పై 45శాతం డిస్కౌంట్ పొందవచ్చు [illegible] ఆఫర్స్ తో 1 నుంచి మార్చి 7వరకు షాపింగ్ అందుబాటులో ఉంటుంది. [illegible] 2500/- డిస్కౌంట్ 300రూ. వరకు 4నుంచి 7మార్చి వరకు తక్షణ డిస్కౌంట్ పొందండి

## అమెజాన్.ఇన్‌లో రంగుల పండుగ సంబరాలు చేసుకొండి

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

హోలీ షాపింగ్ స్టోర్‌తో రంగుల పండుగ సంబరాలు చేసుకొండి పూజా సామాగ్రి, మిఠాయిలు, స్నాక్స్, [illegible] హోలీ రంగులు, [illegible] వస్తువులు పొందండి. [illegible] తమ కుటుంబ సభ్యులు తమకు నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయటంతో పాటు [illegible] టికెట్ల ప్రత్యేకమైన ఆఫర్లు పొందవచ్చునని తెలిపారు.

## మింత్రలో అందుబాటులో ఉన్న ఫ్యాషన్ ఎంపికలు
## విస్మయాన్ని వ్యక్తం చేసిన తమన్నా, విజయ్‌దేవరకొండ

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

మింత్రా తాజా బ్రాండ్ ప్రచార ప్రతిరోజు అసాధారణంగా కలిపించండి లో భాగమైన వాణిజ్య చిత్రాలు [illegible] తమన్నా, [illegible] విజయ్ దేవరకొండ [illegible] 17 లక్షల ట్రెండ్ ఫ్యాషన్లు అందిస్తోంది. [illegible] వేరు చేయడంకుంది.

## శ్రీనివాస్ విశాఖ బాధ్యత నీదే...

5వపేజీ తరువాయి

అవినీతి మార్క్ లేకుండా మంచి పాలన అందిస్తున్నారని అభినందించారు. పార్టీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విశాఖ అభివృద్ధికి మీ మీ సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్ పార్టీ విజయం సాధించే దిశగా కృషి చేయాలని గొలగాని శ్రీనివాసుకు సూచించారు.

## వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముత్తంశెట్టి ప్రచారం

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం మధురవాడ జోన్ భీమిలి జోన్ లలో శుక్రవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారం లో భాగంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పలు విద్యాసంస్థలు లలో ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేట్ లతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారం సమావేశం భీమిలి పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. గ్రాడ్యుయేట్ లతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ఉత్తరాంధ్ర అభివృద్ధి మన విశాఖ రాజధానిపై అది మన అందరి ప్రాముఖ్య అంశం అయిన ఆత్మగౌరవం కనుక వెనుకబడిన ఉత్తరాంధ్ర బాగుపడాలి అంటే అది మన చేతుల్లో ఉంది కనుక వెనుకబడిన ఉత్తరాంధ్ర బాగుపడాలి అంటే అది మన చేతుల్లో ఉంది కనుక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్ కి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాయకుడు మీరు ఏంటో మాకు తెలుసని లంచం లేని నాయకుడు అయిన మీ వెంటే మేమని సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం ఓటుల వేయడమే కాక పలువురి కి చెప్పి వేసేలా పని చేస్తే బాధ్యత తీసుకుంటామని ముక్తకంఠంతో చెప్పడం జరిగింది.

## పలు కీలకరంగాల్లో ఏపి ప్రభుత్వం ఎంఒయు

5వపేజీ తరువాయి

లక్షల కోట్లు,ఎబిసి లిమిటెడ్ ఎంఒయు రూ.1.20 లక్షల కోట్లు,రెన్యూ పవర్‌ఎంఒయు రూ.97,500 కోట్లు, ఇండోసాల్ ఎంఒయు రూ.76.033 కోట్లు, ఎసిఎంఇ ఎంఒయు రూ.68.976కోట్లు, టిఇపిఎస్‌ఒఎల్ రూ.65 వేలకోట్లు,జెఎస్‌డబ్ల్యుగ్రూప్ రూ.50.632కోట్లు, హంచ్‌వెంచర్స్ రూ.50 వేల కోట్లు, అవాదా గ్రూప్ రూ.50 వేల కోట్లు, గ్రీన్‌కో ఎంవొయు రూ.47.600 కోట్లు, ఓసిఐఓఆర్ ఎంవొయు రూ.40 వేల కోట్లు,హీరో ఫ్యూచర్‌ఎనర్జీస్ రూ.30వేలకోట్లు, వైజాగ్‌టెక్ పార్క్ రూ.21,844 కోట్లు, అదానీగ్రీన్ ఎనర్జీ రూ.21.820 కోట్లుఎకోరిన్‌ఎనర్జీ రూ.15,500 కోట్లుసెరంటికా ఎంవోయు రూ.12,500 కోట్లు,ఎన్‌హెచ్‌పిసి ఎంవొయు రూ.12 వేల కోట్లు,అరబిందోగ్రూప్ రూ.10,365 కోట్లు, 02పవర్ ఎంవొయు రూ.10 వేల కోట్లు, ఎజిపి సిటీగ్యాస్ రూ.10 వేల కోట్లు, జేసన్ ఇన్‌ఫ్రా ఎంవొయు రూ.10 వేలకోట్లు,ఆదిత్య బిర్లాగ్రూప్ రూ.9,300,షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ రూ.8,855 కోట్లు, శ్యామ్‌గ్రూప్‌రూ.8,500 కోట్లు,ఆస్త్రీగ్రీన్ ఎనర్జీ రూ.68,240 కోట్లు, జిందాల్ స్టీల్ రూ.7,500 కోట్లు, సెంబ్‌కార్ప్ ఎంఒయు రూ.7,500 కోట్లు, ఎఎంపి ఎనర్జీ ఎంఒయు రూ.5,800 కోట్లు,శ్రీసిమ్మెంట్స్ ఎంవొయురూ.5,500 కోట్లు,ఉత్కర్ష అల్యూమినియం రూ.4,500కోట్లు, ఐఒసిఎల్‌ఎంవొయు రూ.4,300 కోట్లు, వర్షిణి పవర్‌ఎంఒయు రూ.4,200కోట్లు, ఆశ్రయం ఇన్‌ఫ్రా ఎంవొయు రూ.3,500కోట్లు ,మై హోం ఎవొయు రూ.3,100 కోట్లు, వెనికా జల విద్యుత్ ఎంవొయురూ.3 వేలకోట్లు, డైకిన్ ఎంవొయు రూ.2,600కోట్లు,సన్నీ ఒపోటెక్ ఎంవొయురూ.2,500 కోట్లు, భూమి వరల్డ్ ఎంవొయు రూ.2,500 కోట్లు, అల్ట్రాటెక్ ఎంఒయు రూ.2,500కోట్లు ఎంవొయులు చేసింది.ఆంధ్రా పవర్ ఎంఒయు రూ.2 వేల కోట్లు, మాండాలిజ్ ఎంఒయు రూ,1,600కోట్లు, ఆంప్లస్ ఎనర్జీ రూ.1,500 కోట్లు, గ్రిడ్‌ఎడ్జ్ వర్కక ఎంఒయురూ.1,500 కోట్లు, టివిఎస్‌ఎంఒయు రూ.1,500 కోట్లు, హైజెన్‌కో ఎంవొయురూ.1500కోట్లు, ఒబెరాయ్‌గ్రూప్‌రూ.1,30కోట్లు,దేవభూమిరోప్‌వేస్ రూ.1,250కోట్లు, లారస్‌గ్రూప్ రూ.1,210కోట్లు, ఎలక్ట్రోస్టీల క్యాస్టింగ్స్ రరూ.1,113కోట్లు డక్కన్ ఫైన్ కెమికల్స్ రూ.1,100 కోట్లు, డక్కన్ ఫైన్‌కెమికల్స్ రూ.1,100కోట్లు దివీస్‌ఎంఒయురూ.1,100కోట్లు,డ్రీమ్‌వ్యాలీ గ్రూప్‌రూ.1,080, భ్రమరాంబ గ్రూప్ రూ.1,038కోట్లు, మంజీరా హోటల్స్ అండ్ రిసార్ట్స్ రూ.1000కోట్లు,ఏస్ అర్బన్ డెవలపర్స్ రూ.1000కోట్లు, ఎంటికెఆర్ కనస్ట్రక్షన్స్, రూ.1000 కోట్లు,సెల్‌కాన్ ఎంఒయు రూ.1000కోట్లు, తులిహోటల్‌స రూ.1000కోట్లు, విష్ణుకెమికల్స్ రూ.1000 కోట్లుగా ఎంఒయులు జరిగాయి.

## 6 లైన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు గడ్కరీ ఆమోదం

5వపేజీ తరువాయి

కొనియాడారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ చాలా కాలంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి 6 లైన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు సంబంధించి ఒక ముఖ్యమైన డిమాండ్ నా ముందు ఉంచారు. ఈ రహదారి 55 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఖర్చు రూ.6300 కోట్లు అంచనా, అని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేస్తున్నట్లు సభా సమక్షంలో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తన సహకారాన్ని అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఏపీలో పెట్టుబడులకు జీఐఎస్ గొప్ప వేదిక

5వపేజీ తరువాయి

పూర్తి విశ్వాసంతో చేస్తున్న ప్రయత్నాలు అలాగే ప్రజలు అందిస్తున్న సహకారం దేశవ్యాప్తంగా ప్రపంచ వ్యాప్త పెట్టుబడుదారులకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ వ్యాపారాలు ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించేందుకు ప్రేరేపిస్తాయని అన్నారు. అందరం కలిసి సమిష్టిగా అభివృద్ధి చెందుదాం అన్నదే జీఐఎస్ నినాదమని అన్నారు.

**జీఐఎస్‌కు తరలివస్తున్న పారిశ్రామిక దిగ్గజాలు**

విశాఖ జీఐఎస్‌కు పారిశ్రామిక దిగ్గజాలు తరలివస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ప్రత్యేక అతిధులుగా అండానీ, బిర్లా, ఆదానీ, బజాజ్, భజాంకా దాల్మియా, బంగర్ తదితరులు ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తున్నారని తెలిపారు. వాస్తవ పెట్టుబడులే లక్ష్యంగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం నాటికి రిజిస్ట్రేషన్ చేయించుకున్న చవారి సంఖ్య 12000 దాటిందని అ సంఖ్య మరింత పెరగనుందని అన్నారు.

**ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన విజయసాయిరెడ్డి:**

శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి గురువారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. ఈమేరకు విజయసాయిరెడ్డి ఆయన్ని విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## పెట్టుబడులకు కారణం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్

5వపేజీ తరువాయి

ప్రముఖులు రాష్ట్రంలో పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను గురించి ఎంత ఆజిటివ్ గా మాట్లాడారు. తెలుగు ప్రజలంతా చూశారని ఇంతకన్నా ఉదాహరణ ఏముంటుందని ప్రశ్నించారు. కరోనా సమయాన్ని కూడా తట్టుకొని నిర్ణీతసమయాన్ని ముందే ఏ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏ విధంగా చొరవ తీసుకుందో పారిశ్రామికవేత్తలు చెప్పిన మాటలు కూడా కళ్ళు ఉండి చూడలేని, నోరు ఉండి మాట్లాడలేని వారికి ఏం చెబుతామని మంత్రి అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని పారిశ్రామికవేత్తలు నము ్మతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని సహజ వనరులను వర్క్ ఫోర్స్‌ని చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు తరలి వచ్చారని ఆయన చెప్పారు. 14సెక్టర్లలో పెట్టుబడులు వస్తాయని ఆశించామని అవి 20 వరకు పెరగటం తమకు మరింత ఆనందంగా ఉందని అన్నారు. 13 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులలో కనీసం 90 శాతం గ్రౌండ్ అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఒక్కో పరిశ్రమకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి పెట్టుబడులు కార్యరూపం దాల్చిన చూడాలని సీఎం గట్టిగా చెప్పారని ఆయన అన్నారు. పెద్దఎత్తున పారి శ్రామిక సదస్సు విజయవంతంగా జరుగుతున్నా ...కొంతమంది దీనిపై విమర్శలు చేయడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీయడానికి అచ్చం నాయుడు ప్రయత్నిస్తున్నారని నేటి సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులను వారు ఎప్పుడైనా చూసారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు.

## దీర్ఘకాలిక భాగస్వామ్యానికి దాని ప్రాధాన్యత అన్వేషించాలి

5వపేజీ తరువాయి

అన్వేషించాలన్నారు. మేము జి.20 హోస్ట్ చేస్తున్నందువల్ల 2023 భారతదేశానికి ముఖ్యమైన సంవత్సరం. మోడీ నేతృత్వంలోనిభారతదేశం యొక్క జి20 నాయకత్వం మాకు నిర్ణయాత్మక క్షణం అవుతుందన్నారు. భారతదేధం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలో ఒకటి, విదేశీ ప్రత్యఒపెట్టుబడులకు కూడా ఎపిరాష్ట్రానికి అగ్రగామిగా ఉంది, సుదీర్ఘ తీరప్రాంతంతో సమృద్ధిగా సహజ వనరులను కలిగి ఉంది, ఎపిలో అభివృద్ధి చెందిన ఓడరేవులు, 6 విమానాశ్రాయలు, 3 పారిశ్రామిక కారిడార్లు, వ్యూహాత్మక ప్రదేశం, నైపుణ్యం కలిగిన యువత, విధానప్రేమ్‌వర్క్‌తో చురుకైన ప్రభుత్వంతో కూడిన బలమైన ఇన్‌ఫ్రా రాష్ట్రానికి సహాయం చేస్తున్నాయి. ఎపి హెచ్ఎ 11 శాతం కంటే ఎక్కువ సంవత్సరానికిఅత ృధిక జిఎస్‌డిపి వృద్ధిని సాధించిందన్నారు. ఎగుమతులుపెరిగాయి, ఎస్‌డిజి లక్ష్యాలతో నీతి అయోగ్ భారతదేశంలో మూడో స్థానంలో నిలిచింది.

**ఎపికి నాలుగ కీలక స్థంభాలు, గ్రీనికేషన్ డీకార్బనైజేషన్, పారిశ్రామిక, లాజిస్టిక్స్‌ఇన్‌ఫ్రా, -తూర్పు నుండి ఇంజా యొక్క పొడవైన తీరరేఖ గేట్‌వే, -డిజిటలైజేషన్, వ్యవస్థాపకత**

భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా ఎపికి అవకాశం ఉంది. మూడ పారిశ్రామిక కారిడార్లుఉన్న ఏకైక రాష్ట్రం ఇది. దేశీయంగా అంతర్జాతీయ ఆమోదాలకోసం వన్‌స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ 21 రోజుల్లో అనుమతులు వస్తాయి. వ్యవస్థాపకత ఇది అనుకూలమైన వాతావరనంతో ఉంటుంది. ఇఒడిబిలో రాష్ట్రం స్థిరంగా మొదటి స్థానంలో ఉంది. సర్వేలో 97.89 శాతం. విజయం అనుకూలత గురించి మాట్లాడుతుంది. సంపూర్ణ చట్టాలను రద్దుచేయడంతో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమ ప్రమేయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో 26 నైపుణ్య కళాశాలలను కలిగి ఉంది. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధిని నిర్ధారించడానికి నేను అభినందించాలనుకుంటున్నాను. పునరుద్ఘాటించాలనుకుంటున్నానన్నారు. ఎపిలోని వివిధ రంగాల సంభావ్యతను పాల్గొని, నిమగ్నమవ్వాలని, అన్వేసించాలని వ్యాపార నాయకులందరినీ మేము కోరుతున్నామన్నారు. మేము ఒక ఫోన్‌కాల్ దూరంలో ఉన్నామని, ఇది మా హామీ అని మేము మీకు హామీ ఇవ్వాలి .వైజాగ్ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ఉంటుందని, ఇది ఇఒడిబిలో మాకు సహాయపడుతుందని సిఎం జగన్మోహనరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపించాలి

నర్సీపట్నం మార్చి 3 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థిని కోరెడ్ల రమాప్రభకు తమ మద్దతు ఉంటుందని నర్సీపట్నం బహుజన ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బహుజనులైన దళిత, గిరిజన, వెనుకబడిన బీసీ కులాలు, మైనారిటీలకు చెందిన పట్టభద్రులు పీడిఎఫ్ అభ్యర్థిని కోరెడ్ల రమాప్రభకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి, అగ్రవర్ణాల పార్టీలకు బుద్ధి చెప్పి, బహుజనుల గొంతును వినిపింపజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షాన ప్రశ్నించే వ్యక్తినే పార్టీలకు అతీతంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి చిరంజీవి, కొల్లు గంగాధర్, సంజీవ్ వాడపల్లి పాల్గొన్నారు.

## గిరిజనుల చికిత్స కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు

నర్సీపట్నం మార్చి 3 ప్రభాతవార్త

నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ ఆఫీసులో శుక్రవారం ఆర్డిఓ హెచ్.వి జయరాం మూడు మండలాల హెల్త్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావికవతం, రోలుగుంట, నాతవరం మండలాల్లో కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల చికిత్స కోసం ఆరోగ్య శాఖ ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని వైద్య సిబ్బందిని గిరిజన ప్రాంతాలకు పంపించాలని సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్వో డా.వీరజ్యోతి పాల్గొన్నారు.

## పాడేరులో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ప్రచారం

పాడేరు, మార్చి3,ప్రభాతవార్త

టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుకు పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం పాడేరు మండల కేంద్రంలో పాఠశాల ఉపాధ్యాయులను, పట్టభద్రుల ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నిక వైసీపీకి గుణపాఠం కావాలని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ గెలుపు వైఎస్సార్సీపీకి గుణపాఠం కావాలన్నారు. ఈ ఎన్నికల్లో చిరంజీవి గెలుపు ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎస్.టి. సెల్ అధికార ప్రతినిధి కొట్టగుల్లి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## ఏపీ విశ్వసనీయతకు చిరునామా..

విశాఖపట్నం, మార్చి 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశ్వసనీయతకు చిరునామా అని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సు అద్భుతం అని అన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం ఈ విషయం తెలిపారు. 2014 విభజనతో సగం ముక్కగా మిగిలిన రాష్ట్రం జగన్ సారథ్యంలో సాధించిన అసాధారణ విజయం వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. శుక్రవారం జరిగిన సదస్సులో 11.5లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. నేడు శనివారం జరిగే సదస్సులో మరో లక్షన్నర కోట్లు పెట్టుబడులు వస్తాయని అన్నారు. వచ్చే ఐదేళ్లలో ఏ ఒక్కరూ ఉపాధి కోసం వెతుక్కునే అవసరం రాదని ఆయన అన్నారు.

**గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పర్యాటక వైభవం**

వివిధ రంగాలతో పాటు పర్యాటక రంగంలోనూ పెట్టుబడులు వెల్లువెత్తాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఒక్క పర్యాటక రంగంలోనే 21050.86 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆ రంగానికి చెందిన దిగ్గజ సంస్థలు ఒబెరాయ్, తాజ్, గ్యారీ సన్ గ్రూప్స్ ముందుకు వచ్చాయని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, వాటర్ స్పోర్ట్స్ వంటి 122 పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక దిగ్గజాలు సిద్ధపడినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడుల ద్వారా 39000 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరోక్షంగా వేల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు.

**చరిత్ర సృష్టించిన విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్**

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని విజయసాయి రెడ్డి అన్నారు. సమ్మిట్‌లో 25 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని, 46 మంది దౌత్యవేత్తలు పాల్గొన్నారని అన్నారు. అలాగే 30 మంది గ్లోబల్ బిజినెస్ లీడర్లు పాల్గొన్నారని అన్నారు. 15 ఫోకస్ సెక్టార్ సెస్సన్స్ నిర్వహించినట్లు తెలిపారు. పలువురు పారిశ్రామిక దిగ్గజాలు ఎంవోయూలపై సంతకాలు చేసినట్లు తెలిపారు. 14000 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. సమ్మిట్ మొదటి రోజే పెద్ద ఎత్తున విజయవంతమై చరిత్ర సృష్టించిందని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ ప్రచార హోరులో ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరస వెంకటలక్ష్మి
### గ్రామాలలో తిరుగుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు సహకరించాలని ప్రచారం

గూడెంకొత్తవీధి మార్చి 3 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో మొండిగడ్డ, జర్రెల, వంచుల, రింతాడ పంచాయతీలలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు జి.మాడుగుల జడ్పిటిసి మత్స్యరస వెంకటలక్ష్మి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార హోరులో పాల్గొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలంటే వైఎస్ఆర్సిపి పార్టీకి మాత్రమే సాధ్యమని అన్నారు. సీతంరాజు సుధాకర్‌ని గెలిపించి మరింత అభివృద్ధిని సాధించుకునేలాగా కృషి చేయాలని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలలో రాబోయే రాష్ట్ర ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గెలుపొందడం ఖాయ మని భీమా వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులు రాష్ట్రంలో తీసుకురావడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్టీ సెల్ మండల ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపిపి లు సప్ప గడ్డ ఆనంద్, లోత దేముడు, సర్పంచులు నాగరాజు, కసులమ్మ, మాజీ సర్పంచ్ అడపా విజయ కుమారి, ఎంపీటీసీలు క్రిష్ణమూర్తి, లోవ కుమారి, భీమరాజు, చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ క్రిష్ణరావు, వైసిపి నాయకులు జోగిరాజు, నర్సిమూర్తి, వి.రాజేష్, వలసయ్య, ఆర్.బాలకృష్ణ,పాల్గొన్నారు.

## భారతదేశ ఆర్థిక స్థితిగతులపై అవగాహన

భీమునిపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2023, భారతదేశ ఆర్థిక స్థితిగతులు అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యవక్తగా ప్రొఫెసర్ బి.రామకృష్ణరావు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రసంగిస్తూ బడ్జెట్‌లోని ముఖ్యమైన అంశాలైనటువంటి సమ్మిళిత వృద్ధి, అవస్థాపన పెట్టుబడులు, పర్యావరణ పరిరక్షణ, యువశక్తి వినియోగంపై విస్తృతంగా ప్రసంగించారు. కళాశాల యాక్టివిటీస్ డా.ఆర్.మంజుల, అర్థశాస్త్ర విభాగాధిపతి డా.ఎం.రమణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మహాగణపతి కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ఠ కార్యక్రమం

ఆనంతపురం మార్చి 4 ప్రభాతవార్త



చిట్టిల్ల అగ్రహారం గ్రామం, తాళ్లవలస పంచాయతీ, భీమునిపట్నం మండలం, కౌండిన్యస్ ఎలైట్ లేఅవుట్‌లో పెద్దిపాలెం పంతులు ఇంటి వద్ద అయలసోమయాజుల నరేష్‌శర్మ, శ్రీలక్ష్మి దంపతులచే నిర్మించి నటు వంటి శ్రీ మహాగణపతి అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, నవగ్రహ, శిఖర, ధ్వజస్తంభ, పంచరాత్ర ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7.28గం.కు సింహాచలం దేవ స్థానం ఆస్థాన పండితులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12గం.నుండి 3000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పద్మనాభం మండలంలో టిడిపి విస్తృత ప్రచారం

పద్మనాభం మార్చి 3 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి గెలుపుకు ప్రతి ఒక్క ఉద్యోగిని కలిసి ఓటు వేయాలని తెలుగుదేశం మండల పార్టీ విస్తృత ప్రచారం చేసింది ఈ పర్యటనలో మండల రెవెన్యూ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం పద్మనాభం పోలీస్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఆఫీస్ అగ్రికల్చర్ ఆఫీస్ ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ వెలుగు హౌసింగ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాటు మండలంలో ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ హైస్కూల్‌లకు వెళ్లి ప్రతి ఉపాధ్యాయులను కలిసి వేపాడ చిరంజీవిరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనుభవం ఉన్న వ్యక్తి సమస్యలను పరిష్కరించుటలో ముందంజలో ఉండే వ్యక్తి మన వేపాడ చిరంజీవిరావు తెలియపరిచారు. పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కే రమణ ఎక్స్ జెడ్పిటిసి కేదాము ఎక్స్ ఎంపీటీసీ ఆవాల గంగరాజు ఎక్స్ సర్పంచ్ పి అప్పలనాయుడు ఎక్స్ సర్పంచ్ ఈగల శ్రీరామమూర్తి పద్మనాభం ఎంపీటీసీ కె లక్ష్మి పెంట సర్పంచ్ బోధల పావని పద్మనాభం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కే ఎర్రి నాయుడు నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కే సుమంత్ నాయుడు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అవంతి ప్రచారం

భీమునిపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పలు విద్యాసంస్థలలో ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేట్‌లతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారం సమావేశం భీమిలి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రాడ్యుయేట్‌లతో అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి విశాఖ రాజధానిపై అందరి ప్రాముఖ్య అంశం, ఆత్మగౌరవం కనుక వెనుకబడిన ఉత్తరాంధ్ర బాగుపడాలి అంటే అది మన చేతుల్లో ఉందని కనుక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాయకుడు మీరు ఏంటో మాకు తెలుసని లంచం లేని నాయకుడు మీ వెంటే మేమని సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం ఓటు వేయడమే కాక పలువురికి చెప్పి వేసేలా పని చేసే బాధ్యత తీసుకుంటామని ముక్త కంఠంతో చెప్పారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

మాడుగుల మార్చి 3 ప్రభాతవార్త

ఈ నెల మూడో తేదీ నుంచి 31వ తేదీ వరకు మండ లంలోని అన్ని గ్రామాలలోని పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు తెలియ జేశారు. మండలంలోని కె.జె.పురం గ్రామంలో శుక్రవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని కె.జె.పురం, పొంగలిపాక గ్రామాలలోని 142 పశువులకు ఈ టీకాలు వేయడం జరిగిందని చెప్పారు. కాబట్టి రైతులందరూ తమ గ్రామాలలోని రైతు భరోసా కేంద్రంలో ఉండే పశు వైద్య సహాయకుని సంప్రదించి పశువులన్నిటికి టీకాలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వేరుశనగ పంటపై పొలంబడి

మాడుగుల మార్చి 3 ప్రభాతవార్త

చీడికాడ రైతుభరోసా కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వేరుశనగ పంటపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ పంటను తామర పురుగులు ఆశించడం గమనించారు. ఆకులు అడుగు భాగంలో రసం పీల్చడం వల్ల ఆకులు వంకర్లు తిరుగుతాయనీ నివారణకు ఇమిడాక్లోఫైడ్ ఒక లీటర్ నీటిలో మూడు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలి. లేదా మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలనీ అధికారులు తెలియజేశారు. వేరుశనగ పంటకి పూతకు ముందు జిప్సం ఎకరాకి 200 కేజీలువేయడం ద్వారా గింజలు నిండుగా తయారయ్యి, గింజలో నూనె శాతం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈఆర్ఏ శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.గణేష్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పోషకాహారాన్ని సద్వినియోగపరుచుకోండి



మాడుగుల మార్చి 3 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని ఎండిఓ బిఎస్ఎన్వి మీనా కుమారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహార లోపంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఆసుపత్రి పరిధిలో బాలింతలు చూలింతలు, ఐదేళ్లలోపు చిన్నారుల్లో పౌష్టికాహారం లోపించిందని గుర్తించి సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ఆశ అంగన్వాడి ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ కార్యదర్శులు వైద్యాధికారులు సిబ్బంది తదితరులు సమస్యలు పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో ఎవరు పౌష్టికాహార లోపంతో ఉన్నారో గుర్తించాలని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అలాంటి వారందరికీ విధిగా అందజేయాలని సూచించారు అవసరమైతే కింతలు పిహెచ్సి పరిధిలో బాలింతలు, చూలింతలు, చిన్న పిల్లలుపై సర్వే చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఏ ఒక్కరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్న ఫిర్యాదులు రాకూడదని ఆమె చెప్పారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న పైలా

మాడుగుల మార్చి 3 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గంలో గల వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు పైలా ప్రసాద్‌రావు సోదరుడు పైన నాయుడు పాల్గొన్నారు. మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారంలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైలాను ఆలయ కమిటీ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో భోగాది పార్వతమ్మ, పాసిలి నాగేష్, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పాసిలి రమణ, సయ్యపరెడ్డి శ్రీనివాసరావు, సలాపు ముత్యాలనాయుడు, మల్లేటి భీమేష్ అదర్రావు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే చీడికాడ మండలం చిట్టిపల్లి గ్రామంలో జరిగిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవంలో పైలా నాయుడు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సందర్భంగా ఎడ్ల పరుగు పందాలను ప్రారంభించి రూ.10 వేలు విరాళాన్ని అందజేశారు. గ్రామస్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ గొర్లె గణేష్, మాజీ సర్పంచ్ పాతాళం ఎర్నాయుడు, ఉపసర్పంచ్ గణేష్, పాతాళం సత్యారావు, విస్సారపు దుర్గారావు, పాతాళం మహేష్, పుట్టా మరిడియ్య, శిరసపల్లి చిన్నారావు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పింఛను అందజేసిన వాసవి



చోడవరం మార్చి 3 ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట గ్రామపంచాయతీకి చెందిన వాలంటీర్ గాడి వాసవి ఒక లబ్ధిదారునికి విశాఖపట్నం కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో పించను అందజేసి తన ఔన్నత్యాన్ని చాటుకుంది. పింఛన్ లబ్ధిదారుడు ములంపాక అప్పారావు వారం రోజులు నుంచి విశాఖ డెయిరీ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. ఇది గమనించిన వాలంటీర్ వాసవి విశాఖపట్నంలో వున్న కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందించారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయితీ సెక్రెటరీ ఏ.నాగేశ్వరావు, విద్యా సంక్షేమ కార్యదర్శి, ఆర్.పవన్‌కుమార్, తోటి వాలంటీర్లు ఆమెను అభినందించారు.

## బిందు సేద్యంపై రైతులకు అవగాహన

మాడుగుల, మార్చి 3 ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం కొమ్మలపూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ గేదల వెంకయ్యమ్మ విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం ఉద్యానవన శాఖ అధికారులు, తుంపర్ల బిందు సేద్యం పట్ల రైతులతో ముఖాముఖిగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయం పట్ల ఆసక్తి ఉన్న రైతులకు సబ్సిడీతో కూడుకున్నటువంటి డ్రిప్ ఇరిగేషన్ సామాగ్రిని ప్రభుత్వం అందిస్తున్నందున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రిప్ పద్ధతి పాటించడం వల్ల సమయం పని, నీరు ఆదా అవడమే కాకుండా డ్రిప్ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క మొక్కకు నీరు అందడం వలన దిగుబడులు ఎక్కువగా వస్తాయని తద్వారా రైతు ఆర్థికంగా నిలతొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ, జామ, బొప్పాయి, పామాయిల్, కొబ్బరి, తదితర పంటలు వేసుకుంటూ, అంతర్ పంటగా ఉల్లి, మిరప, అరటి, టమోటా లాంటి పంటలు కూడా వేసుకొని ఎక్కువ ఆదాయం పొందచ్చని తెలిపారు.

## పనితీరు మరింత మెరుగుపరచుకోండి

### సీతంరాజు గెలుపే ధ్యేయంగా పని చేయండి : కార్యకర్తలకు ధర్మశ్రీ హితవు

చోడవరం మార్చి 3 ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గంలో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా తమ పనితీరును మెరుగు పరుచుకొని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించడం ధ్యేయంగా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ పార్టీ శ్రేణులకు హితవు పలికారు. శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగు మండలాల్లో గల ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు, మండల కన్వీనర్లు బూత్ కన్వీనర్లు, ఎమ్మెల్యే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు అందరూ సమిష్టి కృషి చేసి ప్రతి గ్రామంలోనూ ప్రతి వార్డులను ఎమ్మెల్సీ పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి సుధాకర్ విజయానికి సహకరించాలని కోరాలన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్ధిని గెలిపించి ఉత్తరాంధ్ర నుంచి ముఖ్యమంత్రిగా సితంరాజుని బహుమతిగా అందజేయాలని కాబట్టి పార్టీ శ్రేణులంత పనితీరును మరింత మెరుగుపరుచుకుని సత్ఫలితాలు సాధించాలని కోరారు.


## నేడు చిన్నముషిడివాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిఎం పాలెం, మార్చి 3 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 4మార్చి శనివారం చిన్నముషిడివాడ రిజిస్టర్ ఆఫీస్ ఏరియా ఎస్సీ, బీసీ కాలనీ ఏరియాలో ఎల్‌టి లైన్స్ మరమ్మత్తుల నిర్వహణను చేపట్టాలని ప్రతిపాదించబడింది. కావున పై ప్రాంతాలకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుంది. సుజాతా నగర్ ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ బొకం రవి తెలిపారు.

## పివిఎన్ మాధవ్ గెలుపు కోసం బీజేపీ ప్రచారం

జి.మాడుగుల, మార్చి 3 ప్రభాతవార్త



బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ గెలుపు కోసం జిమాడుగుల మండలంలో ప్రచారం చేస్తున్న బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురస ఉమామహేశ్వరరావు బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు మండల అధ్యక్షులు సలువు సతీష్ పడాల్ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ పాత్రుడు గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లకే బాలయ్య దొర కొండబాబు బాలకృష్ణ నాయకులు పాల్గొని పట్టభద్రుల ఓటర్లను కలిసి మాధవ్ గెలుపు కోసం సహకరించాలని ప్రచారం చేశారు.

## మాస్టర్‌ని గెలిపించుకుందాం

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయులతో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

జి.మాడుగుల, మార్చి 3 ప్రభాతవార్త

బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావంతుడు, ఆర్థికవేత్త తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మాస్టర్‌ని టీచర్స్ అంతా గెలిపించుకుందామని పాడేరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం జి.మాడుగుల మండలం బంధవీధి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, ఎపిఆర్ జేసీ పాఠశాల, కళాశాల, సిహెచ్ స్కూల్, మినీ గురుకులం, కస్తూర్బా విద్యాలయం, సుర్మాతి, బోయితిలి ప్రభుత్వ పాఠశాలతో మండల కేంద్రంలో ఉన్న వివిధ పాఠశాల 650 మంది ఉపాధ్యాయులతో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వారందరినీ వ్యక్తిగతంగా పలకరిస్తూ చిరంజీవి మాస్టర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ రాక్షస పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్ సొమ్మును కూడా ప్రభుత్వం తన అవసరాలకు ఉపయోగించుకోవడం అన్యాయమన్నారు.

## మండలంలో ముమ్మరంగా కొన సాగుతున్న పట్టభద్రుల ఎన్నికల ప్రచారం



ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మానవతావాది సీతం రాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా అరుకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాల మేరకు ముంచింగిపుట్టు మండలంలో సచివాలయాలు, పాఠశాలలు, గ్రామాలలో యువతకు, ముంచంగిపుట్ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున ఆధ్వర్యంలో సుజనకోట గ్రామ సచివాలయం, పాఠశాల, కరీముక్కిపుట్టు గ్రామ సచివాలయం పాఠశాల, జర్జుల గ్రామ సచివాలయం, పాఠశాల, కులబీరు పాఠశాలలో సచివాలయ సిబ్బందికి, ఉపాధ్యాయ మిత్రులకు, నిరుద్యోగ యువతకు సీతంరాజు సుధాకర్ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ సమాజంపై విస్తృతమైన అవగాహన కలిగిన వ్యక్తి చిన్నతనం నుండి అన్ని వర్గాలను కలుపుకుంటూ సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, సూపర్ సర్పంచ్ పద్మా రెడ్డి, అర్జున్ మార్కెటింగ్ డైరెక్టర్ కొండల రావు, పార్టీ నాయకులు జయదేవ్ గ్రామ సచివాలయం కన్వీనర్స్ రాంప్రసాద్ ప్రసాద్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముంచింగిపుట్టు మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగిపులిరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావును గెలిపించాలి

ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల పరిధిలో ఏనుగు రాయి, వనభాసింగి పంచాయితీ పరిధిలో గ్రామాలలో, స్కూల్‌లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును ఎమ్మెల్సీగా గెలిపించాలని అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాలతో పలు పాఠశాలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ప్రచారం చేశారు. ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, గడ్డంగి రమూర్తి, వనభసింగి సర్పంచ్ లక్ష్మణ్, మజ్జి చినబాబు ఓటర్లను అభ్యర్థిస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారని వేపాడ చిరంజీవిరావును మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి కనీసం పట్టించుకునే స్థితిలో లేదనీ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి అమలు చేయాలని దుస్తితి నెలకొందని పట్టభద్రులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును అండగా ఉండండి అందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ఓటు వేసి గెలిపించండి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను భద్రత కల్పిస్తామని ప్రతి ఒక్క పట్టభద్రుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవిరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వేపాడను గెలిపించాలి : మాజీ మంత్రి కిడారి



ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం సుజానకోట, ఏనుగురాయి, పెదగూడ, వానభసింగి పంచాయితీలు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాలతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని ముంచంగిపుట్టు మండలం క్లస్టర్ 2 పరిధిలో 76 మంది గ్రాడ్యుయేట్ ఓటర్‌లని కలిసి తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలనకు నిరుద్యోగులకు మోసపూరిత హామీలతో ఒక్క హామీ కూడా నెరవేర్చని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ఇది ఒక పునాది కావాలని గ్రాడ్యుయేట్ ఓటర్స్‌కు తెలియజేసి ఓటు అడిగిన మండల నాయకులు మజ్జి చిన్నిబాబు, మండి ప్రభాకర్, గడుతుల మురళి, కూడా మన్మధరావు, మఠం ప్రసాద్ పడాల్ ఆధ్వర్యంలో కోరారు.

## జోలాపూట్టు పంచాయితీలో ఉత్తరాంధ్రలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలో గల జోలపుట్టు పంచాయితీలో స్థానిక జోలపుట్టు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉద్యోగ మిత్రులకు జోల పుట్ స్థానిక సర్పంచ్ దొర నీలకంఠం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యోగ మిత్రులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బందితో మాట్లాడుతూ వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ సుధాకర్ ఓటును మొదటి ప్రాధాన్యతగా(1) ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్యోగస్తులకు, నిరుద్యోగ యువతకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని జగనన్న పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నించే వ్యక్తి సీతంరాజు సుధాకర్‌కి తెలిపారు. స్థానిక సర్పంచ్ నీలకంఠం, స్థానిక సూపర్ ఎంపిటిసి భగత్రం సీనియర్ నాయకులు జగబంధు, మాకవరం సర్పంచ్ గంగాధర్ స్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు, మణి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, పుణ్యవతి, సాధన, దాశరధి, గృహసారథులు, ఉపాధ్యాయ మిత్రులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవి రావుని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపిద్దాం

ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట కిలగాడ సుజనకోట పంచాయితీలో తెగులు దేశం పార్టీ ప్రచారం నిర్వహించింది. ఉత్తరంధ్ర పట్టభధ్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల, గిరిజన ప్రాంత సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు శాసన మండలిలో మన వాణి వినిపిస్తారని కావున మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ విజ్ఞప్తి చేసింది. అరకు పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరీ శాస్త్రిబాబు నీలకంఠం పాత్రో చిరంజీవి రామదాసు సుబ్రహ్మణ్యం మురళి పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలి

ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయితీ పొర్లు గ్రామం, కొరపల్లి పంచాయితీ కొరపల్లి రుడిబాయాలు అరగడపల్లి తగ్గిమెట్ట కిటుములు, లువ్వాసింగి పంచాయితీలో లువ్వాసింగి వంచేబు తియ్యగుండం గ్రామాలకు జి.మాడుగుల మండల వైసీపీ మండల అధ్యక్షులు నూర్మనీ మత్యకొండంనాయుడు సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు సురభంగి రామకృష్ణ లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర సింగర్భ సూపర్ సర్పంచ్ మసాడి గంగరాజు సింగర్భ సచివాలయం కన్వీనర్ వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో విస్తృత ప్రసారం చేసి వైఎస్ఆర్సిపి బలపరిసిన అభ్యర్థిని గెలిపించాలని జగనన్నకు మద్దతునివ్వాలని ప్రసారం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి ఓటు ప్రాధాన్యత 1లో వేసి గెలిపించాలని జగనన్న పాలనకు మద్దతుగా నిలవాలని జి.మాడుగుల మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతమరాజు సుధాకర్‌కు ఓటు వెయ్యండి

### జడ్‌పిటిసి బాలయ్య అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి సుధాకర్



చింతపల్లి మార్చి 3ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అదేశాల మేరకు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, అరుకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్‌లు కలసి లంబసింగి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటును వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ మేరకు మండలంలోని పలువురు పట్టభద్రుల ఇళ్లకు వెళ్ళి వారిని స్వయంగా కలుసుకుని సీతంరాజు సుధాకర్‌కి 1 గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు, రఘునాధ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు

చింతపల్లి మార్చి 3 ప్రభాతవార్త

చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో కొంటా దేవి, నాగబాబు దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్లీ ఆక్వా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ శతక బుల్లిబాబు ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు గిరిజన ప్రాంత ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలైన మైదాన పట్టణాల నుంచి త్రాగునీరు మినరల్ వాటర్ బాటిల్స్ ప్యాకెట్లను, టిన్లు రూపంలో మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసుకునే వారన్నారు. ప్రస్తుతం ఆదివాసీ ప్రాంతాలలో కూడా ఇలాంటి మినరల్ వాటర్ ప్లాంట్లను స్థాపించి మైదాన ప్రాంతాలవలె కాకుండా చౌకగా అందరికి చేరువ చేయాలన్నారు. వ్యాపారాలను నిర్వహించుకునేందుకు ప్రభుత్వంతోపాటు ట్రైకార్ సంస్థ తరపున తగిన ఋణసదుపాయాలు అందే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసీ వర్తకులు కూడా మైదాన ప్రాంత వాసులు వలె అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అన్నవరం సర్పంచ్ సన్యాసిరావు, లోతు గెడ్డ సర్పంచ్ సునీల్ కుమార్, మాజీ సర్పంచ్ చిన్నబ్బాయి, మాజీ ఎంపీటీసీ కృష్ణ, అన్నవరం గ్రామ వైసిపి సీనియర్ నాయకులు కిల్లో ఆనంద్, పాడేరు మండల మాజీ అధ్యక్షులు కూడా సింహాచలం పాల్గొన్నారు.

## మెస్ చార్జీలు పెంచాలి

చింతపల్లి మార్చి 3 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మెస్ చార్జీలు రూ.3 వేలు పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి.జీవన్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న పోరాటం వలనే ప్రభుత్వం మెస్‌చార్జీలను పెంచామని అయితే నామ మాత్రంగా పెంచడం వలన విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలన్నారు. డిగ్రీ పరీక్ష ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు కె.కార్తీక్, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

### మండల విద్యాశాఖ అధికారి బివివి వరప్రసాద్

చింతపల్లి మార్చి 3ప్రభాతవార్త

మండలంలోని వంగసార ప్రభుత్వ ప్రాథమిక బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి పనసల బాల వీర వెంకట వరప్రసాద్ అన్నారు. ఈ ల్యాబ్‌లో విద్యార్థులకు ప్రపంచంలో సాంకేతికపరంగా ఏర్పడే కొత్త వాటి ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. ఈ ల్యాబ్ కేంద్ర ప్రభుత్వం 12లక్షల నిధులు కేటాయించిందని విద్యార్థినిలు సైన్స్, జంతు శాస్త్రాలపై అవగాహన కల్పించుకోవడానికి దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ హయాంలో నెలకు నాలుగు సార్లు అటల్ టింకరింగ్ ల్యాబ్‌పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు గేమ్మెలి లక్ష్మి, పండ ఇందిరా, తగ్గి త్రిమూర్తులు, రాజులమ్మ, విద్యాకమిటీ చైర్మన్ పాంగి సన్యాసిరావు పాల్గొన్నారు.

## పోతవరం పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

దేవీపట్నం, మార్చి3 ప్రభాతవార్త



మండల ప్రజా పరిషత్ పాఠశాల పోతవరం, ఏయుపిఎస్ పోతవరం పాఠశాలలను ఎంఈఓ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు ఫేషియల్ యాప్ నందు హాజరు నమోదు చేయవలెనని సూచించారు. విద్యార్థుల హాజరు ప్రతిరోజు ఆన్‌లైన్లో నమోదు చేయవలెనని తెలిపారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్ డైరీలు పరిశీలించారు. ఉపాధ్యాయులందరూ సక్రమంగా లెసన్ ప్లాన్సు డైరీలు రాయిచున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను వర్క్‌బుక్స్‌ను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసనాస్థాయి పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వవలెనని ప్రధానోపాధ్యాయులని సూచించారు. క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయవలెనని సూచించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.

ప్రజల గొంతు వినిపించడానికి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావును గెలిపించండి

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు



అరకులోయ మార్చి 3, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం అరకులోయ మండల కేంద్రంలో శుక్రవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి చిరంజీవి కావున గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా పలు పాఠశాల, కళాశాలలు, పట్టభద్రుల ఓటర్లను మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, టీడీపీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించడానికి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావును అత్యధిక మెజారిటీతో గెలించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం చిరంజీవిరావుకు ఉందని, గిరిజన ప్రాంతంలో సమస్యలు కళ్ళారా చూశారని, గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలు ను పైకి వినిపించడానికి ప్రతి ఒక్కరూ ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ గ్రామాలలో ఓటుపై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా ఆరు మండలాల ఓటర్స్‌ను ఏకం చేయాలని గ్రామస్థాయిలో ఉన్న పట్టభద్రులను గుర్తించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి అత్యదిక మెజారిటీతో విజయం సాధించే విధంగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు కు గిరిజన ప్రాంతంలో ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటర్ 13న ఓట్లు వేసి వేపాడ చిరంజీవి రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పట్టభద్రులను కోరారు. మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, రాష్ట్ర తెలుగు యువత నాయకుడు కిలో శ్యామ్, మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన్న, పార్టీ అరకు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ మహిళ అధ్యక్షురాలు బొరిబొరి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మి, కుమారి, నీరజ, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నాయిక్ రమేష్, టీడిపి సీనియర్ నాయకులు పాడి చందు, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి ఎల్‌బి కళావతి, టీడీపి, టీడిపి మహిళ నాయకులు ఆర్తి, నూకరత్నం, చిన్ని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 14వ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో ముగ్గురు విద్యార్థినులు

అరకులోయ, మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్-1,2 వాలంటీర్లు నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో రాజస్థాన్ జైపూర్‌లో జరిగిన 14వ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో ముగ్గురు విద్యార్థినులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొవడం అభినందనీయమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న 475 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం

యలమంచిలి, మార్చి 3 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శుక్రవారం సీతా తులసి థియేటర్ మెయిన్ రోడ్డు రోడ్డు వద్ద అక్రమంగా 475 కేజీల బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలియజేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు సమక్షంలో ఎంఎల్ఎస్ పాయింట్‌కి తరలించినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ తెలిపారు.

## దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారపోస్తున్న కేంద్ర ప్రభుత్వం

### పోలవరం నిర్వాసితుల సమస్యలపై వచ్చే నెలలో సిపిఐ పాదయాత్రలు :సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ



కూనవరం, మార్చి 3, ప్రభాతవార్త

దేశ సంపదను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి సత్యనారాయణ మూర్తి విమర్శించారు. కూనవరంలో శుక్రవారం విలీన మండలాల డివిజన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన ప్రసంగించారు. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు ఆదాని అంటే ఎవరో తెలియని పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఏకంగా ప్రపంచ కుబేరుల్లో రెండవ స్థానానికి చేరుకున్నారని అంటూ దేశ సంపద కార్పొరేట్ కంపెనీలకు ఏ విధంగా కట్టబెడుతుందో అర్థమవుతుందని విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజలు కట్టిన టాక్స్‌ల సొమ్ముతో ఆదానికి, అంబానీలకు లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు ఇచ్చి ఆపై రుణమాఫీలు చేసి పేదవారిని మరింత పేదలుగా తయారు చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. కార్పొరేట్ కంపెనీలు రాజకీయ పార్టీలకు విరాళాలు విరివిగా ఇవ్వచునన్న ప్రత్యేక చట్టాన్ని చేసిన ఘనత బిజెపి పార్టీ దేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను కట్టబెట్టి ఈ చట్టం ద్వారా తిరిగి పార్టీ అభివృద్ధికి, రాజకీయ అవసరాలను విరాళంగా తీసుకొని దేశ భవిష్యత్తును భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలవరం నిర్వాసితులకు పునరావాస కాలనీలు నిర్మించడంలో, పరిహారం ఇవ్వడంలో వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనితీరు అధ్వానంగా ఉందని విమర్శించారు. తక్షణమే నిర్వాసితులకు న్యాయం జరిగేలా, డిమాండ్ చేస్తూ సిపిఐ వచ్చే నెలలో పాదయాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు. డివిజన్ కార్యదర్శి ఎండి ప్రసాద్, మండల కార్యదర్శి గుజ్జ మోహన్‌రావు, సీనియర్ నాయకులు సూర్యచంద్రరావు, రైతు సంఘం నాయకులు లంబు శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు కందుకూరి స్వర్ణ, కుసుమ, ఎటపాక, విఆర్ పురం, చింతూరు మండల సిపిఐ నాయకులు పలివెల రాజా, బలుసు పాపారావు, రంజాన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 4న నర్సీపట్నం శ్రీవిద్య కళాశాలలో జాబ్‌మేళా

నర్సీపట్నం మార్చి 3 ప్రభాతవార్త



విశాఖపట్నం, హైదరాబాద్‌కు చెందిన అరోబిందో ఫార్మా, హెటిరో డ్రగ్స్ కంపెనీలలో ఉద్యోగాల కొరకు నర్సీపట్నం శ్రీవిద్య జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ గాడి సత్యవతి తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి కళాశాల ఆవరణలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఈ ఇంటర్వ్యూలలో సెలక్టు అయిన అభ్యర్థులకు కనీస వేతనం రూ.15 వేల నుంచి రూ.20 వేలు వరకు కల్పిస్తూ ముందుగా సెలక్టు అయిన అభ్యర్లుకు కంపెనీ నియమ నిబంధనలకు అనుగుణంగా అనకాపల్లిలో గల స్కిల్ సెంటర్ నందు 45 రోజుల పాటు ఫార్మారంగంలో ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణాంతరం పైన తెలిపిన కంపెనీ యూనిట్స్ నందు ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు బిఎస్సీ కెమిస్ట్రీ పాస్ లేదా ఫెయిల్ ఇంటర్ ఆల్ ట్రేడ్స్, ఐటిఐ ఫిట్టర్, డిప్లమాలో మెకానికల్ ఎలక్ట్రికల్, కనీస అర్హత 27 సంవత్సరాలకు మించకుండా పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, కులధృవీకరణ పత్రాలు ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ తీసుకొనిరావాలన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 04 మార్చి 2023

# బాబా 64వ గంధ మహోత్సవాల్లో గురాన అయ్యులు



**విజయనగరం, మార్చి03 (ప్రభాత వార్త) :**
ప్రపంచ ఆధ్యాత్మిక సామ్రాజ్యానికి రాజ మహర్షి, సూఫీ చక్రవర్తి హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా ఔలియా (ర.అ.) వారి 64వ మహా సూఫీ గంధ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో సామాజిక సేవకుడు, జిల్లా జనసేన నాయకుడు గురాన అయ్యులు ఖాదర్ బాబా దర్గా, దర్బార్‌ను సందర్శించారు. సూఫీ మహనీయులైన హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి కుమారులైన.. గుంటూరు జిల్లా చీమలపాడు దర్గా, దర్బార్ పీఠాధిపతి ముహమ్మద్ క్వాజా మోహియునుద్దీన్, విజయనగరం ఖాదర్ బాబా దర్గా, దర్బార్ ధర్మకర్త డా. ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) సూఫీ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఖాదర్ బాబా దర్శనం, ప్రత్యేక ప్రార్థనలు అనంతరం అయ్యులు లంగర్ ఖానాలో అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు హుస్సేన్‌ఖాన్, రాజేష్, పవన్‌కుమార్, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ఎంఎల్‌సిలతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**– ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు – గుషిణి, అలుగోలు గ్రామాల్లో చురుగ్గా ప్రచారం**



**నెల్లిమర్ల, మార్చి 3 ప్రభాతవార్త :**
వైసిపి ఎంఎల్‌సిలతోనే నిరు ద్యోగులు, పట్టభద్రులు సమస్యల పరిష్కారం అవుతాయని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల వైసిపి అభ్యర్థి సీతం సుధాకర్‌కు మద్దతుగా మండలంలోని అలుగోలు, గుషిణి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ఆయా గ్రామాల్లోని పట్టభద్రులను కలుసుకుని సీతంరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు. వైసిపి ఎంఎల్‌సిలను గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఒక లక్ష 60 వేల వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగనియామకాలను చేపట్టడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, పార్టీ నాయకులు జమ్ము సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు. నెల్లిమర్లలో జరిగిన ప్రచార కార్యక్రమంలో నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు, సచివాలయాల కన్వీనర్ మజ్జి గనేష్, పార్టీ నాయకులు బంగారు శంకరరావు, పైల మురళీ, జరజాపుపేటలో జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తదితరులు పాల్గొన్నారు.

# సీతం రాజు సుధాకర్‌కు అఖండ విజయం చేకూర్చాలి

**– పట్టభద్రులను కోరిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి**



**విజయనగరం, మార్చి03 (ప్రభాత వార్త) :**
ఈనెల 13వ తేదీన జరుగునున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని పట్టభద్రులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. శుక్రవారం నగరంలోని 43వ డివిజన్ ఉడా కాలనీ పరిధిలో పట్టభద్రులను కలిసి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకత, వైసీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జ్‌లు కోలగట్ల తమ్మన్న శెట్టి, డా.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించడం ఎంతో అవసరమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి వైసీపీ చేస్తున్న కృషి గమనించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు ఆకర్షితులుగా ఉన్నారని, ఈ సందర్భంలో పట్టభద్రులు కూడా మద్దతుగా నిలిచి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వారధిగా నిలిచారన్నారు. పార్కుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, ఇంటింటికి కులాయి కనెక్షన్లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాసరి సత్యవతి, డివిజన్ ఇన్‌ఛార్జ్ వంతరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులు, అభివృద్ధి అంటేనే గుర్తొచ్చేది టీడీపీ

**– జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున**



**విజయనగరం, మార్చి03 (ప్రభాత వార్త) :**
పెట్టుబడులు, అభివృద్ధి అంటేనే గుర్తొచ్చేది తెలుగుదేశం పార్టీ అని జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం అశోక్ బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పెట్టుబడులను ఆకర్షించి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించి ఉమ్మడి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపింది చంద్రబాబేనని కొనియాడారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావాలని, యువత ఉద్యోగాలు పొందాలని, రాష్ట్రం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అయితే నాలుగు సంవత్సరాల నుండి ఒక రూపాయి కూడా పెట్టుబడులు తీసుకురాని ఈ ప్రభుత్వం ఇప్పుడు 'గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్' పేరుతో హడావిడి చేసినంత మాత్రాన సాధించేది ఏమిటని ఏద్దేవా చేశారు. మీరు కొత్తగా తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు తెచ్చిన ప్రతి కంపెనీని తరిమేశారన్నారు. పెట్టుబడిదారులకు కావాల్సిన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిసినెస్'లో మన రాష్ట్రం దారుణంగా వెనుకబడి ఉందన్నది జగమెరిగిన సత్యమన్నారు. దీనివలనే అందరూ పక్క రాష్ట్రాలకు పారిపోతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్తుపై ఆశాజనకంగా ఎలా ఉండగలమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, బొద్దుల నర్సింగరావు, ఆల్తి బంగారు బాబు, గంటా పోలినాయుడు, రాష్ట్ర తూర్పుకాపు కన్వీనర్ కంది మురళీ నాయుడు, పార్టీ నాయకులు కర్రోతు నర్సింగరావు, కనకల మురళీమోహన్, కోండ్రు శ్రీను, పొగిరి పైడిరాజు, ముల్లు రమణ, రెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి : సిఐటియు



**పాచిపెంట, మార్చి 3 ప్రభాతవార్త :**
కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను గ్యాస్ ధరలను తగ్గించాలని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వర రావు డిమాండ్ చేశారు. పాచిపెంట మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు చింత పోలిరాజు మాట్లాడుతూ దేశ సంపద అయిన రైల్వే, కోర్టు అడవులు గ్యాస్ అన్ని వ్యవస్థలను ఆదానికి, కట్టబెడుతూ, ప్రజలపై భారాల మోపుతున్న మోడీ విధానాలను ఎండగట్టాలని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు ప్రయోజనాల కోసం దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్ తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మూలిగే నక్కపైన తాటికాయ పడినట్టు చందంగా ధరలు పెరగడం వలన సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితిని ఏర్పడిందని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లు కంపెనీలకు ఆదానీలకు, భజన చేయడం మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా కేంద్రంపైన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క మాట కూడా అనటం లేదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గ్యాస్ ధరలు తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు అంపోలు నారాయణరావు ఆటో కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసరావు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు మెరుగుకి వర్క్‌షాపులు దోహదం



**గరివిడి, మార్చి 3 ప్రభాతవార్త :**
వృత్తి నైపుణ్యతతోనే ఉద్యోగవకాశాలు మెరుగుపడతాయని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్ అన్నారు. వృత్తి విద్యాకోర్సుల్లో విద్యార్థులు నైపుణ్యత పెంపొందించుకోవాలని ఆయన కోరారు. రెండు రోజులు పాటు స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎల్ఇడి టి.వి తయారీ, రూపకల్పనకు సంబంధించి వర్క్‌షాపు జరిగింది. విజయనగరానికి చెందిన క్వాలిటీ ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధి జి.మహేష్, పర్సన్ ఇన్‌చార్జిగా వ్యవహరించిన వర్క్‌షాపులో ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ ఉపన్యసించారు. అధునాతన టెక్నాలజీతో టెలివిజన్ రంగంలో జరిగిన మార్పులను, వాటి తయారీలో ఉపయోగించే పరికరాలు, వాటి ఉపయోగాలు, తయారీ విధానంపై పలు అంశాలు వివరించారు. ఉద్యోగాలు పొందేందుకు వర్క్‌షాప్‌లు ఎంతగానో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి విద్యతోపాటు విభిన్న రంగాల్లో, విభిన్న అంశాలె అవగతం చేసుకునే దృక్పథాన్ని అవరుచుకోవాలని ఆయన కోరారు. ఎల్ఈడి టీవీల్లో సాధారణ లోపాలు, లోపాలు సరిదిద్దే అంశాలు తదితర సాంకేతిక వివరాలు రెండురోజుల పాటు, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనీల్‌కుమార్, ఈసిఈ విభాగాధిపతి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రమాద బీమా అందించిన డిసిసిబి సిఇఓ



**గుర్ల, మార్చి 3 ప్రభాతవార్త :**
డిసిసి ద్వార ప్రమాద బీమాను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి సిఇఓ కెంబూరి జనార్ధన పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు భీమా చెక్కను తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. రైతు జమ్ము సీతంనాయుడు గతంలో రైలు ప్రమాదానికి గురై మరణించాడు. జమ్ము సొసైటీలో రుణం పొందినప్పుడు ప్రమాద బీమా చేయించుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో బాధితుడు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద బీమాకు అర్హుడు కావడంతో బాధితుడు కుమారుడుకు జమ్ము రాజేష్‌కు లక్ష రూపాయలు ప్రమాద బీమా చెక్కును సిఇఓ జనార్ధన, జమ్ము పేట సొసైటీ అధ్యక్షులు కురుమునెల్లి శ్రీను చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద బీమా చేయించడం ద్వారా నిరుపేద కురుంభాలు రోడ్డున పడకుండా ఉంటాయని తెలియజేశారు. రుణ సదుపాయం పొందిన ప్రతీ రైతు తప్పకుండా భీమాను చేయించుకోవాలని సూచించారు.

# నవధాన్యాల సాగు.. నేలతల్లి బాగు..



**వేపాడ, మార్చి 3 ప్రభాతవార్త :**
రైతులందరూ నవధాన్యాల పంటలను సాగు చేసినట్లయితే నేల సారవంతం అవుతుందని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు సూచించారు. శుక్రవారం చినగుడిపాల గ్రామంలోని రైతులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సన్యాసమ్మ మాట్లాడుతూ వరి పంట వేసే ముందు జూన్, జూలై నెలలో నేలలో సేంద్రీయ కర్బణం, ఇతర పోషకాలను అభివృద్ధి చేయడానికి నవధాన్యాల సాగులో, పచ్చిరొట్ట విత్తనాలు, పప్పు, నూనె జాతికి చెందిన విత్తనాలు, చిరు ధాన్యాలు, సుగంధ ద్రవ్య విత్తనాలు, ఈ ఐదు జాతులకు చెందినవి 10 కేజీలు నుండి 13 కేజీల విత్తనాలను సమకూర్చుకుని ఒక ఎకరా పొలంలో వేసుకుంటే 8 నుండి 10 టన్నుల పచ్చరొట్ట ను నేలలో కలియ దున్నడం వలన అది కుళ్ళి సేంద్రియ ఎరువుగా మారి ప్రధాన పంటకు ఎరువుగా పనిచేస్తుందని సూచించారు. దీంతో రైతులకు రసాయనక ఎరువులు ఖర్చు కలుపు నివారణ ఖర్చు తగ్గడమే కాకుండా నాణ్యమైన పంట లభిస్తుందని తెలిపారు నవధాన్యాల పంటల సాగువలన నేలలో జీవన వైవిధ్యం నీటి నిలవ సామర్థ్యం పెరుగుతుందన్నారు. అలాగే నేల గుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయని, పశువులకు పచ్చి గడ్డి మేతగా ఉపయోగపడి పాల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరావు, రామస్వామి నాయుడు ,రమణమ్మ రైతు భరోసా కేంద్రం విఏఏ, ఎం.ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డిపోలను తనిఖీలు చేసిన విజిలెన్స్ అధికారులు



**శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త :**
ఎస్.కోటలోని మూడు రేషన్ డిపోలను శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ సీఐ సింహాచలం ఆధ్వర్యంలో 208,128,133 నెంబర్లగల రేషన్ డిపోలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో 133 రేషన్ డిపోలో 601 కేజీల బియ్యం, 24.5 కేజీల పంచదార స్టాకులో తేడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 128 రేషన్ డిపోలో కూడా 6472 కేజీల బియ్యం, 25 కేజీల పంచదార నిల్వలలో తేడాలును గుర్తించారు. 208రేషన్ డిపోలో సరుకుల నిల్వలు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. ఈమేరకు 133,128రేషన్ డిపో డీలర్లు సనివాడ అప్పారావు, గోవిందలపై 6ఎ కేసు నమోదు చేశామని విజిలెన్స్ సీఐ సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డీటీ వి.వి.మూర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా**

# ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు



**సాలూరు, మార్చి 3 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ రామాకాలనీలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి స్థానానికి పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మున్సిపల్ వైస్ చైర్మన్ వైసీపీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎలక్షన్ క్యాంపెయిన్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం కాలనీలో వైసిపి నాయకులు పర్యటణలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. అంతేకాకుండా వైసీపీ పార్టీ తరఫున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతరాజు సుధాకర్‌కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గిరిరఘు, జరజాపు సూరిబాబు, రాపాక మాధవ రావు, గొర్లె వెంకటరమణ, పప్పల లక్ష్మణ, సింగారపు ఈశ్వరరావు, మేకల శంకరరావు, తాడ్డిరమణ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నవలసలో చలివేంద్రం ప్రారంభం



**విజయనగరం రూరల్ మార్చి 3 ప్రభాతవార్త :**
వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని జొన్నవలస సర్పంచ్ కంది రమాదేవి అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాల మేరకు జెడ్పీటీసీ కెల్ల శ్రీనువాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం జొన్నవలసలో చలివేంద్రాన్ని సర్పంచ్ కంది రమాదేవి ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. వేసవి సీజన్ అంతా ఈ చలివేంద్రం కొనసాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు కంది గణపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘాల మహిళలతో ముగ్గులు పోటీలు నిర్వహించాలి



**రామభద్రపురం, మార్చి 3 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైఎస్సార్ క్రాంతి పథం మండల సమాఖ్య నందు విఒఎలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమైంది. దీంట్లో భాగంగా ప్రతీ ఒక్క గ్రామ సంఘంలోని మహిళలతో ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలను గుర్తించి తొమ్మిదవ తేదీన మండలస్థాయిలో జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో వీరికి ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇందులో ప్రతి ఒక్క గ్రామ సంఘం నుంచి సభ్యుడు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వెంకటరమణ, సీసీలు, వివోఏలు హాజరయ్యారు.

# పోలీసు సంక్షేమానికి కృషి : ఎస్పీ ఎం. దీపిక



**విజయనగరం క్రైం, మార్చి 3 ప్రభాతవార్త :**
పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ ఎం దీపిక చెప్పారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'పోలీసు వెల్ఫేర్ డే' నిర్వహించారు. పోలీసు సిబ్బంది పిలిచి వారి విధులు, కుటుంబ సభ్యుల వివరాలు, వారి విన్నపాలను శ్రద్ధగా విన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# సూఫీ చక్రవర్తి ఖాదర్ బాబాకు.. ఆహ్లాదంగా గంధమహోత్సవం

## వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం..

**విజయనగరంటౌన్, మార్చి03 (ప్రభాత వార్త) :**
సూఫీ మహాత్మ హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి(ర.అ). వారి 64వ గంధమహోత్సవం స్థానిక బాబామెట్ట దర్బార్‌లో శుక్రవారం ఉదయం 6 గంటలకు పవిత్రఖురాన్ పఠనంతో రెండో రోజు ఘనంగా ప్రారంభమైంది. ముందుగా నఖీబుల్ ఔలియా సూఫీ పీఠాధిపతి హజరత్ ముహ్మద్ అతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ బాబావారి ఆధ్యాత్మిక వారసులు సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా ఖాదరి బాబా దర్గా, దర్బార్ ముతావలి డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్, ఎం.డి.జాఫర్ షరీఫ్ ఉర్స్ మహోత్సవాన్ని ప్రారంభిస్తూ.. దర్బార్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఫకీర్ మేళాతో ఊరేగింపుగా... మేళతాళాల నడుమ బాబావారి చద్దర్, అత్తరు, పూలమాలలతో దర్గాకు భక్తుల కోలాహలం మధ్య దర్బార్‌లోని ఆనాటి బాబావారి చిత్రపటానికి పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై నిలిపారు. వేలాదిమంది భక్తులు బాబావారికి కానుకలు సమర్పించారు. అక్కడ చాదర్ సమర్పించి, జెండా మహోత్సవంలతో బయలుదేరిన రథం దారిపొడుగునా భక్తుల వీక్షణలతో నగర పురవీధుల్లోకి ప్రవేశించింది. రథం ముందు కోలాటం, తప్పెటగుళ్ళు, పులివేషాలు, బ్యాండ్ పార్టీలతో నగరం కోలాహలంగా మారింది. స్థానిక ఆబాద్‌వీధిలోని బాబావారి గృహం వద్ద కాసేపు నిలిపి తదుపరి మూడులాంతర్లు మీదుగా బయలుదేరింది. వేలాది గులాబీ పూలను సమర్పించారు.

వేలాదిమంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చి పాల్గొన్నారు. వేరొకవైపు అన్నసమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబావారి ఆధ్యాత్మిక వారసులు సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా మాట్లాడుతూ రాజస్థాన్‌లో అజ్మీరి పట్టణంలో వేంచేసియున్న హజరత్ అతా 'ఏ'రసూల్ (ఖ్వాజా గరీబ్ నవాజ్ హజరత్ ఖ్వాజా మొయిద్దన్ చిష్టీ సంజరి) వారి సూఫీ ధర్మ ప్రచారంలో భాగంగా భారతదేశంలో సూఫీ సంప్రదాయం ప్రాచుర్యం పొందిందని... ఎవరి మనసు గాయపర్చకుండా ఆపన్నులకు సాయం చేస్తూ... అన్నార్తులను ఆదరిస్తూ... శాంతి.. సౌభ్రాతృత్వానికి నిర్వచనం చెప్పి హిందూ, ముస్లిం ఇతర మతాలకంటే మానవులు రెండే జాతులని స్త్రీ, పురుష బేధం తప్ప మరేంలేదని చాటిచెప్పారని తెలిపారు. వారి ఆధ్యాత్మిక వారసత్వ సంపదగా దావూద్ ఇబ్రహీం చిష్టీ, నిజాముద్దీన్ అవులియా, తాజుద్దీన్ బాబా అలా కొనసాగింపుగా హజరత్ ఖాదర్ బాబా వారు సూఫీ ధర్మం బాటల్లో పడిచారని తెలిపారు. వందేళ్ళ క్రితం ప్రారంభమైన అన్నదానాన్ని నాటి నుంచి విరామమెరుగకుండా కొనసాగిస్తున్నారని.. ఇది కలియుంగంలో ఆఖరి రోజు వరక కొనసాగుతుందన్నారు. నిత్యం వేలాది మందికి



అన్నసమారాధన చేస్తూ తన వద్దకు వచ్చిన వారికి ఆపన్నహస్తం అందించారని తెలిపారు. వారు పరదా చెంది 64 ఏళ్ళు పూర్తి అయిందని... 1900 నుంచి 1964 సంవత్సరం వరకు బాబా వారు సందర్శించిన కాలంగా చెబుతామని మహనీయులకు మరణం ఉండదన్నారు. వారు భౌతికంగా దూరమైన నాటి నుంచి నాటి నుంచి నేటి వరకు మహాగంధోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, తదుపరి అదే బాటలో పయనించిన సూఫీ మహాత్మ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్‌ఖాదరీ బాబా వారు నిత్యాన్నదానాన్ని చేస్తూ వారి ఆదేశాలను...ఆచరణను.. వారి సేవాధృక్పథాన్ని విడనాడలేదని, ఎందరో ఖాదర్‌బాబా వారిని చూసిన వారు మరలా ఖాదర్ బాబా వారినే చూస్తున్నామని అతావుల్లా బాబా వారని ప్రేమాస్పద హృదయంతో హత్తుకునేవారని తెలిపారు. వారి ఆధ్యాత్మిక వారసులుగా నేనే..తదుపరి విజయనగరం దర్గా, దర్బార్ షరీఫ్ ముతావల్లిగా మాసోదరుడు డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్‌వారి ఆశయసాధనలో ఉన్నామని తెలిపారు. రెండో రోజు జరుగుతున్న ఈ ఉత్సవంలో నషాన్, చాదర్ సందల్ ఫకీర్ మేళాలతో గంధ ఉత్సవం ద్వారా విశ్వశాంతికి.. విశ్వమానవులకు జరిగిన ఊరేగాంపుగా కొనియాడారు. ఈ ఉత్సవాల్లో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి బాబావారి ప్రేమకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. నేటికి సుమారు 60 వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. బారులుతీరిన భక్తులకు అన్నవితరణ ఉదయం రాత్రి.. కొనసాగుతూనే వుంది.

# ఉగాది నాటికి గృహ నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలి



## – ఐటీడీఏ పీవో విష్ణు చరణ్

**పాచిపెంట, మార్చి 3 ప్రభాతవార్త :** ఉగాది నాటికి గృహ నిర్మాణాలు లక్ష్యాన్ని అధిగమించాలని ఐటీడీఏ పీవో విష్ణుచరణ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశం భవనంలో గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఐటీడీఏ పీవో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణాలపై సిబ్బందిని మండలంలో గృహ నిర్మాణాలు ఏస్థాయిలో నిర్మాణాలు జరిగాయని ఇంతవరకు ఎన్ని ఇల్లు పూర్తయ్యాయని మిగిలిన పూర్తికాని ఇల్లు ఉగాది నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణశాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ గృహ నిర్మాణ శాఖ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చిరంజీవిరావును ఎంఎల్‌సిగా గెలిపించాలి

## – టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు



**నెల్లిమర్ల, మార్చి 3 ప్రభాతవార్త :** మార్చి 13న జరుగునున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు ఒకటో ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు కోరారు. పార్టీ నాయకులుతో కలిసి రాజారావు శుక్రవారం మండలంలోని అలుగోలు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జగన్ ఇచ్చిన మెగా డిఎస్‌సి, జాబ్ క్యాలెండర్ హామీలు గాలిలో కలిసిపోయాయని ఈ విషయాన్ని పట్టభద్రులు, నిరుద్యోగులు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. టిడిపి ఎంఎల్‌సిలతోనే ఉద్యోగ నియామకాలు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, అలుగోలు గ్రామ నాయకులు ఆల్తి బాబూరావు, రామునాయుడు, బొమ్మిడి రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వంగర, మార్చి 3 ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదువుకుని ఆ పాఠశాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఎంపిడిఒ వి.శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రం వంగరలో కస్తూరిభాస్కూల్ సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. కస్తూరీభా పాఠశాల విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచేటట్లు కస్తూరీభా కళాశాల, పాఠశాల సిబ్బందికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంఇఒ దుర్గారావు, కస్తూరీభా బాలికల పాఠశాల ప్రత్యేకాధికారి బి.రోహిణి, ఎ.ఎస్.ఎం. కస్తూరిభా పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

# ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవి అర్హుడు

## – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త :** టీడీపీ అధినేత చంద్రబాబు బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి ఎమ్మెల్సీ పదవికి అర్హుడని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శుక్రవారం ఎస్ కోటలోని చైతన్య కళాశాల, స్కూల్స్, గొల్లవీధి, గౌరీశంకర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విధ్యావంతుడు, మేధావులు అయిన టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని అత్యాధారం మెజార్టీతో గెలిపించాలని ఆమె తెలిపారు. ఈసందర్భంగా పట్టభద్రుల ఓటర్లుకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీఎంపీపీ రెడ్డి వెంకన్న, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు


## – 9 ఫ్లైయింగ్ స్క్వాడ్‌ల నియామకం

## – జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి



**విజయనగరం, మార్చి03 (ప్రభాత వార్త) :** ఏప్రిల్ నెల 3 నుండి 18వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా కల్లెకర్ సూర్య కుమారి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 25 మండలాల్లో 127 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 24,099 మంది రెగ్యులర్ అభ్యర్థులు, 1,428 ప్రైవేటు అభ్యర్థులు మొత్తం 25,527 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. పరీక్షల కేంద్రాలను తహశీల్దార్లు, ఎంపిడిఓలు తనిఖీ చేసి ప్రతి రోజు జిల్లా కల్లెకర్‌కు నివేదికలు అందజేయలన్నారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా తహశీల్దార్లు చూడాలన్నారు. 9 ఫ్లైయింగ్ స్క్వాడ్లను తహశీల్దార్ల ఆధ్వర్యంలో వేస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నా పత్రాల కష్టోడియన్‌గా జిల్లా రెవిన్యూ అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. పోలీస్‌శాఖ ద్వారా జరగవలసిన బందొబస్తు ఏర్పాట్లను పటిష్టంగా ఉండేలా చూడాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అలెర్ట్‌గా ఉండాలని తెలిపారు. స్పాట్ వాల్యుయేషన్ పూర్తి అయ్యేవరకు స్ట్రాంగ్ రూమ్ అయిన కోట హైస్కూల్ వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖ వారు ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ వారు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఆర్‌టిసి వారు పరీక్షా సమయాలలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి గణపతిరావు, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి, డిఎంహెచ్‌ఓ డా.రమణకుమారి, డిఎస్పీ శేషాద్రి, పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మికుమారి, విద్యుత్ శాఖ ఎస్‌ఈ, డిప్యూటీ డిఈఓలు ఆర్‌టిసి ఆర్.ఎం. తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా చిరంజీవిరావుకు మద్దతివ్వండి



**గుర్ల, మార్చి03, ప్రభాతవార్త :** పట్ట భద్రులంతా తెలుగుదేశం పార్టీ తరపున ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవి రావుకు మద్దతు ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు చనమల మహేష్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు దూర్గాసి కోటేశ్వరరావు కోరారు. శుక్రవారం జమ్ము గ్రామంలోఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఓటరుని నేరుగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ తరుపున నారాచంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థి చిరంజీవిరావు మొదటి ప్రాధాన్యత ఓటున వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్ట భద్రులను అభ్యర్థించారు. ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి చిరంజీవిరావు సేవలు కొనియాడారు. అయన గొంతుగా శాసనమండలిలో వినిపించుటకు కృషి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు జమ్ము శివ, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశానికి పలు రాజకీయ పార్టీల సంఘీభావం







**విజయనగరం, మార్చి03 (ప్రభాత వార్త) :** జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలియచేశారు. కె.ఎల్.పురం జర్నలిస్టుల కాలనీలో అక్రమ ఆక్రమణలు తొలిగించి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, పట్టణ, మండల అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద్ రావు, బొద్దుల నరసింగరావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, జనసేన నాయకులు ఆదాడ మోహన్‌రావు, బాలు, నర్సింగ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దయానంద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సిపిఎం జిల్లా నాయకులు రెడ్డి శంకరరావు, డిబీఎస్ చిట్టిబాబు, బీఎస్పీ నాయకులు సోములు, స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు, సీనియర్ జర్నలిస్టులు, ఎలిశెట్టి సురేష్, జీ.వీ.ప్రసాద్, పిఎస్ఎస్‌వి ప్రసాద్, పంచాది అప్పారావు, బి.డేవిడ్‌రాజు, దత్తు వివిధ యూనియన్ల ప్రతినిధులు తమ సంఘీభావం తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోష్ పెంచిన వైకాపా



**గుర్ల, మార్చి 3 ప్రభాతవార్త :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోవైఎస్ఆర్ పార్టీ నేతలు జోష్ పెంచారు. రాత్రి, పగలూ తేడాలేకుండా తనదైన శైలిలో ప్రచారం ముమ్మరం చేశారు. ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు శుక్రవారం మండలంలో పాలవలస, గుర్ల, గూడెం, గ్రామాలలో పర్యటించి పట్ట భద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు పెనుబర్తి గ్రామంలో పర్యటించి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. తెట్టంగి సర్పంచ్ జమ్ము స్వామినాయుడు పల్లిగండ్రెడు గ్రామంలో పర్యటించి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. వైస్ ఎంపిపి అంబళ్ల లక్ష్మి కుమారుడు పెనుబర్తి గ్రామంలో పర్యటించి పట్టభద్రులు కలిసి ఓట్లను అభ్యర్థించారు. చింతల పేట గ్రామంలో సర్పంచ్ భాస్కరరావు పర్యటించి పట్టభద్రులు కలిసి ఓట్లను అభ్యర్థించారు. బూర్లిపేట గ్రామంలో పర్యటించి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. గుజ్జంగివలస గ్రామంలో గ్రామ పెద్దలు అట్టాడ రామకృష్ణ, రెడ్డి అప్పలనరసయ్య, అట్టాడ అప్పలరాజు, వెంప డాపు సుర్యనారయన, రెడ్డి మురళి, అట్టాడ చిన్నంనాయుడు గ్రామంలో పర్యటించి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. వీరంతా ప్రతి ఓటరును నేరుగా కలిసి మీ అమూల్యమైన ఓటును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన సీతం రాజు సుధాకర్ రావు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చెయ్యాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యమం లో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు ఎంపిటిసిలు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి



## – తహశీల్దార్ శ్రీనివాసరావు

**శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో 2,535మంది పట్టభద్రులు ఓటును నమోదు చేసుకున్నారని ఈమేరకు ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ఎన్నికల నియమావళిని అన్ని పార్టీలు పాటించాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు స్లిప్‌లను విఆర్వోలు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నారని ఆయన తెలిపారు. ఇక మార్చి13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పక్కగా ఏర్పాట్లు చేయనున్నామని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల డీటి నారాయణమ్మ, పలు రాజకీయ పార్టీల నాయకులు జీఎస్ నాయుడు, కాండ్రేగుల ప్రసాద్, రాము పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడను గెలిపించండి



**గజపతినగరం, మార్చి 3 ప్రభాతవార్త :** టీడీపీ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని అభ్యర్థిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మండలంలోని మరుపల్లి గ్రామంలో శుక్రవారం విస్తృత ప్రచారం చేపట్టారు. మరుపల్లి గ్రామంలోని పట్టభద్రుల ఓటర్ల ఇంటికి వెళ్ళి అభ్యర్థి చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కరణం శివరామకృష్ణ కోరారు. విద్యావంతుడు, ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చిన మేధావి చిరంజీవిరావును శాసనమండలికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మేధావులు శాసనమండలిలో ఉంటేనే యువతకు మంచి అవకాశాలు దొరుకుతాయన్నారు. చిరంజీవిరావు ఎలుపునకు పార్టీ శ్రేణులు శ్రమించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నియోజకవర్గ టీడీపీ పార్టీ పరిశీలకులు ఎస్.సూర్యనారాయణ పార్టీ నాయకులు లంక చిన్నంనాయుడు, మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక సత్యనారాయణ, దుప్ప చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యంగా వైసీపీ నాయకుల ప్రచారం



**వంగర, మార్చి 3 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నట్లు ఎంపీపీ సురేష్ ముఖర్జీ తెలియజేశారు. పోస్టర్లు, ఎన్నికలు బ్యాలెట్ నమూనాలు శుక్రవారం ఉదయం స్థానిక వంగర మండల కేంద్రములో వంగర వివేక్ మాస్టర్ మైండ్ హైస్కూల్, గ్రామంలో ఉన్న పట్టభద్ర ఓటర్స్‌ని కలుసుకుని వరుస సంఖ్య 3వ నంబర్ ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పిటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావు, వంగర మండల పరిధిలోని సర్పంచులు ఎంపీటీసీలు కనగల పారినాయుడు, యలకల శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యలకల వాసునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ వరకు విద్యను కొనసాగించండి

## – బాల్య వివాహాలకు దూరంగా ఉండండి – జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ



**గంట్యాడ, మార్చి03 (ప్రభాత వార్త) :** ప్రతి విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువుకోవాలని తద్వారా తన కుటుంబాన్ని తాను పోషించుకునే స్థాయికి ఎదగాలని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం గంట్యాడ మండలం పెదవేమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో ఎస్బీసీసీ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనత వల్ల నష్టాలు, లింగ వివక్ష, చేతుల పరిశుభ్రత, కేరీర్ తదితర అంశాల గురించి విద్యా ర్థులకు వివరించారు. ప్రతి ఒకరు చదువు, ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలన్నారు. వివిధ సబ్జెక్టులపై అవగాహన పెంచుకోవడంతోపాటు చదువులో పరుగులు పెట్టాలన్నారు. చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఉంటే ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అలాంటపుడే మన లక్ష్యాన్ని చేరుకోగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఆదిలక్ష్మి, ఎంఎస్‌కెఆర్ నీలిమ, ఉపాధ్యాయులు పి.వి.సురేష్, జె.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ విజయవంతం చేయండి

## – సిఐటియు నాయకులు నాగేశ్వరరావు పిలుపు



**గజపతినగరం, మార్చి 3 ప్రభాతవార్త :** వచ్చే నెల 5న తాము చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని విమర్శించారు. ఇందుకు నిరసనగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న ఐదవ షెడ్యూల్ గల పరిశ్రమల్లో కనీస వేతనం సవరించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల్ని హరింపవేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, రైల్వే, బ్యాంకింగ్, ప్రభుత్వ కర్మాగారాలు, స్టీల్ ప్లాంట్ వంటి సంస్థలను బడా కంపెనీలకు అమ్మకానికి పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అలాగే రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం డబ్బులు వచ్చే విధంగా గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు రక్షణగా ఉన్న నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ, ఓపిఎస్ విధానాన్ని పెట్టాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

**పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపించండి :**

250కి పైగా సంఘాలు మద్దతిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల అభ్యర్థిని డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజును అత్యధిక మెజరిటీతో గెలిపించాలి



**చీపురుపల్లి మార్చి 3 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయనగరం పార్లమెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పట్టణంలో దేవాంగుల వీధి, కుమ్మరివీధి, సెగిడివీధి, అద్దురివీధి, కొత్త అగ్రహారం, రిక్షాకాలనీ, అంబేద్కర్ కాలనీలలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యారంగం అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా, లానేస్తం, విద్య కనుక తదితర పథకాలు ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోగలుగుతున్నారని అన్నారు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీ అభ్యర్థిగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్ తరపున ప్రచార కార్యక్రమంలో ఇంటిఇంటికి వెళ్లి, గ్రాడ్యుయేషన్, విద్యార్థులు, విద్యార్థినులతో మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మొదట ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకుడు బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, కోరుకొండ దాలయ్యా, గిరిడి రామదాసు, ముళ్ల పైడిరాజు, కోసిరెడ్డి రమణ, ఇప్పిలి తిరుమల, వార్డు సభ్యులు గంట్యాడ విష్ణు, సింహాచలం, కుప్ప రాంబాయ్, మజ్జి శంకర్ , మహంతి ఉమ, బుంగ కనకేశ్వరరావు, అలిగి శ్రీను, బలగా రమేష్, గాజుల శ్రీను, ప్రభాత్‌కుమార్, శేఖర్ గుప్త, మొండేటి కిషోర్, పేకాపు ప్రసాద్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



**గజపతినగరం, మార్చి 2 ప్రభాతవార్త :** ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ మరడాన అరుణకుమారి, సిఐ ఎల్.అప్పలనాయుడు శుక్రవారం పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. పోలీస్ బందోబస్తుకు సంబంధించి ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సి.హెచ్.గంగరాజు, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు డి.గౌరీనాయుడు పాల్గొన్నారు.

# సీతంరాజుకు అఖండ విజయాన్ని చేకూర్చాలి



**గరివిడి, మార్చి 3 ప్రభాతవార్త :** వైకాపా మద్దతుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజారిటీతో అఖండ విజయాన్ని అందించాలని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు పట్టభద్రులను కోరారు. శుక్రవారం కొండపాలెం గరివిడిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసిన ఆయన వైకాపా అభ్యర్థి గెలుపునకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. సీతంరాజుని గెలిపించుకుని మంత్రి బొత్స సత్యనారాయణ, సిఎం జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. ఇంటింటి ప్రచారంలో వైకాపా నాయకులు బొంపల్లి వెంకటరావు, వాల్లె శ్రీనివాసరావు, శివుకు కాంతారావు ఉన్నారు. కాగా కొండపాలెం, పాత గరివిడి ప్రాంతంలో సీతంరాజుని గెలిపించాలని కోరుతూ మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి, సర్పంచ్ పి.ప్రమీల, మాజీ రెస్కో డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, నీలాద్రి సూర్యనారాయణ, ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.

# 13న కాలం చెల్లిన వాహనాల వేలం : ఎస్పీ




**విజయనగరం రూరల్, మార్చి 3 ప్రభాతవార్త :** జిల్లా పోలీసుశాఖ వినియోగించిన కాలం చెల్లిన 50 పోలీసు వాహనాలను ఈ నెల 13న వేలం వేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. వాహనాల వేలాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నామన్నారు. ఆసక్తి కలిగిన బిడ్డర్లు 9121109486 గల నెంబర్‌ను సంప్రదించాలన్నారు. వేలం వేయాల్సిన 50 పోలీసు వాహనాలు ప్రస్తుతం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉన్నాయని మరిన్ని వివరాలకు ఆసక్తి కలిగిన వేలందార్లు వాహనాలను ఎం.టి.ఓ., ఎల్.శ్రీనివాసరావు ఫోను నంబరు 9121109486 వాహనాలను పరిశీలించుకోవచ్చునని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ దృశ్యమాలిక
























## సీతంలో ఫైర్ అండ్ సేఫ్టీ కార్యశాల



మాధవధార, మార్చి 3 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫైర్ అండ్ సేఫ్టీ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ప్రాముఖ్యతను సన్ రైజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ ఇంజనీర్స్ డైరెక్టర్, శిక్షకుడు జి.భాస్కర్‌రావు విద్యార్థులకు తెలియజేస్తూ దేశ విదేశాలలో సేఫ్టీ ఇంజనీర్స్ కోర్స్ చేసిన ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత అనేక రకాల ఏబీసీ, బీసీ, ఏబీ, పౌడర్ తరహా అగ్నిమాపక పరికరాల గూర్చి అనుభవ పూర్వకంగా వివరించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కోర్స్‌పైన అవగాహన పెంచుకుంటూ విద్యతో పాటుగా ఇటువంటి సాంకేతిక నైపుణ్యాలు అంది పుచ్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కాలేజ్ ప్రిన్సిపల్ డాడి.వి.రామమూర్తి, మెకానికల్ విభాగాధిపతి సీహెచ్ వెంకట లక్ష్మీ, మెకానికల్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏపీలో బీసీలకు ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరం

### ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు

విశాఖపట్నం, మార్చి 3 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావుతో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు స్థానిక రాయల్ ఫోర్ట్ హోటల్లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుత జరుగుతున్న రాజకీయ పరిణామాలు, బీసీల రాజకీయ అభివృద్ధి కొరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాన అంశాలుగా 139 బీసీ కులాలలో రాజకీయంగా వెనుకబడిపోయిన 80 కులాల పరిరక్షణకు, రాజకీయ అభివృద్ధి కొరకు తీసుకోవలసిన పలు అంశాలపై చర్చించారు. బీసీ సంక్షేమ సంఘం 26 జిల్లాలలో పూర్తి కమిటీ నియామకాల తరువాత చర్చించిన అంశాలను తప్పక పరిశీలన చేస్తానని కేసన శంకర్రావు తెలిపారు. బీసీల అభ్యున్నతి కొరకు కృషి చేయటమే తన జీవిత లక్ష్యంగా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ పనిచేస్తుందని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీసీ కులాల ఉన్నతిని కోరుకోవాలని, మీ జర్నలిస్టుల యూనియన్ల సహాయ సహకారం మాకు ఎంతో అవసరమని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను పరిగణలోకి తీసుకొని చట్టసభలలో వారి వాణి వినిపించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బీసీలు అందరూ కలిసి ఒక నూతన రాజకీయ పార్టీ ఆవశ్యకతపై చర్చలో ఒక అంశంగా ఆంధ్రప్రదేశ్లో బీసీలకు ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరం ఉన్నదని అన్నారు. త్వరలోనే బీసీలకు ఉపయోగకరంగా ఉండే మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నామని దీని కోసం రాష్ట్ర వ్యాప్త పర్యటన కూడా చేయదలచామని తెలిపారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మార్చి 3 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు శుక్రవారం పీఎం పాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమీక్ష చేశారు. ఈ సమీక్షలో ప్రసవాలు, గర్భిణులను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్ గురించి తెలియజేయాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి ప్రయాణ సదుపాయం కల్పించాలని ఆర్‌సీ హెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయా లని ఎన్‌సిడి సర్వే చేయించాలని వైద్యాధికారి, సూపర్‌వైజర్‌లకు సూచించారు. మందుల విభాగాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు, బయో మెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. రిజిస్టర్స్ తనిఖీ చేశారు. ఈ సమావేశంలో వైద్యులు శశి భూషణ్, బి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం

పీఎం పాలెం, మార్చి 3 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు ఆదేశానుసారం బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు పీసీ అండ్ పీఎన్‌డిటి యాక్ట్ (లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం) పై వివిధ రకాలైనటువంటి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 3వ రోజు జిల్లా అధికారులు, జిల్లా వ్యాధి నిరోధక శాఖాధికారి డా.ఎస్.జీవన రాణి, జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్ర బాబు, జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం సమన్వయ కర్త డా.సమిత వారి టీంతో మహారాణిపేట, జబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల స్కానింగ్ కేంద్రాల నందు స్ట్రీట్ వాక్ ద్వారా బేటీ బచావో - బేటీ పఢావో అనే నినాదంతో స్కానింగ్ కేంద్రాలన్నీ కూడా నమోదు చేసుకోవా లని ఎవరూ కూడా లింగ నిర్ధారణ చేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాధి నిరోధక శాఖాధికారి డా.ఎస్.జీవనరాణి, జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్రబాబు, జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం సమన్వయ కర్త డా.సమిత పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ జగన్ కలిసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఫాల్గుణ

పాడేరు,మార్చి3,ప్రభాతవార్త



విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎ.పి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు విశాఖ పట్నం వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ శుక్రవారం కలిశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని పిల్లలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఎ.పి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎంపీ జి.మాధవి, జీసీసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి తదితరులు కలిశారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రభాతవార్తతో మాట్లాడుతూ విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విశేష స్పందన వచ్చిందని ఆమె అన్నారు. విశాఖపట్టణం వేదికగా ప్రారంభమైన పెట్టుబడుల పండుగ-2023 సమ్మిట్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు దేశ, విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరయ్యారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా మూడేళ్లుగా ఏపీ నంబర్ వన్ 11.43 శాతంతో దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు, పటిష్టమైన మారి టైమ్ మౌలిక సదుపాయాలు ఏపీలో విస్తారంగా ఉన్నాయన్నారు. ఏపీకి రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెల్లడించారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. దేశ ప్రగతిలో ఏపీ కీలంగా మారిందని ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలన్నీ ముందుకొచ్చాయన్నారు. 340 సంస్థల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని వీటి విలువ సుమారు 13 లక్షల కోట్లని తొలిరోజు 92 ఎంఓయులు కుదిరాయని వీటి ద్వారా ఆరు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఏపీ సీఎం జగన్ ప్రకటించారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. దేశ చరిత్ర 2023 విశాఖ సమ్మిట్ మిగిలి పోతుందని 13 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ పారిశ్రామిక వేత్తలు రావడం సీఎం జగన్‌పై ఉన్న నమ్మకమేనని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## వేపాడ చిరంజీవి రావుకే మన ఓటు

పాడేరు, మార్చి 3,ప్రభాతవార్త

పట్టభద్రుల ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావును పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి మణి కుమారి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బొర్రా విజయరాణి విస్తృతంగా ప్రచార నిర్వహించారు. శుక్రవారం పాడేరు మండలం గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు వెళ్లి టిడిపి నాయకులు పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.చిరంజీవి రావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలను మాజీమంత్రి మణికుమారి, రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, విజయరాణి అందజేశారు. విద్యావేత్త, ఉపాధ్యాయ వర్గానికి చెందిన చిరంజీవిరావును గెలిపించుకోవడం ద్వారా ఉత్తరాంధ్రలో నెలకొని ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి దోహదపడుతుందని తెలిపారు. టిడిపి నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## స్పందనకు 62 ఫిర్యాదులు

పాడేరు, మార్చి3,ప్రభాతవార్త

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 62 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ, సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌లతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సదుపాయాలు, భూ సమస్యలు, రహదారి సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలు, అటవీ హక్కు పత్రాలు, ఇళ్ల స్థలాలు మంజూరు వంటి సమస్యలపై అధికంగా ఫిర్యాదులు అందాయి.

### స్పందనపై సకాలంలో స్పందించని ఎనిమిది మంది అధికారులకు షోకాజ్ నోటీసులు

ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులపై వెంటనే విచారణ అధికారిని నియమించి, విచారణ అనంతరం సమస్య పరిష్కరించి ఫిర్యాదుదారునికి తెలియజేయటంతో పాటు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ స్పందించని ఎనిమిది మంది అధికారులను గుర్తించిన కలెక్టర్ సుమిత్ కుమార్ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. డి.ఆర్.ఓ పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ ఈడి వి.ఆర్.ఎం రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఇఇ కె.లావణ్య కుమార్, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ భాషా, పిడి డిఆర్‌డిఏ మురళి డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్‌కి మద్దతుగా విస్తృత ప్రచారం

### రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, మార్చి 3 ,ప్రభాతవార్త

అత్యధిక మెజారిటీతో పివిఎన్ మాధవ్‌ని గెలిపించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాడేరు నియోజకవర్గ పాడేరు మండల కేంద్రంలో పలు పాఠశాలలు, జూనియర్ కళాశాల, కేజీ బీజీ పాఠశాలలు, బివికె పాఠశాల, పాడేరు గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహం, పాడేరులో జిల్లా పరిషత్ పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహం, ప్రాథమిక పాఠశాల, ఉప్ప గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల వసతి గృహం, పాడేరు ఆశ్రమ పాఠశాలలో బీజేపీ పాడేరులో గాల ఎంఎల్‌సి ఎన్నికల 153,154 బూత్ పాడేరు మండల ఇన్‌చార్జి సల్ల రామకృష్ణ, కురుసా రాజారావు, నందోలి ఉమామహేష్, పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూడా కృష్ణారావు, మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌ని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుండి బీజేపీ ప్రతినిధిగా పివిఎన్ మాధవ్‌ని మరోసారి ఎన్నుకోవాలని ఆయన కోరారు. మోర్చా రాష్ట్ర కోన్ సీమా జోనల్ ఇన్‌చార్జ్ పెనుమాక రవి కుమార్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల, 17 ఏకలవ్య పాఠశాలలు మంజూరు, జిల్లాలో 140 వన్ ధన్ వికాస్ కేంద్రాలు మంజూరు గిరిజన యూనివర్సిటీ నిరుద్యోగ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కోసం కృషి చేశారని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శాంతికుమారి, బీజేపీ రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల్ పాత్రుడు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుల్లి కొండయ్య, జిల్లా కార్యదర్శి బొజ్జి రెడ్డి, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణమ్మ, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు లకే భాస్కర్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు పాంగి కొండబాబు, పాడేరు బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు సురేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి కొండబాబు, త్రినాథ్, మండల నాయకులు ప్రచారం చేశారు.

## ఎఐటియుసి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

పాడేరు, మార్చి 3 ప్రభాతవార్త

ఎఐటియుసి ఆధ్వర్యంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్.వి.రమణ ప్రారంభించి అక్కడ ఉన్న ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో ఈ చలివేంద్రాలను మరిన్ని ఏర్పాటు చేస్తామని రమణ పేర్కొన్నారు. జిల్లా కో-కన్వీనర్ అమర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌లో పాల్గొన్న సంఘం నాయకులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్యాయం

పాడేరు, మార్చి 3,ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి తరపున నామినేషన్‌లో పాల్గొన్నందుకు ఏపీసీపీఎస్ఈఎ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.రామాంజనేయులు యాదవ్‌కి షోకాజ్ నోటీస్ ఇవ్వడాన్ని అల్లూరి జిల్లా ఏపీసీపీఎస్ఈఎ అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె.వెంకటరమణ రాష్ట్ర సభ్యులు జె.కూర్మరావు అదనపు కార్యదర్శి జె.తెలబాబు జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.రాంబాబు జిల్లా సలహాదారులు ఎస్.పరమేష్ మోరి మోహన్ ఆర్థిక కార్యదర్శి సింగోయ్ లోహితస్ అల్లూరి జిల్లా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఏపీసీపీఎస్ఈఎ మద్దతుతో పోటీలో ఉన్న ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థికి మద్దతుగా నామినేషన్‌లో పాల్గోవడం నేరంగా గోచరించడం బాధాకరమన్నారు. దీనిని ఏపీసీపీఎస్ఈఎ పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు స్పష్టం చేశారు.

## బహిరంగ వేలంలో కాఫీకి మంచి రేటు

### ఫ్లోట్ చెర్రీ రూ.142లు, పార్చ్‌మెంట్ రూ.312 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,మార్చి3,ప్రభాతవార్త

ది విశాఖ చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్స్ మాక్స్ తరపున జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన కాఫీ బహిరంగ వేలంలో కాఫీకి మంచి రేటు లభించింది. ఈ వేలంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆసక్తిదారులైన తొమ్మిది కంపెనీల నుండి పాల్గొన్నారు. విశాఖ చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్స్ మాక్స్ అధీనంలో 135.25 మెట్రిక్ టన్నుల కాఫీ పార్చ్మెంట్, 17.60 మెట్రిక్ టన్నుల కాఫీ ఫ్లోట్ చెర్రీ స్టాక్ ఉన్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన కాఫీ వేలంలో శ్రీ మోదమాంబ ట్రేడర్స్ అత్యధికంగా వేలంలో పాడి బిడ్ దక్కించుకున్నారు. ఫ్లోట్ చెర్రీ రూ.142లు, పార్చ్‌మెంట్ రూ.312లకు బిడ్ దక్కించుకున్నారు. గతంలో 2020-21లో ఫ్లోట్ చెర్రీ రూ.116లు, పార్చ్‌మెంట్ రూ.312లకు మాత్రమే లభించింది. గతం కంటే అధిక ధర లభించినందుకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ తీసుకున్న చొరవకు బిడ్ బోర్డు సభ్యులు వారిని అభినందించారు.

## వైద్యం అందించాలనే తాపత్రయం కర్ర వంతెనలు దాటి సాహసం

### మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ తల్లి బిడ్డలకు అంబులెన్స్‌లలో ఆసుపత్రికి తరలిస్తున్న దారకొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి మార్చి 3 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో ఆదివాసి గర్భిణులు బాలింతలు క్రమంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు తెలిపారు. శుక్రవారం గుమ్మిరేవుల పంచాయితీ దొరగొంది గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోనున్న 106 మంది గిరిజనులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారులు గర్భిణులు బాలింతలకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామాలలో ఉన్న గర్భిణులు క్రమంగా తనిఖీలు చేయించుకోవడం వల్ల సుఖ ప్రసవం పొందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవచ్చు అన్నారు. గర్భిణులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దొరగొంది గ్రామంలో రక్తహీనతతో బాధపడుతున్న బాలింతను వైద్యాధికారి డీకే హిమబిందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మారుమూల గ్రామాలలో సైతం వైద్యం అందించాలనే తాపత్రయంతో వాగులు వంతెనలు దాటుతూ వైద్యాన్ని అందిస్తున్న డాక్టర్ హిమబిందుని మండల వాసులు పలువురు అభినందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్లు గోవింద్, అప్పారావు, ఏఎన్ఎంలు సీత, మత్స్యకొండ పారామెడికల్ సిబ్బంది బాలకృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

## తెల్లవారుజాము నుంచే బారులు తీరని భక్తులు

నక్కపల్లి, మార్చి 3 ప్రభాతవార్త



తెల్లవారుజామునే తొలి దర్శనం ఉపమాక దేవస్థానంలో వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకే భక్తులకు తొలి దర్శనం అవకాశం కల్పిం చారు. కొండపై వున్న స్వామివారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం చేశారు. ఈ తొలి దర్శనానికే రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ హాజరై ఆ సర్వాంతర్యామిని దర్శించుకున్నారు. వీసం కుటుంబసభ్యుల గోత్రనామాలతో అర్చకులు పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం వీసం రామకృష్ణ మాట్లాడుతూ కల్యాణోత్సవం రోజున ఆ దేవాదిదేవుడు తొలి దర్శనం చేసుకోవడం పూర్వజన్మసుకృతమన్నారు. వీరితోపాటు టిడిపి మండల శాఖ అధ్య క్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, గురుభవాని జాతీయ కార్యదర్శి దవరసింగి రాంబాబు, కొప్పిశెట్టి రమణ, ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబు, ఎంపిటిసి సభ్యులు కొల్లాటి బుజ్జి, పార్వతి దంపతులు, సర్పంచ్ అప్పల నరసలతో పాటు మండలానికి చెందిన ప్రముఖులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## పుణ్య స్నానాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నక్కపల్లి, మార్చి 3 ప్రభాతవార్త

భక్తుల కోసం జల్లుకట్టు స్నానం ఉపమాక వెంకన్న పుష్కరిణి బాగోలేకపోవడంతో కళ్యాణోత్సవాలు సందర్భంగా వచ్చే భక్తుల కోసం టీటీడీ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా జల్లుకట్టు స్నానం ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులంతా పుష్కరిణి వద్ద ఫ్యూరిఫై చేసిన నీటితో జల్లుకట్టు స్నానం చేసి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం పుష్కరిణి వద్ద భక్తుల రద్దీ పెద్దగా కన్పించకపోయినప్పటికీ, మధ్యాహ్నం మాత్రం రద్దీ ఎక్కువగా కన్పించింది. ఎన్నడు చూడని విధంగా ఈ ఏడాది ఆలయ అధికారులు బందురు సరస్సు వద్ద ఈ జల్లు కట్టు పుణ్యస్నానాల ప్రతున్నాయా ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

ఎస్.రాయవరం, మార్చి 3, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కోరారు. శుక్రవారం మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురం పంచాయితీలో గల కస్తూరిబాగాంధీ బాలికల వసతి గృహం, ఆదర్శ, ప్రజ్ఞ కాలేజ్‌లలో టీచర్లను కలిసి తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. చిరం జీవి గెలిస్తే ఉత్తరాంధ్రలో జిల్లాకు ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తారని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని, కాబట్టి వేపాడ చిరంజీవిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. నియోజకవర్గ కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్దం, టిడిపి నక్కపల్లి మండలాధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, నల్లపరాజు వెంకట్రాజు, కందుల వెంకటేశ్వర్రావు, గుర్రం రామకృష్ణ, వంగలపూడి గోవింద్, కోన అప్పలరాజు, కర్రి చందు, సుంకర శ్రీను, లోవరాజు, గోవింద్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండగగా ప్రారంభమైన ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలు

నక్కపల్లి, మార్చి 3ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు కన్నుల వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ కళ్యాణోత్సవంలో భాగంగా ఉపమాక గ్రామం శుక్రవారం తెల్లవారుజాము నుంచి భక్తజనసంద్రంగా మారిపోయింది. తెల్లవారుజామున 3 గంటలకు కొండపై వున్న స్వామి నిజరూపానికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. కల్యాణ వెంకటేశ్వరుడిని దర్శించుకోవడం కోసం ఉత్తరాంధ్ర జిల్లాలు సహా తూ.గో, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఉపమాక క్షేత్రానికి తరలి వచ్చారు. బందరు సరస్సులో ముందుగా పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ స్వామివారి గరుడాద్రి పర్వతం (కొండ) ఇసుకేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోయింది. భక్తులు గోవింద నామస్మరణతో గరుడాద్రి పులకించింది. కొండపైనున్న స్వామివారి నిజరూ పాన్ని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా కొండ శిఖరాగ్రాన వున్న వై జంక్షన్ వద్ద భక్తులు తోపులాడుకునే పరిస్థితి ఎదురైంది. భక్తుల రద్దీతో క్యూ లైన్లు నిండిపోవడంతో స్థానిక పోలీసులు సూచనల మేరకు వారికి ఎండ తగలకుండా రేకుషెడ్డు ప్రాంగణంలో భక్తులు క్యూలో నిలబడి వెళ్లేలా ప్రత్యాహ్నాయ ఏర్పాట్లు చేశారు. కొండమార్గం సహా ఆలయ ప్రధాన రాజగోపురం, ధ్వజస్తంభం, ఆలయ ఆస్థాన మండపం చుట్టూ స్వామివారి దర్శనం కోసం భక్తులు వేచివున్నారు. ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. కొండవైపుకు భక్తులు ఊహించిన రీతిలో బారులు తీరారు లక్షలాదిగా భక్తులు కల్యాణోత్సవాలకు వస్తారని ఉద్దేశంతో ఆలయ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట శాసన సభ్యులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు కుటుంబ సమేతంగా స్వామివారిని పట్టు వస్త్రాలతో దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు ఆలయ అధికారులు ఎమ్మెల్యే బాబురావుకు స్వాగతం పలికారు అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం పట్టు వస్త్రాలను సమర్పించారు. గోత్రనామాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయనతోపాటు వ్యవసాయ శాఖ జిల్లా సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం వైకాపా నాయకులు బొల్లం బాబ్జి, లోడగల చంద్రరావు, ఎలమంచిలి తాతబాబు, సీరం నరసింహమూర్తి, సుర కాసుల గోవిందు ఎంపీటీసీ లు దేవుళ్ళు, కొల్లాటి బుజ్జి తదితరులు ఆయనతోపాటు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

### నేత్ర పర్వంగా ధ్వజారోహణం

ఉపమాక వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాల్లో కీలక ఘట్టమైన ధ్వజారోహణ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం భక్తుల సమక్షంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మాఢవీధుల్లో గ్రామ బలిహరణ, సుదర్శన పెరుమాళ్ సేవ, నాలాయిర సేవా కాలం, మహానివేదన చేశారు. తదుపరి పల్లకీలో ఉభయదేవేరులతో కూడిన స్వామివారు తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరి ఆలయ, ఆచార వ్యవహారాల మేరకు గరుడపతాకాన్ని ధ్వజస్తం భం పైకి ఎగురవేశారు, పాంచ రాత్ర ఆగమశాస్త్రం ప్రకారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధానార్చకుడు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, వేదపండితులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి నర్సింహాచార్యులు, శేషాచార్యులు, సత్యనారాయణాచార్యులు, గోపాలాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పోలీసులు వలయంలో ఉపమాక

నక్కపల్లి, మార్చి 3ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా దర్శనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఆలయం చుట్టూ జాతీయ రహదారి మొదలుకొని అన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో సీఐ వి.నారాయణ రావు ఆధ్వర్యంలో ఎస్సై శిరీష, ఇతర సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ప్రధానంగా మాడవీధుల్లో ఊరేగింపు జరిగేటప్పుడు ఎటువంటి ఇబ్బంది ఎదురు కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. భక్తులను ఉత్సవాలు జయప్రదంగా జరిగేటట్లు సహకరించాలని ఎస్సై శిరీష భక్తులను కోరారు.

## ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు హెటిరో తాగునీరు, మెడికల్ క్యాంపు, అన్నదానం

నక్కపల్లి, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలో ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా ఉత్తర కోస్తా, ఉత్తరాంధ్రా గిరిజన ప్రాంతాల నుంచి దర్శనాలకు వచ్చే భక్తుల కోసం హెటిరో చైర్మన్, రాజ్యసభ సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు డా.బండి పార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ హెచ్ఆర్ ప్రభాకర్, డైరెక్టర్లు ఫైనాన్స్ సుబ్బారెడ్డి, సేఫ్టీ జీఎం కుల్లయ్యరెడ్డిల ఆధ్వర్యంలో లక్ష వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. హెటిరో ప్రతీ ఏడాది లాగానే ఈ ఏడాది కూడా శుక్రవారం సుమారు 30వేల మందికి అన్న దానాన్ని ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయమైన పరిస్థితులు ఎదురైనా, ఎవరికైనా ఇబ్బం దులు ఎదురైనా అటువంటి వారికోసం ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడంతో పాటు ఉచితం గా మందులు అందజేశారు. హెటిరో ఉత్సవాలకు వచ్చే భక్తులకు అందించిన సేవల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. హెటిరో ఉద్యోగులు, కార్మికులతో పాటు హెటిరో ప్రతినిధి సిహెచ్ శ్రీనివాసరావులు ఉన్నారు.

### వెంకన్న సన్నిధిలో హెటిరో డైరెక్టర్లు

ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారిని హెటిరో డైరెక్టర్ మోహన్ రెడ్డి, ప్రభాకర్‌లు దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, ఆలయ అధికారులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ కొల్నాటి బుజ్జిలు స్వాగతం పలికారు. అనంతరం మోహన్ రెడ్డిలతో పాటు ఫైనాన్స్ జీఎం సుబ్బారెడ్డి సేఫ్టీ జీఎం కుల్లయ్యరెడ్డిల గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హెటిరో ప్రతినిధి సిహెచ్ శ్రీనివాసరావు దర్శించుకున్నవారిలో ఉన్నారు.

## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న ప్రముఖులు

నక్కపల్లి, మార్చి 3 ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన రాజకీయ ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు. టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్‌లతో పాటు పలువురు దర్శించుకున్నారు. పురోహితులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు వారి గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు మాజీ జెడ్పీటీసీ కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, మండలపార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఆలయాల చైర్మన్లు, సిహెచ్ఎల్. రాజు (పెంకుల రాజు) ఆకేటి గోవిందరావు, కొప్పిశెట్టి బుజ్జి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి బాబ్జీరాజు, వైయిబోయిన వెంకటరమణ, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడులతో పాటు ఉపసర్పంచ్ వీసం రాజు దర్శించుకున్నావారిలో ఉన్నారు.

### కోలాటంలో మాజీ ఎమ్మెల్యే అనిత

ఉపమాక కళ్యాణోత్సవాలు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులను ఆనందభరితులను చేసిన చిన్నారులు మహిళల కోలాటంలో దర్శనానికి వచ్చిన రాష్ట్ర మహిళా టీడీపీ అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత కొంత సేపు కోలాటం ఆడడంతో భక్తులు కేరింతలు కొట్టారు. ఆలయ ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది. ఆమెతోపాటు ఆకేటి శాంతి, రమా కుమారులు కూడా కోలాటంలో పాల్గొన్నారు. కోలాటంలో పాల్గొన్న మహిళలను అనిత అభినందించారు.

## ఉపమాక కళ్యాణోత్సవాల్లో భక్తులకు సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలు

నక్కపల్లి, మార్చి 3 ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే లక్షలాది మంది భక్తులకు విశేషమైన సేవలను పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఆ సేవల్లో నిమగ్నమయ్యారు. నక్కపల్లి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో దర్శనాలకు వచ్చిన భక్తులకు మజ్జిగలను పంపిణీ చేశారు. కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి చెందిన శ్రీవారి సేవకులు పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. సత్యసాయి భజన మండలి సభ్యులు అందించిన విశేషమైన సేవలపట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా హెటిరో చైర్మన్ డా.బండిపార్థ సారధి రెడ్డి ఆధ్వర్యంలో హెటిరో ఉద్యోగులు, కార్మికులు హెటిరో జీఎంలు ప్రభాకర్, కుల్లయ్యరెడ్డి సుబ్బారెడ్డిలు, పర్యవేక్షణలో 30వేల మందికి అన్నదానంతో పాటు లక్షమందికి సరిపడే మంచినీటి ప్యాకెట్లు అందజేశారు.



ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారి మొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావులతోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తదితరులు ఉన్నదృశ్యం. (నక్కపల్లి ప్రభాతవార్త)

# టాప్స్ వినియోగంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలి

**-జగనన్న భూహక్కు, రక్ష పథకంలో స్టోన్‌ప్లాంటేషన్ పక్కాగా జరగాలి**

**-జిల్లాకలెక్టర్ రవిపట్నాన్ శెట్టి**

అనకాపల్లి, మార్చి3, ప్రభాతవార్త



8వ తరగతి విద్యార్థులకు సరఫరాచేసిన ట్యాబ్‌లను పయోగించడంపై వారికిపూర్తి అవగాహనకల్పించాలనిజిల్లాకలెక్టర్ రవిపట్నాన్‌శెట్టిఉపాధ్యాయులనుఆదేశించారు. రావికమతం మండలంలో జిల్లాపరిషత్ హైస్కూలు, సోయినగర్లో ఉన్న ఎంపియుపి పాఠశాలల్లోవిద్యార్థులకు ట్యాబ్‌లపై ఎంతవరకు పరిజ్ఞానం వచ్చిందో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులందరికిక్షుణ్ణమైన అవగాహన కలిగించేలా భోధించాలని ఆదేశాలుఇచ్చారు. కసింకోటమండలంలో జగనన్న భూహక్కు భూరక్ష పథకంలో పైలెట్‌ప్రాజెక్టుగా ప్రారంభించిన స్టోన్ ప్లాంటేషన్ (సరిహద్దులలోరాళ్ళనుపాతడం)కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ప్రభుత్వ భూములకు సరిహద్దులునిర్ణయించిరాళుళ పాతడం చేస్తున్నారని,తర్వాత దశల వారీగా ప్రైవేటు భూములకుకూడా చేస్తారనితెలిపారు. ఈ కార్యక్రమంపక్కాగాజరగాలని ఆదేశించారు. కార్యక్రమంలో కశింకోట తహశీల్దార్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం

కశింకోట ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం గ్రామంలో శుక్రవారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది.ఉదయం నుంచి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి జయ,వైసీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు,ఎంపీటీసీ గొన్నా సత్యనారాయణ,శనివాడ గజ్జాలు..నార్ని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నా

# మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఈఓ వెంకటలక్ష్మి

కశింకోట, మార్చి 3, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలోని మండల విద్యాశాఖా ధికారి కార్యాలయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి బి.వెంకట లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసారు.కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.మండలంలోని పాఠశాలల పని తీరును ఎంతవరకు చిట్టిబాబును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పథకం,మెనూ,విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన వంటి విషయాలను గురించి ఆరా తీసారు.ప్రతీ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగు పెంచడానికి కృషి చేయాలని,మండలంలో ప్రతీ పాఠశాలను ఎప్పటికప్పుడు సందర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిట్టిబాబు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం రుచిచూసిన ఎంపిపి

గొలుగొండ మార్చి 3, ప్రభాతవార్త

సిహెచ్ నాగాపురం పంచాయితీలో ఉన్న ప్రథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనపథంలో పిల్లలకు అంది స్తున్న అహారాన్ని ఎంపిపి గజ్జలపు మణికుమారి రుచిచూసారు. సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్ర రావుతో కలసి పాఠశాలకు వెళ్ళిన అమె పిల్లలకు అది స్తున్న అహారం రుచిచూసి ఏటువంటి రాజీ లేకుండా మెను ప్రకారం భోజనం అందించాలన్నారు. పిల్లలకు రుచికరమైన భోజనం అందించేలా ప్రభుత్వం అన్ని సకాలంతో అందిస్తుదన్నారు. విద్యాకమిటీ పర్యవేక్షణ చేసి తయారీదారుల నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పట్టబద్రులు ఎమ్మెల్సీ సుదాకర్‌కు మద్దత్తుగా నిలవాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో స్ధానిక వైసిపి నాయుకులు,ఉపాధ్యాయులు,విద్యార్ధులు పాల్గోన్నార

# గైరంపేటలో స్మశానవాటిక స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

గొలుగొండ మార్చి 3, ప్రభాతవార్త

లింగంపేట పంచాయితీ గైరంపేట గ్రామ స్మశానవాటిక స్థలం అక్రమణపై తాహశీల్దార్ జి అనందరావు ఫిర్యాదు చేసినట్లు గ్రామటిడిపి నాయుకులు తెలిపారు. గ్రామానికి సమీంతో ఉన్న స్మశానవాటిక స్ధలం అక్రమణతో ధహకార్యక్రమాలు నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామ టిడిపి పార్టీ అధ క్షుడు మరిసా వెంకటరమణ తెలిపారు. ఏడాది కాలంగా ఫిర్యాదులు చేస్తున్న అధికారుల పట్టించుకోవడం లేదని దీంతో మరలా తహశీల్దార్‌కు ఫిర్యాదు అందిచామన్నారు. అదే గ్రామానికి చెందిని కోందలు స్మశాన స్థల ం అక్రమించాలరని అన్నారు. తాహశీల్దార్‌కు అందించిన ఫిన్యాదుపై తక్షణం స్ప ందిస్తు వచ్చే మంగళవారం సర్వే నిర్వహంహించి హద్దులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తక్షణం స్పందిచడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు సమస్య పరిస్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు పరిది టిఎన్ఎస్ఎఫ్ ఏపాధ్యక్షుడు గోలుకొండ శ్రీకాంత్, గ్రామస్తులు మిడతాన సూరిబాబు,గాడి సత్తిబాబు,శ్రీరాంరెడ్డి అర్జున,తోకల కన్నబాబు,కోరుప్రోలు దొరబాబు పాల్గోన్నారు.


**పేరు మార్పు**

నేను అనగా బొడ్డేడ కాశీ రామచంద్రరావు (కొత్తపేరు), డో.నెం. 15-7-16, చదరం నూకయ్యగారి వీధి, నిద్దానందొడ్డి, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా-531002, ఆంధ్రప్రదేశ్ నివాసిని. నాయొక్క పాతపేరు బొడ్డేడ కాశీ ఈశ్వర వెంకట వరహా రామచంద్రరావు ను బొడ్డేడ కాశీ రామచంద్రరావు (కొత్తపేరు) గా మార్చుకోవడమైనది. కావున ఇకపై నాయొక్క ఉత్తర ప్రత్యుత్తరములు అన్నియు నాయొక్క కొత్తపేరు బొడ్డేడ కాశీ రామచంద్రరావు తో కొనసాగుతాయి.



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మల్కాపురం బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 8355803531

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 20.03.2023 సోమవారం మ. 12.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్కాపురం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 035330100275762 | కంచిరాజు చంద్రశేఖర్, 1-2-63/T/110, పిఠాపురం, కాకినాడ - 533450 | 35 గ్రాములు |
| 035316530000412 | కంచిరాజు చంద్రశేఖర్, 1-2-63/T/110, పిఠాపురం, కాకినాడ - 533450 | 31 గ్రాములు |
| 035316630000753 | జుట్టు వెంకట లక్ష్మి, 65-3-213, శ్రీహరిపురం, విశాఖపట్నం-530011 | 29.50 గ్రాములు |
| 035316630000886 | జుట్టు వెంకట లక్ష్మి, 65-3-213, శ్రీహరిపురం, విశాఖపట్నం-530011 | 19 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 20.03.2023 తేదీన ఉదయం 11.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "మల్కాపురం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:03-03-2023 సం/- బ్రాంచ్ మేనేజర్


# చీడిగుమ్మలలో లీకులతో తాగునీరు వృధా..

గొలుగొండ మార్చి 3, ప్రభాతవార్త

చీడిగుమ్మల గ్రామంలో ప్రధాన రహదారిలో నిత్యం తాగునీరు వృదాగా లీకవుతుంది. రక్షిత మంచినీటి పధకం ప్రదాన పైపులైన్‌కు ఏర్పడిన రద్రంతో తారురోడ్డులోంచి 15 రోజుగా నిత్యం తాగునీరు వృధాగా పోతుంది. ప్రజలకు అందించే మంచినీటి పైపులైన్‌లో తలెత్తినా ఇంటువైపు చూడని అధికారులు. సమస్యపై సంబదిత అధికారుల పట్టించుకోక పోవడంతో నిత్యం కృత్యంగా ప్రతీ రోజు సరఫరాలో సగానికిపై నీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. పెద్ద గ్రామం కావడంతో ఒక్కరోజు నీటి సమస్యతలెత్తినా ప్రజలు ఇబ్బందుల ఏదుర్కోవలసి వస్తుదని గృహిణిలు చెబుతున్నారు. తారురోడ్డులోంచి మంచినీరు బైటకు రావడం ప్రతీ నిత్యం అధికారులు అదేరోడ్డుపై చూస్తునే ఉన్నారు. వేసవిలో ఇలాంటి సమస్యలకు తక్షణం పరిష్కారం చూపేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. భారీ మంచినీటి పధం ద్వారా అందుతున్నా నీరా లేక పంచాయితీ నుండి సరఫరా జరుగుతన్న నీరా అనేది అధికారులు నిర్ధరించి తక్షణం వృధాను అరికట్టాలని కోరుతున్నారు.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. No. 903/2022**

**Between:**
**Canara Bank, MVP Colony Branch Rep by its Chief Manager & Authorized Officer ...Applicant**
**And**
1. **Palisetti Satish Kumar, S/o. Satya Rao,** D.No.7-15-2/3, Padmaja Hospital Road, Old Gajuwaka, Visakhapatnam-530026.
2. **Bammidi Ranjith, S/o Kesava Rao,** D.No.20-91-28, Golla Veedhi, Visakhapatnam-530001 **.... Defendant**

**SUMMONS BY PAPER PUBLICATION**

**Defendants:**
1) **Palisetti Satish Kumar, S/o. Satya Rao,** D.No.7-15-2/3, Padmaja Hospital Road, Old Gajuwaka, Visakhapatnam-530026.
2) **Bammidi Ranjith, S/o Kesava Rao,** D.No.20-91-28, Golla Veedhi, Visakhapatnam-530001.

1. WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on **08-03-2023** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter for appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take notice that, in case of default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 01st day of February, 2023**

**Signature of the Officer**
**Authorized to issue summons**


# సుధాకర్ గెలుపునకు మద్దతు ఇవ్వాలి

గొలుగొండ మార్చి 3, ప్రభాతవార్త

వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుదాకర్ గెలుకు మద్దత్తు ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,ఎంపిపి గజ్జలపు మణికుమారి ఉపాధ్యాయులను కోరారు. గురుకుల పాఠశాల,కస్తూరిభా పాఠశాలలతో పాటు పలు పాఠవాల్లో ప్రచారం సాగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధికి ప్రతీకగా ఈ ఏన్నికల్లో మఖ్యమంత్రి బలపరిచిన అభ్యర్ధి సుదాకర్‌ను గెలిపించాలన్నారు. ప్రజా సంక్షమంలో దూసుకుపోతున్న ప్రభుత్వం సారవత్రిక ఏన్నికలకు ఇదే పునాదిగా నిలిచేలా విద్యావతులు మద్దత్తు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు,వైస్ సర్పంచ్ సేనాపతి రమేష్,ముఖ్య కార్యకర్తలు పాల్గోన్నారు.

# చిరంజీవిరావుకు మద్దతుగా టిడిపి ప్రచారం

గొలుగొండ మార్చి 3, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఏన్నికల్లో తెలుదుదేశం పార్టీ బలపిరిచిన అభ్యర్ధి వేపాడ చిరంజీవివరావు మద్దత్తు ఇవ్వాలని కోరుతూ మండల నాయుకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. మండలంలో పలు పాటశాలల్లో ఉపాధ్యా యులను కలుస్తు మద్దత్తు కోరుతున్నారు. రాభోవు ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే తోలిమెట్టుగా నిలవాల న్నారు. పట్టబద్రులు,ఉపాధ్యాయులు అలోచన చేసి ఓటుతో మంచి నాయకత్వాన్ని ఏన్నుకోవాలన్నారు. వ్యవస్ధలను నిర్వీర్యం చేస్తున్న వైసిపి పాలను ఏండకట్టాలని,అబివృద్ధికి నోచుకోని రాష్ట్రంలో మంచి రోజులు కోరుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు,సీనియర్ నాయుకులు చిటికెల సాంబమూర్తి,చోద్యం సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ,మండల టిడిపి ఉపాధ్యక్షుడు నాతిరెడ్డి అప్పలనాయుడు(బూటు)టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు గోలకొండ శ్రీకాంత్,గోర్లి సత్యనారాయణ,గోర్లి రవి,శేషు,మాకిరెడ్డి చెన్నారెడ్డి,గెడ్డం నానాజీ,ముఖ్యకార్యకర్తలు పాల్గోన్నారు.

# ప్రతిభకు, పనితీరుకు పట్టకట్టండి

కొయ్యూరు, మార్చి 3, ప్రభాతవార్త

ప్రతిభకు, పనితీరుకు పట్టంకట్టడంద్వారా అధికారపార్టీకి బుద్ధిచెప్పాలని టిడిపినేత, జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, లోతాభీమరాజు, ఖాన్, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, కొట్టేడిభాస్కరావు, కాకూం 'చంద్రరావు, పాంగిరాజుబాబు, తదితం 'లతో కలిసి మండలకేంద్రంతోపాటు పలుగ్రామాల్లో డైరెక్టుగా పట్టభద్రులవద్దకువెళ్లి ఉత్తరాంధ్ర టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటిప్రాధాన్యతా ఓటు ఇవ్వాలని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నీకలద్వారా వైసిపి నిరంకుశ, ప్రజావ్యతిరేకపాలనకు బుద్ధిచెప్పే అవకాశం దొరికిందని, దీనిని ప్రతీఒక్క పట్టభద్రులైన ఓటరు సద్వినియోగపర్చుకోవాలన్నారు. చిరంజీవిరావును అత్యధికమెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించుకోవాలి

జగదాంబ, మార్చి3, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజలతో మమేకమై ఇక్కడ సమస్యల పైఅవగాహన కల్గి పోరాడి మహిళగా 250 250 సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను మనం గెలిపించు కోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని యుపిఎస్ సభ్యులు కెఎస్ చలం అన్నారు.డాబాగార్డెన్స్ అల్లూరి విజా కృన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్లు పెట్టుబడులు వసుతన్నప్పటికి, అలాగే మన భూములు కొటుటకుపోతున్నప్పటికి ఉత్తరా ం ధ్ర ప్రపాంతానికి ఏం చేస్తారన్న విషయం చట్టసభలో ప్రశ్నించాలిసన వ్యక్తులుండాలన్నారు.నాలుగైదు లక్షల కోట్ల విలువైన భూములు స్థానికేతరులు పట్టుకుపోయారని ఆరోపించారు. స్థానికంగా నష్టపోతున్న మన సమస్యలపై చట్టసభల్లో వినిపించాలన్నారు.సమస్యలపై ప్రతిబింబించగలిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లోప్రోగ్రెసివ్ డెమోక్రసీ ఫ్రంట్ అభ ్యర్థి కొరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలనికోరారు. కెఎస్‌చలంతోపాటు సీనియర్ పాత్రికేయులు ఎన్.నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు అజాశర్మ,ఐవి తదితరులు కరెడ్ల రమాప్రభ వెబ్‌సైట్‌ను ఈ సందర్భంగా లాంచ్ చేసారు.

# విశాఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో అపశృతి

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖ గ్లోబల్ ఇన్వెస్ ్టమెంట్ సమ్మిట్‌లో అపశృతి చోటు చేసుకుంది. డిలిగేట్ రిజిస్ట్రేషన్ దగ్గర నిర్వాహకులు అందరికి కిట్లు ఇవ్వలేదు దీనితో ఆగ్రహం వ్యక్తం చేసిన వారు ఏకంగా కౌంటర్‌ను పీకి పందిర వేశారు. ఈ ఘటనలో పోలీసులు దగ్గరలేకపోవడం విశేషం మరోవైపు డైనింగ్ హాల్ దగ్గర గందగోళం నెలకొంది. సమ్మిట్‌కి వచ్చిన డేలిగేట్స్‌కి భోజనాలు లేకపోవడంతో ఉద్రిక్తతకు దారితీసింది. భోజనాలు లేకపోవడంతో చాలామంది లంచ్ చేయడానికి సమ్మిట్ నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది.

# ఘనంగా అలక్సా వార్షికోత్సవం

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

భారతదేశంలో అలెక్సాను విడుదల చేసి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అమెజాన్ వేడుక చేసుకుంటుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. భారతదేశంలో లక్షలాది మంది వినియోగదారుల అవసరాలను గత కొన్ని సంవత్సరాలుగా ఈఏఐ తీర్చడంతో పాటుగా సంగీతం వినిపించడంతో పాటుగా సంగీతం వినిపించడం స్మార్ ్ట హోమ్ పల్లియెన్సస్ నియంత్రించడం సమాచారం తెలపడం అలారంను సెట్ చేయడం రిమైండర్లను ఏర్పరచడం బిల్లు చెల్లింపులు వంటి వాటికి నమ్మకమైన సహచరిగా ఉండటంతో పాటుగా వినోదం సహ మరెన్నో అంశాలలో తోడ్పడుతుందన్నారు. అమెజాన్ భారీ రాయితీలు ప్రత్యేకమైన డీల్స్‌ను తమ అత్యుత్తమ విక్రయాలు జరుపుకుంటున్న ఎకో స్మార్ట్ స్పీకర్లు, ఫైర్ టీవీ ఉపకరణాలు పై పలు రాయితీలు అందిస్తుందని చెప్పారు.

# 17 నుంచి మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ మెడికల్ ఎక్స్‌పో

అల్లిపురం, మార్చి 3, ప్రభాతవార్త

మెడ్ ఎక్స్పర్ ్ట బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రేవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ 2 బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి 17నుంచి 19వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుందని మెడీకాల్ వ్యావస్థాపకులు ఎస్ మణివణ్ణన్ అన్నారు. ఆధునాతన ఇమేజింగ్ పరికరాలు శస్త్రచికిత్సా ఉపకరణాలు వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుందన్నారు. మెడీకాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారు. మెడీకాల్ వో వైద్యం నిర్వహణ కలిసి మేధోపరంగా ఉత్తేజపరిచే సెమినార్లు వర్క్‌షాపులు అన్కాన్ఫరెన్స్‌లు, ఆసుప త్రులని నడపడంలోని వ్యాపార అంశాలపై పరిజ్ఞానాన్ని పొందడానికి వ్యాప్తి చేయడానికి ఓపెన్ డిస్కషన్ సెషన్లని అందిస్తుందన్నారు. ఇంటరాక్టివ్ హెల్ ్త కేర్ ఇంటెలిజెంట్సియా క్లుప్తంగా జ్ఞానాన్ని అందిస్తుందన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा / Bank of Baroda)
మురళీ నగర్ బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2718995

అధీకృత అధికారి పేరు : సారంగధర పాత్రా (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565144 / 7995565146

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన**
అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి** పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.**

**ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా : శ్రీ రండి రాము,** తండ్రి: కృష్ణ (లేటు), నివాసం : డోర్ నెం.57-16-9/2, సుభాష్ నగర్, కంచరపాలెం, విశాఖపట్నం-530008.
**బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి : రూ.19,39,640/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల నలభై రూపాయలు మాత్రమే) + అవాస్తవిక వడ్డీ **రూ.51,151/- + తేది.08-01-2020** నుండి ఇంకా విధించని వడ్డీ మరియు రివర్స్‌డ్ **రూ.3,380.70 పై** యొక్క అవాస్తవిక వడ్డీ + లీగల్/ఇతర ఛార్జీలు/ఖర్చులు మొదలగునవి.

**ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక)**
విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, చినముషిడివాడ, సర్వే నెం.184/1ఎలోని 2448.48 చ॥గ॥ల విస్తీర్ణంలో 32.70 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో " సంపత్ ప్యారడైజ్ " రెండవ అంతస్తు నందు 900 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 70 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.313. **హద్దులు : తూర్పు** : అమ్మకందారులకు యొక్క జిపిఎ హోల్డర్‌కు చెందిన మిగిలిన భాగం ఆస్తి, **దక్షిణం** : యెల్లపు కుసుమలక్ష్మి గారికి చెందిన సర్వే నెం.184/2లోని భూమి, **పడమర** : యెల్లపు సూర్యనారాయణ మూర్తి మరియు యెల్లపు జగదీశ్వరీ గార్లకు చెందిన భూమి, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.313నకు హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.312, **పడమర** : కామన్ కారిడార్, **ఉత్తరం** : లిఫ్ట్ మరియు ఓపెన్ డక్ట్.

**రిజర్వు ధర : రూ.21,00,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.2,10,000/- (అక్షరాల రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)**

**ఇ-వేలం తేది మరియు సమయం : 21-03-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.**

పై ఆస్తులను తేది.17-03-2023 ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :**https://www.bankofbaroda.in/e-auction.htm and https://ibapi.in.** లింక్‌ను రీఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్: **7995565144 / 7995565146** ను సంప్రదించగలరు.

తేది : 03-03-2023, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎన్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 91003 49279

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
**SARFAESI** చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకం దారు **స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీతలు/ హామీదారులు :** మెస్సర్స్ యాక్సిస్ ఎలైట్ ఇండస్ట్రీస్ (ఇండియా) ఎల్ఎల్‌పి, ప్రాతినిధ్యం వహిస్తున్న **మేనేజింగ్ పార్టనర్ : శ్రీ పప్పుల శ్యామ సుందరరావు,** పొందూరు, శ్రీకాకుళం. **హామీదారులు: 1) శ్రీ పప్పుల శ్యామ సుందర రావు,** తండ్రి : శ్రీ త్రినాధ రావు, డి.నెం.39-19-39, మాధవధార, మురళీ మాధవి విద్యా కేంద్రం దగ్గర, విశాఖపట్నం-530007, **2) శ్రీ బుక్కపట్నం సురేష్ కుమార్,** తండ్రి : జగ్గారావు, హెచ్.నెం.40-59-23/182, సంజీవయ్య కాలనీ, కంచరపాలెం, విశాఖపట్నం-530004, **3) శ్రీ పైడి ప్రవీణ్,** తండ్రి : చంద్రశేఖర్, డి.నెం.2-27, మార్కెట్ వీధి, వాల్తేరు, విశాఖపట్నం, **4) శ్రీ మేట వరహాలు భట్లు,** డి.నెం.1-35, గోకర్నపల్లి, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, **5) శ్రీమతి పొన్నాడ భారతి,** భర్త : శ్రీ ఈశ్వరరావు, డి.నెం.1-27, గోకర్నపల్లి, శ్రీకాకుళం-532168 (శ్రీ పొన్నాడ ఈశ్వరరావు గారి లీగల్ వారసులు), **6) శ్రీ పొన్నాడ యతి రాజులు,** తండ్రి : శ్రీ ఈశ్వరరావు, డి.నెం.1-27, గోకర్నపల్లి, శ్రీకాకుళం-532168 (శ్రీ పొన్నాడ ఈశ్వరరావు గారి లీగల్ వారసులు), **7) శ్రీమతి వావిల్లపల్లి ఉషా రాణి,** భర్త : అమ్మాజీ రావు, డి.నెం.6-34, మెయిన్ వీధి, వావిల్లపల్లి పేట, శ్రీకాకుళం-532168 (శ్రీ పొన్నాడ ఈశ్వరరావు గారి లీగల్ వారసులు). **డిమాండ్ నోటీసు తేది: 30-10-2018**
**బకాయి మొత్తం : తేది.29-10-2018** నాటికి **రూ.1,26,85,126/-** + తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఏమైన వున్నచో తీసివేయబడును)

**స్థిరాస్తుల వివరములు: శ్రీ పొన్నాడ ఈశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** శ్రీకాకుళం జిల్లా, పొందూరు ఎస్ఆర్ఓ, ఎచ్చెర్ల మండలం, షేర్‌మహమద్‌పురం గ్రామం, సర్వే నెం.248/1, 248/2లోని 5469.20 చ॥గ॥ల (1.13 ఎకరాలు) ఖాళీ భూమి లేటు శ్రీ పొన్నాడ ఈశ్వర రావు, తండ్రి : లేటు రామచంద్రులు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.558/1967, తేది.18-03-1967 ప్రకారం). **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** అనమిత్ర లే అవుట్, **ఉత్తరం :** ఖాళీ భూమి, **దక్షిణం :** ఖాళీ భూమి.

**రిజర్వు ధర : రూ.1,47,60,000/- ధరావత్తు : రూ.14,76,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-**
**ఇ-వేలం తేదీ : 23-03-2023 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**
**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 04-03-2023 నుండి 22-03-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్** యొక్క వెబ్‌పోర్టల్ : **https://www.mstcecommerce.com/auctionhome/ibapi,** టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **033-22901004**ను సంప్రదించండి.
**2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
**గమనిక :** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది: 03-03-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
అక్కయ్యపాలెం బ్రాంచ్ - 01851
డి.నెం. 4, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055, ఫోన్: 0891-2546745. ఇ-మెయిల్ ఐడి: ubin0801852@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). M/s. **లూసిడ్ లైఫ్ సైన్సెస్,** డి.నెం.55-43-78, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. 4ఎఫ్-2, 4వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(2)** M/s. **లూసిడ్ లైఫ్ సైన్సెస్,** డి.నెం.55-43-19, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. 4ఎఫ్-2, 4వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013, **(3) శ్రీ కోలా ప్రవీణ్ కుమార్ రెడ్డి (హామీదారు)** తండ్రి: కె. అప్పిరెడ్డి, డి.నెం. 5-484, రెడ్డి బజారు, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414, **(4) శ్రీ రెడ్డిచర్ల నాగరాజు (హామీదారు),** డి.నెం.2-20-2/81, గణేష్ నగర్, ఉప్పల్, రంగారెడ్డి-500039, **(5) శ్రీ కోలా అప్పిరెడ్డి (హామీదారు),** డి.నెం. 5-484, రెడ్డి బజారు, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414, **(6)** M/s. **లూసిడ్ లైఫ్ సైన్సెస్,** డి.నెం.55-43-79, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. 4ఎఫ్-2, 4వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(7) శ్రీ కోలా ప్రవీణ్ కుమార్ రెడ్డి (హామీదారు),** తండ్రి: కె. అప్పిరెడ్డి, డి.నెం. 5-484, రెడ్డి బజారు, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414, **(8) శ్రీ రెడ్డిచర్ల నాగరాజు (మేనేజింగ్ పార్టనర్),** డి.నెం.2-20-2/81, గణేష్ నగర్, ఉప్పల్, రంగారెడ్డి-500039, **(9) శ్రీ కోలా అప్పిరెడ్డి (పార్టనర్),** డి.నెం. 5-484, రెడ్డి బజారు, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414. **(10)** M/s. **శ్రీ హనుమాన్ రైస్ మిల్లు (ప్రొప్రయిటర్: కె. అప్పి రెడ్డి) (హామీదారు)** రిజిష్టర్డు ఆఫీసు: డి.నెం. 5/336, రెడ్డి వీధి, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414.
డియర్ సర్ / మేడమ్
**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా అక్కయ్యపాలెం-2 బ్రాంచ్ నందలి M/s. **లూసిడ్ లైఫ్ సైన్సెస్** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది **18.01.2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.01.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 50,16,740.15 (అక్షరాల యాభై లక్షల పదహారు వేల ఏడు వందల నలభై రూపాయలు మరియు పదిహేను పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| క్యాష్ క్రెడిట్ లోన్ | రూ. 49.00 లక్షలు | రూ. 50,16,740.15 |
| మొత్తం | రూ. 49.00 లక్షలు | రూ. 50,16,740.15 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 50,16,740.15 (అక్షరాల యాభై లక్షల పదహారు వేల ఏడు వందల నలభై రూపాయలు మరియు పదిహేను పైసలు)** మరియు తేది. 01.02.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
**(గురజాల ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 95/2011** ప్రకారం M/s. **శ్రీ హనుమాన్ రైస్ మిల్లు, ప్రొప్రయిటర్: శ్రీ కోలా అప్పి రెడ్డి పేరున గల ఆస్తి).** గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలం, గురజాల ఎస్ఆర్ఓ, నడికుడి గ్రామం, ఇండస్ట్రియల్ పార్కు ఫేజ్-II, సమీప డి. నెం.7-358, సర్వే నెం. 127/29, ఫ్లాట్ నెం.1 లోని 13091.41 చ॥గ॥లు లేదా 10946 చ॥మీ॥ లేదా 9600 చ॥అ॥ల విస్తీర్ణంలో స్థలం మరియు అందులోని గల్వలూమ్ షీటెడ్ షెడ్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 2ఎ & 2సి, దక్షిణం: హైదరాబాద్ నుండి గుంటూరు హైవే రోడ్డు, పశ్చిమం: ఎపిఐఐసి భూమి, ఉత్తరం: ఫ్లాట్ నెం. 9.
1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 03.02.2023, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
అక్కయ్యపాలెం బ్రాంచ్ - 01851
డి.నెం. 4, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055, ఫోన్: 0891-2546745. ఇ-మెయిల్ ఐడి: ubin0801852@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). M/s. **ఆరెంజ్ మెడిటెక్,** డి.నెం.55-43-78, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. 4ఎఫ్-2, 4వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(2)** M/s. **ఆరెంజ్ మెడిటెక్,** డి.నెం.55-43-19, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. 4ఎఫ్-2, 4వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(3) శ్రీమతి జె. అనురాధ (మేనేజింగ్ పార్టనర్),** కెరాఫ్: జక్కుల అఖండరావు, డి.నెం.50-102-17, నార్త్ ఎక్స్‌టెన్షన్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(4) శ్రీ కోలా అప్పిరెడ్డి (పార్టనర్),** డి.నెం. 5-484, రెడ్డి బజారు, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414. **(5)** M/s. **శ్రీ హనుమాన్ రైస్ మిల్లు (ప్రొప్రయిటర్: కె. అప్పి రెడ్డి) (హామీదారు),** రిజిష్టర్డు ఆఫీసు: డి.నెం. 5/336, రెడ్డి వీధి, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414. **(6)** M/s. **ఆరెంజ్ మెడిటెక్,** డి.నెం.55-43-79, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. 4ఎఫ్-2, 4వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(7) శ్రీమతి జె. అనురాధ (మేనేజింగ్ పార్టనర్)** డి.నెం.55-43-78, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2, 2వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(8) శ్రీమతి జె. అనురాధ (హామీదారు),** డి.నెం.55-43-78, ఫ్లాట్ నెం.63, ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2, 2వ అంతస్తు, భగవతి ఎన్‌క్లేవ్, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **(9) శ్రీ కోలా అప్పిరెడ్డి (హామీదారు),** డి.నెం. 5-484, రెడ్డి బజారు, అచలగడ్డ, దాచేపల్లి గ్రామం, గుంటూరు జిల్లా-522414.
డియర్ సర్ / మేడమ్
**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా అక్కయ్యపాలెం-2 బ్రాంచ్ నందలి M/s. **ఆరెంజ్ మెడిటెక్** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది **28.01.2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.01.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 40,19,275.91 (అక్షరాల నలభై లక్షల పంతొమ్మిది వేల రెండు వందల డబ్బై ఐదు రూపాయలు మరియు పంతొమ్మిది పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| క్యాష్ క్రెడిట్ లోన్ | రూ. 34.00 లక్షలు | రూ. 30,80,899.00 |
| టర్మ్ లోన్ | రూ. 15.75 లక్షలు | రూ. 9,38,376.91 |
| మొత్తం | రూ. 49.75 లక్షలు | రూ. 40,19,275.91 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 40,19,275.91 (అక్షరాల నలభై లక్షల పంతొమ్మిది వేల రెండు వందల డబ్బై ఐదు రూపాయలు మరియు పంతొమ్మిది పైసలు)** మరియు తేది. 01.02.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
**(గురజాల ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 95/2011** ప్రకారం M/s. **శ్రీ హనుమాన్ రైస్ మిల్లు, ప్రొప్రయిటర్: శ్రీ కోలా అప్పి రెడ్డి పేరున గల ఆస్తి).** గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలం, గురజాల ఎస్ఆర్ఓ, నడికుడి గ్రామం, ఇండస్ట్రియల్ పార్కు ఫేజ్-II, సమీప డి. నెం.7-358, సర్వే నెం. 127/29, ఫ్లాట్ నెం.1 లోని 13091.41 చ॥గ॥లు లేదా 10946 చ॥మీ॥ లేదా 9600 చ॥అ॥ల విస్తీర్ణంలో స్థలం మరియు అందులోని గల్వలూమ్ షీటెడ్ షెడ్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 2ఎ & 2సి, దక్షిణం: హైదరాబాద్ నుండి గుంటూరు హైవే రోడ్డు, పశ్చిమం: ఎపిఐఐసి భూమి, ఉత్తరం: ఫ్లాట్ నెం. 9.
1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 03.02.2023, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**
★ I NISCHAL PUJARI (old name) S/o Mohan Pujari resident of Door No: 28-58-2/3/1, Vadlapudi , Visakhapatnam changing my name to NITHWIK RAM PUJARI (New Name) for all other future purposes.
(Ro.No.56418)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## లైకా ప్రొడక్షన్స్‌లో రజనీకాంత్ 170వ చిత్రం

సూపర్‌స్టార్ రజనీకాంత్ 170వ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. జైభీమ్ వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు టిజె జ్ఞానవేల్ ఈ సినిమాను డైరెక్టు చేస్తున్నారు నిర్మాత సుభాస్కరన్ పుట్టినరోజు సందర్భంగా తలైవర్ 170వ చిత్రం అనౌన్స్‌మెంట్ చేశ్శారు.. ఈమేరకు వారెకు 'ఈరోజు మా చైర్మన్ సుభాస్కరన్ పుట్టిన రోజు సందర్భంగా సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారి తలైవర్ 170వ సినిమాను మా మ్యానర్‌లో రూపొందించబోతున్నట్టు ప్రకటించటం ఆనందంగా ఉందన్నారు. టిజె జ్ఞానవేల్ ఈసినిమాను డైరెక్టు చేయబోతున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవీంద్రన్ సంగీతం అందిస్తున్నారు. జికెఎం తమిళ్



కుమరన్‌గారి నేతృత్వంలో త్వరలోనే ఈచిత్రం షూటింగ్‌ను ప్రారంభిస్తామన్నారు. అలాగే 2024 లో ఈచిత్రాన్ని విడుదల చేస్తామన్నారు. తలైవర్‌గారితో లైకా ప్రొడక్షన్స్ సంస్థకు ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. ఆయనతో కలిసి ఎన్నో విజయవంతమైన చిత్రాలను రూపొందించామని, ఆయనతో ఉన్న అనుబంధం ఇలా కొనసాగటాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఫ్యాన్స్, ప్రేక్షకులు సంతోషపడేలా ఎంతో గొప్పగా ఈసినిమాను రూపొందించటానికి అందరికీ ఆశీర్వాదాలు మాకు ఇవ్వండి అంటూ నిర్మాణ సంస్థ పేర్కొంది. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## గోపీచంద్ 31వ చిత్రం ప్రారంభం

మ్యాచో హీరో గోపీచంద్ తన 31వ చిత్రం కోసం ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్షతో చేతులు కలిపారు. ప్రతిష్టాత్మక బ్యానర్ శ్రీసత్యసాయి ఆర్ట్స్ నుంచి ప్రొడక్షన్ నెం 14గా కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అద్భుతమైన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈఅవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పూజా కార్యక్రమం శుక్రవారం యూనిట్ సమక్షంలో లాంఛనంగా జరిగింది. ఈసందర్భంగా నిర్మాత కెకె రాధామోహన్ మాట్లాడారు. మా ప్రొడక్షన్ నెం 14లో హీరో గోపీచంద్, దర్శకుడు హర్షతో కలిసి పనిచేయటం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఈనెలలోనే సినిమా షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.. కన్నడలో పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను



అందించిన హర్ష. భారీ బడ్జెట్‌తో భారీస్థాయిలో రూపొందనున్న ఈచిత్రం ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారని అన్నారు గోపీచంద్ ఇంతకు ముందు కొన్ని హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లను చేసినప్పటికీ ఇది పూర్తిగా భిన్నంగా ఉంటుందన్నారు. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ , ఇతర ఎలిమెంట్స్‌తో కూడిన మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అన్నారు. ఈచిత్రంలో కొంతమంది అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని తెలిపారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## వరుణ్‌తేజ్ విటి 13.. ద్విభాషా చిత్రం

కొన్ని నెలల క్రితం మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా ఓ బిగ్గెస్ట్ మూవీని అనౌన్స్ చేసింది సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్..యదార్ధ సంఘటనల ప్రేరణతో రూపొందుతున్న యాక్షన్ డ్రామా ఇది.. వరుణతేజ్ పాత్రను భారతీయ వైమానిక దళ పైలట్‌గా మేకర్స్ ఒక ఆసక్తికరమైన వీడియోతో పరిచయం చేసినపుడు ఈ తెలుగు, హిందీ యాక్షన్ డ్రామా సినీ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. సినిమాపై అంచనాలను పెంచేసింది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్





ఇపుడు మరో ప్రత్యేకమైన అనౌన్స్‌మెంట్ వీడియాఎతో మానుషి చిల్లర్ ఈసినిమాలో నటిస్తున్నట్టు తెలిపింది.. మానుషి చిల్లర్ ఇందులో రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనుంది.. పాత్ర గురించి మనూషి మాట్లాడారు.. యాక్షన్‌తో కూడిన ఈ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు సంతోషం గా ఉందని, మేకర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన ద్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ హడాకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు వరుణ్‌తేజ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవటం ఎక్జయిటింగ్‌గా ఉందన్నారు.ఇంకా టైటిల్ ఖారారు కాని ఈచిత్రం దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. యదార్ధ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈచిత్రం వైమానిక దళం ఎదుర్కొనే సవాళ్లను చూపనుంది. విఎఫ్ఎక్స్ లో దిట్ట అయిన శక్తి ప్రతాప్‌సింగ్ హడా ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.




మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, బాబీ కొల్లి మైత్రీ మూవీ మేకర్స్ 'వాల్తేరు వీరయ్య' 115 సెంటర్లలో 50 రోజులు పూర్తిచేసుకుంది.. మెగాస్టార్ చిరంజీవితో కలిసి రవితేజ నటించి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య' టాలీవుడ్‌లో అత్యధిక వసూళ్ల సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచిన సంగతి తెలిసిందే.. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం భారీ ఓపెనింగ్స్ సాధించటంతోపాటు రోజురోజుకు కలెక్షన్లు పెరిగాయి.. కాగా, ఈసినిమా శుక్రవారం తో 70 డైరెక్టు సెంటర్లలో , ఓవరాల్‌గా 115 సెంటర్లలో 50 రోజుల రన్ పూర్తి చేసుకుంది. ఇది కచ్చితంగా గొప్ప విజయమే.. ఏ సినిమా అయినా లాంగ్ రన్ ఇవ్వటం ఛాలెంజింగ్ టాస్క్.. వింటేజ్ మెగాస్టార్‌ని చూపించటంతోపాటు, రవితేజను ఇంటెన్స్ క్యారెక్టర్‌లో ప్రజంట్ చేసి అందరి మనసుని గెలుచుకున్నారు దర్శకుడు బాబీ కొల్లి.. ఈసినిమాలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని మెగా బడ్జెట్‌తో రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ , టాప్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో నిర్మించారు.. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. పాటలతోపాటు నేపథ్య సంగీతం కూడ సినిమా విజయంలో కీలకపాత్ర పోషించింది



## పెళ్లిపై ఇంట్రెస్టింగ్ పోస్ట్

టాలీవుడ్ హీరో మంచు మనోజ్ శుక్రవారం రాత్రి భూమా మౌనికరెడ్డిని వివాహం చేసుకున్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని మంచు మనోజ్ సోదరి లక్ష్మి నివాసంలో వివాహం జరిగింది.. ఇరుకుటుంబాలకు చెందిన సన్నిహితులు పెద్దలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.. సంగీత్, మెహందీ వేడుకల్లో ఇరు కుటుంబసభ్యులు సందడి చేశారు. ఈ ఏడాది జనవరిలో మనోజ్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్నట్టు ధృవీకరించారు. కాగా శుక్రవారం ఉదయం ఆయన మౌనికతో అందమైన ఫొటోను అభిమానులతో పంచుకున్నారు. ఆమె పేరుకు ముందు పెళ్లికూతురు అనే క్యాప్షన్ ఇచ్చారు..

## నాని 'దసరా' థర్డ్‌సాంగ్




నాచురల్ స్టార్ నాని , దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పాన్‌ఇండియా చిత్రం 'దసరా'.. ఫస్ట్‌లుక్ పోస్టర్ల నుంచి టీజర్ వరకు ఆకట్టుకునే ప్రొమోషనల్ కంటెంట్‌తో దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిం చింది.. ఈసినిమాలోని మొదటి రెండు పాటలకు కూడ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.. ఇపుడు 'దసరా' నుంచి థర్డ్ సింగిల్ వస్తోంది.. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్న దసరా చిత్రం లోని మూడవ పాట చమ్కీలా అంగీలేసి.. మార్చి 8న విడుదల చేయనున్నారు. ఇది ప్రతి పెళ్లిళ్ల సీజన్‌కు జానపద పాట. అనౌన్స్‌మెంట్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది.. పోస్టర్‌లో నాని దసరా బుల్లోడుగా కన్పిస్తున్నారు.. కీర్తి సురేష్ చీరలో అందంగా కన్పించింది. లీడ్ పెయిర్ యొక్క అందమైన కెమిస్ట్రీని ఈ పాట చూపించనున్నట్టు తెలుస్తోంది. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్‌చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాల్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ చాగంటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ,హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

## 'మహావీరుడు' ఫస్ట్ సింగిల్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న హీరో శివకార్తికేయన్.. ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న చిత్రం 'మహావీరుడు'. మడోన్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన మహావీరుడు టైటిల్ పోస్టర్, యాక్షన్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. శుక్రవారం మేకర్స్ ఫస్ట్‌సింగిల్ 'గానగాన..' పాటను విడుదల చేశారు.. సంగీత దర్శకుడు భరత్ శంకర్ గాన గాన పాటను ఆకట్టుకునే ఫుట్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. యాజిన్ నిజార్ ఎనర్జిటిక్‌గా పాడగా, గోల్డెన్ గ్లోబ్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. ఈ పాటలో శివకార్తికేయన్ చేసిన మాస్ మూమెంట్స్ అందరినీ అలరించాయి.. ఈచిత్రలో శివకార్తికేయన్‌కు జోడీగా ఆదితి శంకర్ నటిస్తున్నారు.. విధు అయ్యన్న సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.



## 'కస్టడీ'లో అరవింద్‌స్వామి క్యారెక్టర్ లుక్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లోరూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ. ఇటీవల షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం యూనిట్ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఇటీవల విడుదలైన చిన్న గ్లింప్స్ ప్రతిఒక్కరికీ ఆకట్టుకుంది. కృతిశెట్టి పాత్ర పోస్టర్ కూడ క్యూరియాసిటీ పెంచింది.. శుక్రవారం మేకర్స్ నటుడు అరవింద స్వామి పాత్ర పోస్టర్‌ను విడుదల చేశా రు. ఇందులో ఆయన రాజు అలియాస్ రాజు పాత్ర పోషిస్తు



న్నారు. ఆయన లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంకెళ్ల తో బార్స్ వెనుక కన్పిస్తున్నారు. అరవింద్‌స్వామి ఈచిత్రంలో బలమైన పాత్ర పోషిస్తున్నారని ఈ పోస్టర్‌ను చూస్తే తెలుస్తోంది. ఈ ఫెరోషియస్ లుక్ ఈ యాక్షన్ థ్రిల్లర్‌పై అంచనాలను పెంచేసింది. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రియమణి మరో పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రంలో శరత్‌కుమార్, సంపత్‌రాజ్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టరీ ఒకటి.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. ఈ ఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## నేటి ట్రెండ్‌కు తగ్గట్టు 'ట్రెండింగ్'

మనం ఉదయం లేచింది మొదలు మనకు ఎక్కువుగా విన్పించే పదం ట్రెండింగన.. మన నిత్యజీవితంలో జరిగే ప్రతివిషయాన్ని ట్రెండ్ చేయాలని తపన పడే మనస్తత్వం మనలో ఉంటుంది. దీనిపై సెటైరికల్‌గా చేసిన పాటే 'ట్రెండింగ్'.. ఈ పాటకు సంగీత దర్శకుడు రఘు కుంచె సంగీతం, లిరిక్స్, కాన్సెప్ట్ అందించి పాడి నటించటం విశేషం.. ఈ పాటకు కెవికె దర్శకత్వం వహించారు. శ్రీనందన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ టి.విజయలక్ష్మి నిర్మించిన ఈపాటకు



హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా విడుదల చేశారు. సీనియర్ హీరోయిన్ లయ, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్, లిరిసిస్ట్ చంద్రబోస్, దర్శకుడు అనిల్ కన్నెగంటి, కరుణకుమార్, రైటర్ లక్ష్మీభూపాల్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. రఘు కుంచె మాట్లాడుతూ, ఈపాటలో ఎక్కువగా ఫన్‌ఎలిమెంట్ ఉంటుందన్నారు. ప్రపంచలోని ఎన్నో విషయాలు మనం రోజూ చూస్తుంటామని, అందులో కొన్ని ట్రెండ్ అవుతాయన్నారు. కొన్నింటికి మాత్రం ట్రెండింగ్ అని పేరు పెట్టి దీన్ని ఎలా వైరల్ చేయాలని ప్రతిరోజు తపన పడుతుంటామన్నారు. అలాగే రోజు మనకు విన్పించే ట్రెండింగ్ అనే మాట ..ఇవన్నీచూసి తర్వాత ఇపుడున్న ట్రెండ్‌పై ఒక సాంగ్ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన రావటంతో ఈ పాటకు లిరిక్స్ రాయటం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ తదితరులు మాట్లాడారు.

## రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్

తెలుగు టెలివిజన్ కోసం గతంలోనూ ప్రస్తుతం రాస్తున్న రచయితలందరూ వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్నదే ది రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ (వాట్).. ప్రఖ్యాత సినీ, టివి రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా హైదరాబాద్ పుప్పాలగూడలోని తన కార్యాలయాన్ని వాట్‌కు ఉచితంగా అందించారు. శుక్రవారం కార్యాలయాన్ని మెగా నిర్మాత,




రచయిత, నటుడు నాగబాబు ప్రారంభించారు. ఇందులో ఆయన సభ్యత్వం కూడ తీసుకున్నారు. ఈసందర్భంగా నాగబాబు మాట్లాడారు. రచయితలకు ఆరోగ్యబీమా పథకం అమలుచేద్దామని దానికి తోడ్పాటు నిస్తానని అన్నారు.. వందమందికి పైగా ఉన్న ఈ అసోసియేషన్‌లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పెద్దల ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలిసి వారి ఆశీస్సులు తీసుకుంటామని అసోసియేషన్ ప్రధాన కార్యదరనఇశ జి.శశాంక, అధ్యక్షుడు కొమ్మనాపల్లి గణపతి తెలిపారు. త్వరలో సీనియర్ రచయితలను కూడ కలిసి సభ్వత్వం తీసుకుని, వృద్ధ రచయితలకు అండగా ఉండాలని, ప్రస్తుతం టివిలకు రాస్తున్న అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేస్తామని ఫౌండర్ ప్రెసిడెంట్ ఉషారాణి, అడ్వయిజర్ రవికొలికపూడి, కార్యవర్గం సభ్యులు అంజన్, ప్రభు, వెంకటేష్ బాబు, మహేంద్రవర్మ, ఫణికుమార్, రామారావు తెలిపారు.

## 6 నుంచి శ్రీకూర్మనాధుని డోలోత్సవాలు

గార, మార్చి 3 ప్రభాతవార్త




దశావతారాల్లో రెండవ అవతారం కూర్మావతారం. ఈ యాత్ర ప్రతి సంవత్సరం మాఘమాసంలో జరిగే ఈ యాత్ర మూడు రోజులు పాటు అత్యంత వైభవంగా జరుగునని ఆలయ ఈఓ జి.గునాధరావు తెలిపారు. 6వ తేదీ కామ దహనం, 7వ తేదీ పడియ సముద్ర స్నానాలు, 8వ తేదీన స్వామి వారి ఉయ్యాల సంబరం, 6వ తేదీ సోమవారం స్వామి వారి తిరువీధి, ఆ తర్వాత కామ దహనం, 7వ తేదీ సముత్స స్నానాలు, శ్వేత పుష్కరిణిలో స్నానాలు, 8వ తేదీన స్వామి వారికి ఉయ్యాల మండపంలో శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల ఉత్సవమూర్తులను ఊరేగింపు చేస్తారు. ఈ యాత్రకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా శ్రీకాకుళం సిఐ ఆధ్వర్యంలో గార ఎస్సై పి.మధుసూదనరావు బందోబస్తు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం నుంచి ఆర్టిసి వారు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు తెలిపారు.

## రేపటి నుంచి హనుమాన్ ఉత్సవాలు

సంతబొమ్మాళి, మార్చి 3 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో పంచముఖాంజనేయస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. కీర్తిశేషులు పప్పు భుజంగరావు ఆలయం నిర్మించి 23 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అత్యంత వైభవంగా వార్షికోత్సవం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలులో చండీహోమంతో పాటు కోలాటం, మహాఅన్న సమారాధన, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కిడ్నీ బాధితునికి 'స్పందన' సాయం

సంతబొమ్మాళి, మార్చి 3 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామానికి చెందిన కంబాల ముకుందరెడ్డికి స్పందన ఫౌండేషన్ శుక్రవారం ఆర్థికసాయం అందించారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న ముకుందరెడ్డి చికిత్స కోసం ఇబ్బంది పడుతున్న విషయం ఫౌండేషన్ సభ్యులకు తెల్సింది. ఈ మేరకు వారి ఇంటికి వెళ్లి 15వేల రూపాయలు తక్షణసాయం అందించి భవిష్యత్తులో మళ్లీ సాయం అందిస్తామని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పి వచ్చారు. ఇంత వరకు పలువురు మూత్రపిండ మార్పిడి వ్యక్తులకు సాయం చేయగా వారు ఆరోగ్యంగా ఉంటూ హాయిగా జీవితం గడుపుతున్నారని ముకుందరెడ్డి కూడా ఆరోగ్యవంతుడూ తిరిగి రావాలని స్పందన ఫౌండేషన్ అధ్యక్షులు షన్ముఖరావు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్పందన ఫౌండేషన్ అధ్యక్షులు షన్ముఖరావు, శివారెడ్డి, జయకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు రామాలయంలో డివిజనల్‌స్థాయి సమీక్ష సమావేశం

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు రామాలయంలో శుక్రవారం ఎస్‌డిఎ మరియు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణల ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వీరిరువురు మాట్లాడుతూ మార్చి నెలలో చేయబోయే పలు అంశాలపై చర్చించడం జరిగింది. పిఎండిఎస్‌కు అవసరమైన విత్తనాల కొనుగోలుకు అవసరమయ్యే నిధులు స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకుని ఆ కిట్స్‌ను ప్రకృతి రైతులకు అమ్మకాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో చీడ పీడల నుంచి కాపాడేందుకు అదే మాదిరిగా విత్తనం పాడవకుండా ఉండటానికి విత్తన గుళికలు తయారీ విధానంపై అవగాహన కల్పించడంతో పాటుగా నేరుగా విత్తన గుళికలు తయారు చేయించడం జరిగింది. ఈ విత్తన బంతులు ప్రతి ఒక్క సిబ్బంది వారి పరిధిలో ఉన్న రైతులచే తయారు చేయించాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా ఈ డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశానికి శ్రీకాకుళం డిపిఎం రేవతి కార్యక్రమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డిపిఎం రేవతి, ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్‌లు ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెదేపా రాష్ట్రకార్యదర్శి సాగర్

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పాల్గొన్నారు. ఈ మేరకు పలు కాలేజీల్లో పాఠశాలల్లో పాల్గొని పాఠశాల, ప్రభుత్వ కార్యాలయ సిబ్బందితో మరియు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను కలుసుకుంటూ సుమారుగా మొత్తం 55 మంది ఓటర్లని కలిసి వారందరికీ ఓటు వేసే విధానాన్ని తెలియజేశారు. అలాగే పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మొదట ప్రాధాన్యత ఇస్తూ ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడమైంది. ప్రచార కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 2021-22 ఆర్థిక సంవత్సరం పదిహేనో విడత సోషల్ ఆడిట్

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని 2021 ఏప్రిల్1 నుంచి 2022 మార్చి 31 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు సంబంధించి పదిహేనో విడత షోషల్ ఆడిట్ జరగనున్నట్లు కొత్తూరు ఎంపీడీఓ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ యం.పావని, ఉపాధిహామీ ఎపిఓ ఎన్.ప్రేమలతలు సంయుక్తంగా గురువారం స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోషల్ ఆడిట్ ప్రజావేదికను మండల కేంద్రంలో నిర్వహించ కూడదన్న నిబంధనల మేరకు జిల్లా కేంద్రంలో జిల్లా నీటియాజమాన్య పథక సంచాలకులు (డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్) సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆమె మరో ప్రకటనలో పేర్కొన్నారు.

## ద్రవ జీవామృతం తయారీ విధానంపై ప్రకృతి రైతులకు అవగాహన

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



కొత్తూరు మండలం శోభనాపురం గ్రామంలో పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ద్రవజీవామృతం విధానంపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం రాగి మినుము నువ్వులు పంటకు ద్రవ జీవామృతం పిచికారీ చేయడం ద్వారా నేలలో సూక్ష్మ జీవులు వృద్ధి చెంది మొక్కలకు కావల్సిన పోషకాలు లభిస్తాయని ఎంటి సూర్యనారాయణ రైతులకు తెలియజేశారు. వేసవి కాలంలో వర్షాలు లేకపోయినా సుమారు 15-20 రోజుల వ్యవధిలో మొక్కలకు అందించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంటి సూర్యనారాయణ ఐసిఆర్‌పి చిన్నమ్మి ప్రకృతి వ్యవసాయ రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ మహిళా రైతులు కూడా హాజరయ్యారు.

## అర్ధాంతరంగా పాఠశాలలను మూసేస్తే క్రిమినల్ చర్యలు

ఆమదాలవలస, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని అక్కివరం పరిధి, కొత్తరోడ్ జంక్షన్‌లో ఉన్న వెలోసిటీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో వందలాది మందితో అర్ధాంతరంగా పాఠశాలను మూసివేసే చర్యల్లో భాగంగా తరగతులు నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శుక్రవారం పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రులు, విద్యార్థులు, యాజమాన్యంతో చర్చించారు. అక్కడే ఉన్న మండల విద్యాశాఖాధికారి రామారావు, కరస్పాండెంట్ బమ్మిడి రమేష్ నుంచి స్కూల్ గుర్తింపు పత్రాలు ఎన్ని తరగతుల వరకు ఉన్నాయి, ఇప్పటి వరకు ఎన్ని సార్లు విద్యాశాఖాధికారులు, వార్డు సచివాలయం మహిళా సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులు సందర్శించారు. ఎంత మంది ఉపాధ్యాయులున్నారు, విద్యాశాఖాధికారులకు ఎన్ని ఫిర్యాదులు అందాయి, వీటిపై ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఎటువంటి భరోసాను కల్పించారు తదితర విషయాలపై సమాచారం సేకరించారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ అర్ధాంతరంగా విద్యాసంవత్సరం పూర్తికాకుండా స్కూల్ మూసివేసే చర్యలు గానీ యాజమాన్యం తీసుకుంటే వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేసేలా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే ఈ విద్యాసంవత్సరం పూర్తిగా ముగిసే వరకు ఉపాధ్యాయులను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. విద్యాసంవత్సరం చివరిరోజు వరకు ప్రతీ రోజు విద్యాశాఖ అధికారులు, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, సంక్షేమ కార్యదర్శులు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల శాతంతో కూడిన పూర్తి సమాచారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు అందించాల్సిందేనని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఏ విద్యార్థి విద్యా సంవత్సరం కోల్పోకుండా జిల్లా అధికారులను జాగృత పరిచి పూర్తి భరోసాను కల్పించేందుకు తాము ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తోటాడ సర్పంచ్ మెట్ట శారద ఫిర్యాదు చేశారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేసి తరగతులను నిర్వహించకపోవడం వలన విద్యార్థులు చదువులపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి స్కూల్స్ నిర్వహించడానికి ఆస్కారం లేకుండా బాలల హక్కుల పరిరక్షణ పరిధిలో ఉన్న చట్టాలను ఉపయోగించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో శ్రీకాకుళం జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ, బాలల సంఘాల నాయకులు కె.శ్రీనివాస్, మొదలవలస వాసుదేవకుమార్, బి.రమేష్, సచివాలయాల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జలుమూరులో యుటిఎఫ్ నూతన కార్యవర్గం

జలుమూరు, మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో యుటిఎఫ్ మండల శాఖ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి పరిశీలకులు జి.రాము, కె.వైకుంఠరావు తెలిపారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా ఎన్.వి.హర్షవర్ధన్, ఎన్.పురుషోత్తమ రావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కార్యదర్శులుగా యు.రామారావు, ఎం.రాజారావు, జి.ఉమాశంకర్, భాస్కరరావు, రమాదేవి, శాంతికుమారి, గౌరవ అధ్యక్షులుగా ఎస్.వెంకటరావు (గిరి), సహాయ అధ్యక్షులు కె.రాజారావు, కూన జ్యోతి, ట్రెజరర్‌గా మూల రమణ ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా కౌన్సిలర్లుగా అప్పలసూర్యనారాయణ, సిహెచ్.వెంకటేశ్వర్లు, కె.వైకుంఠరావు, బి.అప్పయతదితరులు ఎన్నిక కాబడ్డారని తెలియజేశారు.

## ఘనంగా సీతారామ, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

జలుమూరు/నరసన్నపేట, మార్చి 3 ప్రభాతవార్త



నరసన్నపేట మండలంలోని నడగాం గ్రామంలో వెలసియున్న శివకేశవులకు అభేదముగా ఒకే రోజున సీతారామ కళ్యాణం, పార్వతీపరమేశ్వరుల కళ్యాణం శుక్రవారం ఏకాదశి రోజున స్వామి వారుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం నుంచి శనివారం వరకు స్వామి వారుల కళ్యాణ మహోత్సవంలు సందర్భంగా శుక్రవారం యావన్మంది భక్తులు, కళ్యాణంకు సుమారు 50 మంది దంపతులు కంకణం కట్టుకుని వారి కృపకు పాత్రులైనారు. అదే రోజు అన్న ప్రసాద వితరణ (నారాయణసేవ) చేశారు. ఈ కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ జ్యోష్యుల కూర్మనాధశర్మ (పాలకొండ) వారి ఆధ్వర్యంలో రామాలయ అర్చకులు బ్రహ్మశ్రీ నేతేటి గోవిందరాజు శర్మ, శివాలయ అర్చకులు శివశ్రీ కొమ్మూరి లింగరాజుస్వామి, పర్యవేక్షణలో గ్రామ పురోహితులు, బ్రహ్మశ్రీ బాహుపల్లి ప్రసాద్‌శర్మ బ్రహ్మోత్సమును నిర్వహించారు. మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమాలను సర్పంచ్ లుకలాపు రవి, శిల్పా, మధు అధ్యక్షతన గ్రామ పురజనులు నిర్వహించారు.

## ఆటపాటలతో సందడి

జలుమూరు, మార్చి 3 ప్రభాతవార్త



కెజిబివి కళాశాలలో గురువారం ఫేర్‌వెల్‌పార్టీ ఆటపాటలతో సందడిగా జరిగిందని ఎంపిపి వాన గోపి తెలిపారు. ఈ కార్యక్రమానికి కెజిబివి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శారదాకుమారి అధ్యక్షతన జరిగింది. 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రథమ సంవత్సర ఇంటర్ విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఇఓ బి.మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని అలా ఉన్నప్పుడు తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు వస్తుందని తెలిపారు. ఎంపీపీ వాన గోపి, కెజిబివి కళాశాల ఆవరణలో పచ్చనిచెట్టు ప్రగతికి మెట్టు అనే నినాదానికి నిదర్శనంగా పచ్చని మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో కళాశాల ఆవరణలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గారావు, మండల సలహాదారు పైడి విఠల్‌రావు, కోన చినదాము, దుర్గాబాయి, విద్యార్థులు, సిఆర్‌పి వైకుంఠరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఇంటింటా ముమ్మర ప్రచారం

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఓండ్రుజోల గ్రామ సచివాలయం పరిధిలోని గులివిందలపేట గ్రామంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గులివిందలపేటలో ఉన్న విశ్రాంత విద్యాశాఖాధికారి మరియు సబ్ రిజిస్టర్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరికొందరు గ్రాడ్యుయేట్ ఓటర్లను శుక్రవారం కొత్తూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణతో పాటు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చింతాడ సత్యం గ్రామపెద్దలు ముమ్మరంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ మేరకు గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి తిరుగుతూ వారి అమూల్యమైన ఓటును పార్టీ అభ్యర్థి సీతారాం సుధాకర్‌కు వేయాలని ఈ సందర్భంగా ఇతరులను అభ్యర్థించారు. కార్యక్రమంలో మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు కూడా ఉన్నారు.

## సంతబొమ్మాళిలో వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణం

సంతబొమ్మాళి, మార్చి 3 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులచే స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను సంతబొమ్మాళి పురవీధుల్లో తిరువీధి నిర్వహించి విఘ్నేశ్వరపూజ, పుణ్యావచన, అంకురార్పణ కార్యక్రమం చేశారు. సంతబొమ్మాళి పండితులు బంకుపల్లి వెంకన్నబాబు ఆధ్వర్యంలో వేద పండితులు స్వామి వారి కళ్యాణం జరిపించారు. కోటబొమ్మాళి వాస్తవ్యులు బోయిన గోవిందరాజులు దంపతుల సౌజన్యంతో ప్రతి ఏటా ఈ స్వామి వారి కళ్యాణం దగ్గరుండి జరిపించడం విశేషం. అలాగే గ్రామస్తులు, వందలాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ కళ్యాణంను తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విద్యార్థులలో అభ్యసనా ఫలితాలను మెరుగ్గా చేసేలా లీడ్ లక్ష్యం

సరుబుజ్జిలి, మార్చి 3 ప్రభాతవార్త

దేశంలో అతిపెద్ద స్కూల్ ఎడ్యుటెక్ యూనికాన్ ఆంధ్రప్రదేశ్‌లో అభ్యసనా ఫలితాలు మార్చుతూ మరియు స్టూడెంట్ కాన్ఫిడెన్స్‌ను నిర్మిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించచారు. అంతర్జాతీయ ప్రమాణాలు గల పాఠ్య ప్రణాళికతో, మల్టీ మోడల్ బోధన అభ్యసన పద్ధతులతో మరియు టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలతో ఎన్ఈపి 2020కి అనుగుణమైనది లీడ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్నారు. లోతుగా కాన్సెప్టులను అర్థం చేసుకోవడంలో, అన్ని సబ్జెక్టులలో నైపుణ్యం సాధించడంలోనూ విద్యార్థులకు తోడుగా నిలుస్తోందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని లీడ్ అనుసంధానిత స్కూల్‌లలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో, కోవిడ్ సంబంధిత సవాళ్లు ఉన్నా సరే, దాదాపు 20 శాతం మేర స్టూడెంట్ అభ్యసన ఫలితాలను మెరుగు చేయగలిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 240కి పైగా స్కూళ్లలో లీడ్ యొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం ఇప్పటికే అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 90వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అంతకు మించి 2500 ప్లస్ మందికి పైగా టీచర్లు ఇప్పటికే లీడ్ ద్వారా శిక్షణ పొంది సర్టిపై అయ్యారని చెప్పారు.

## నత్తనడకన సాగుతున్న రీసర్వే

మందస, మార్చి 3 ప్రభాతవార్త

మందస మండలంలోని రెవెన్యూ అధికారులు రీసర్వేను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది కానీ అధికారులు దీనికి పూర్తి భిన్నంగా ఉన్నారు. రెండు నెలల క్రితం సర్వే అయిన భూములను ఈనాటికి కూడా రైతులకు సర్వే బౌండరీ యాక్ట్ 9(2) ప్రకారం ఇప్పటి వరకు నోటీసులు అందజేయలేదు. మరియు గ్రామస్తులు ఈ భూసమస్యలు పరిష్కరించుకోవడానికి సచివాలయాలు చుట్టూ పనులు మానుకుని కొంత మంది ప్రైవేటు ఉద్యోగులు ఆఫీసు సెలవులు పెట్టుకుని తిరుగుతున్నా కనీసం సచివాలయ రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదు. దీనిపై ఎమ్మార్వో ఒక విధంగా గ్రామస్థాయి రెవెన్యూ అధికారులకు మరియు సర్వేయర్లుకు ఆదేశాలు జారీ చేసి తొందరగా రైతులు యొక్క సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరుకుంటున్నారు. దీనిపైన అవసరమైతే రైతులు కలెక్టర్ ఆఫీసుకు ఫిర్యాదు చేస్తామని కూడా తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశ్యంతో సచివాలయాలు స్థాపించినప్పటికీ ఉద్యోగులు తీరు ఏ మాత్రం మారడం లేదు.

## తమ జీతాలు చెల్లించాలంటూ పారిశుధ్య కార్మికులు బిక్షాటన

పాతపట్నం, మార్చి 3 ప్రభాతవార్త




తమ జీతాలను చెల్లించాలంటూ పాతపట్నం మేజర్ పంచాయతీలోని పారిశుధ్య కార్మికులు గ్రామంలో బిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో శుక్రవారం తమ నిరసనను తెలియజేశారు. ప్రతిరోజూ గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చెత్తను శుభ్రం చేస్తూ పారిశుధ్య పనులు చేసే తమకు కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్న సంబంధిత అధికారులు తమకు న్యాయం చేసి వెంటనే బకాయిలు ఉన్న జీతాలను ఇవ్వాలని వారు కోరారు. జీతాలు అందక కుటుంబ పోషణ రోజురోజుకూ భారమవుతున్న తరుణంలో రోడ్డు మీదకి వచ్చి బిక్షాటన చేస్తేనే అధికారులు కరుణిస్తారేమోనని తమ నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు వారు వాపోయారు. అయితే నియోజకవర్గం కేంద్రంలో పారిశుధ్య కార్మికులు ఈ విధంగా జీతాల కోసం రోడ్డు ఎక్కడం చూసి విపక్షాలు, స్థానిక ప్రజలు ప్రభుత్వ అధికారులపై పెదవి విరుస్తున్నారు.

## 'వేపాడ' గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 3 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ కోరారు. శుక్రవారం కొత్తపేటలోని ఓ కళ్యాణ మండపంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్సీ గెలుపుతోనే రానున్న రోజుల్లో జరుగనున్న సాధారణ ఎన్నికల గెలుపుకు నాంది కావాలన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరిని టీడీపీ అభ్యర్థి గురించి మరియు ఎన్నికల సమయంలో ఓటు వినియోగించుకోవల్సిన విధానం పట్ల అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను ప్రతి ఏడాది విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్ గూర్చి ఓటర్ల వద్ద ప్రస్తావించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, నంబాళ్ల శ్రీనివాస్, మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్న వారిలోఉన్నారు.కురుడు పంచాయతీలోమండలంలోని కురుడు పంచాయతీలో టీడీపీ సీనియర్ కార్యకర్త నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తరపున ప్రచారం చేపట్టి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో గంగు సుదర్శనరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, బోర నాగభూషణరావు, మెండ వీరాస్వామి, శశి తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## చీమలవలసలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

ఆమదాలవలస, మార్చి 3 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రోగ్రాం ద్వారా సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబడ్స్ మన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జి.లలితకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్‌వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

## కొత్తూరు పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన టెక్కలి సబ్‌కలెక్టర్

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌ను టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన ర్యాప్ సరిగా లేదని సంబంధిత అధికారులపై సబ్‌కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అన్ని రకాల సౌకర్యాలు శనివారంనాటికి పూర్తవ్వాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారని తెలిసింది. లేని పక్షంలో చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరికలు జారీ చేసినట్లు కూడా తెలుస్తోంది. దీంతోపాటు నేరడి మాతల గ్రామాల్లోని పలు భూసమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట కొత్తూరు తహశీల్దార్ పి.బాల, కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్, ఎస్సై, డిప్యూటీ తహశీల్దార్ బాణం వెంకటరమణ, మండలసర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

బూర్జ, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని పెద్దపేట గ్రామం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కడగల మన్మధరావు (42) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం మన్మధరావు బహిర్భూమికి వెళ్తుండగా శ్రీకాకుళం నుంచి స్కూటీపై ఇద్దరు ఫోటోగ్రాఫర్లు ఒక పెళ్లికి హాజరు కావడానికి పార్వతీపురం వెళ్తుండగా ఆయన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. శుక్రవారం వేకువజామున 5 గంటల సమయంలో పొగమంచు దట్టంగా ఉండడం వలన వాహనదారులకు బహిర్భూమికి కూర్చున్న వ్యక్తి కనిపించకపోవడంతో ఢీకొనడం జరిగింది. వాహనదారులు కూడా గాయపడ్డారు. స్థానికులు స్పందించి వెంటనే 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కవ వైద్యులు పరీక్షించి ఇప్పటికే ప్రాణం కోల్పోయిందని స్పష్టం చేశారు. ఎస్సై అశోక్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెంటనే పాలకొండ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎబిసిపేటలోని తోటలో వ్యక్తి మృతి

బూర్జ, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని ఎబిసి పేట (కోనంపేట) గ్రామానికి సమీపంలో ఉన్న మామిడితోటలో గురువారం సాయంత్రం నీలంపేట గ్రామానికి చెందిన జమ్మాన సుదర్శన్ (32) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం ఎబిసి పేట గ్రామానికి సమీపంలో ఉన్న మెట్ట వద్ద తోటలో పరిసర గ్రామాల నుంచి జూదగాలు అక్కడికి చేరుకుని పేకాట ఆడుతున్నారు. ఈ పేకాటలో మృతి చెందిన సుదర్శన్ ఓవిపేట గ్రామానికి చెందిన అన్నెపు రమణమూర్తి అనే హోంగార్డ్ పేకాట ఆడుతుండగా వారి ఇరువురి మధ్య వాగ్వాదం మొదలుకుని కొట్లాటకు దారి తీసిందని, తగలరాని చోట బలమైన గాయం కావడంతో సుదర్శన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ హత్యలో మరి కొంత మంది పేకాటరాయులు కూడా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బూర్జ ఎస్సై అశోక్‌బాబు ఘటనా స్థలానికి తమ సిబ్బందితో చేరుకుని మృతుని గాయాలను పరిశీలించారు. దీనిక గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకుంటున్నారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం పాలకొండ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం డిఎస్‌పి, ఎస్సై పాలకొండ ఆసుపత్రికి వెళ్లి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిని గెలిపించండి

కవిటి, మార్చి 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తెలుగుదేశం పార్టీ బలపర్చిన వేపాడ చిరంజీవిని గెలిపించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు కోరారు. రాజపురం మోడల్ స్కూల్ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, కవిటి ఎస్‌విజె, కళ్యాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలుర జూనియర్‌కళాశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాన సత్యన్నారాయణ, ఎమ్మెల్యే బెందాళం అశోక్, నియోజకవర్గ పరిశీలకులు సత్యబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో జెసిఐ

కవిటి, మార్చి 2 ప్రభాతవార్త



స్థానిక జెసిఐ స్వచ్ఛంద సంస్థ సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతుందని జోన్ ట్రైనర్ ఉట్టి రాజేష్ కుమార్ అన్నారు. జెసిఐలో చేరి సేవలందించాలని రోటరీక్లబ్ హాలులో శిక్షణ ఇచ్చారు. 35 మంది సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు స్వరూప్‌కుమార్, జోన్‌ఉపాధ్యక్షులు అనుదీప్, జోషఫ్, ఢిల్లేస్, నవీన్‌కుమార్, రోహిత్, దినేష్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

ఇచ్ఛాపురం, మార్చి 3 ప్రభాతవార్త



ఉత్తరా ంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణిలు కోరారు. ఈ మేరకు 7 మరియు 8 వార్డుల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లును కలిశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జెఎసి కన్వీనర్ సాలిన ఢిల్లీ, తాడి ఆదిరెడ్డి, పత్తి అన్వేష్, పిలక విజయ్‌కుమార్, మధుమూర్తి, పిలక సంతు, సుగ్గు ప్రేమ్‌కుమార్, టెంక లోకేష్, బలివాడ ప్రకాష్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు. 16వ వార్డు పరిధిలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్ పేరునకు ఎదురుగా ఒకటి అంకె వేసి గెలిపించాలని, ఓటు వేసే విధానాన్ని వివరించారు.

## జనసేన పార్టీలో చేరిన శ్రీను గురుస్వామి

ఇచ్ఛాపురం, మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక ధర్మశాస్త్ర అయ్యప్ప ధర్మపీఠం శ్రీను గురుస్వామి (భవర్తి శ్రీను) జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ నాయకులు దాసరి రాజు ఆయనకు పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ సమయంలో కీలకంగా పని చేసిన శ్రీను నీలాపు పటేల్ తదితరులతో కలిసి పని చేశారు. క్రియాశీలక సభ్యత్వం పొంది జనసేన పార్టీ గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు.

## యోగేశ్వరరావు సేవలు మరువలేనివి

కోటబొమ్మాళి, మార్చి 3 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి ఇఓగా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన స్వర్గీయ రఘుపాత్రుని యోగేశ్వరరావు సేవలు మరువలేనివని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో పని చేసేవాడని సెలవు దినంలో కూడా విధులు నిర్వహించారన్నారు. ప్రతి ఉద్యోగి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తగుజాగ్రత్తలు తీసుకుని ప్రయాణించాలని వారు కోరారు. ప్రభుత్వపరంగా మృతుని కుటుంబానికి రావల్సినవన్ని త్వరగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపురామారావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, లకందిడ్డి సర్పంచ్ ప్రతినిధి బమ్మిడి గణపతిస్వామి, ఎస్.వినోద్, ఇఓఆర్‌డి టి.రాజారావు, కార్యదర్శులు కృష్ణారావు, నరేష్, రామకృష్ణలతో పాటు మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

4-3Pg10exHNWMJQE:Layout 1 3/4/23 12:56 AM Page 1



# ఒలింపిక్స్ రికార్డు బ్రేక్ చేసిన ఇండియన్ అథ్లెట్!



**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ జంప్స్ 2023 పోటీల్లో తమిళనాడు లాంగ్ జంపర్ జెస్విన్ అల్డ్రీన్ సరికొత్త రికార్డు సృష్టించాడు. కర్ణాటకలోని బళ్లారి వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో అల్డ్రీన్ 8.42 మీటర్ల దూరం దూకి నేషనల్‌తో పాటు వరల్డ్ రికార్డు నమోదు చేశాడు. తొలి ప్రయత్నంలో 8.05 మీటర్లు, రెండో ప్రయత్నంలో 8.26 మీటర్లు దూకిన జెస్విన్ ఆల్డ్రీన్, మూడో ప్రయత్నంలో 8.42 మీటర్లు దూకాడు. ఇది ఆసియా చరిత్రలో అయిదో రికార్డు కాగా వరల్డ్ లాడర్‌లోనూ చోటు దక్కించుకుంది. అంతేకాకుండా టోక్యో ఒలింపిక్స్‌లో లాంగ్ జంప్ పోటీల్లో స్వర్ణం సాధించిన గ్రీకు లాంగ్ జంపర్ మిల్టియాదిస్ టంటోగ్లో రికార్డును కూడా జెస్విన్ అధిగమించాడు.

ఒలింపిక్స్‌లో గ్రీకు లాంగ్ జంపర్ 8.41 మీటర్లు దూకి స్వర్ణం సాధించాడు. ఈ ఘనతను తమిళనాడు లాంగ్ జంపర్ 8.42 మీటర్లతో అధిగమించాడు. 2019 తర్వాత 8.40 మీటర్లు అందుకున్న మొట్టమొదటి ఆసియా అథ్లెట్‌గా జెస్విన్ అల్డ్రీన్ గుర్తింపు పొందాడు. గత మూడేళ్లలో 8.40 మీటర్ల దూరాన్ని దూకిన అయిదో అథ్లెట్‌గా కూడా నిలిచాడు. 7.85 మీటర్లు దూకిన మహ్మద్ యెహియా సిల్వర్ మెడల్ దక్కగా 7.77 మీటర్ల దూరం దూకి మూడో స్థానంలో నిలిచిన రిషబ్ రిషీశ్వర్ బ్రాంజ్ మెడల్ అందుకున్నాడు. ఇక గతేడాదే నేషనల్ రికార్డు బ్రేక్ చేయాలని అనుకున్నానని జెస్విన్ తెలిపాడు. అప్పుడు సాధ్యం కాకపోవడంతో మరింత కసిగా ప్రిపేర్ అయి ఇప్పుడు అధిగమించానని తెలిపాడు.

ఈ ఘనతను అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చాడు. 2022 ఫెడరేషన్ కప్ ఈవెంట్‌లో 8.36 మీటర్లు దూకిన మురళీ శ్రీశంకర్, లాంగ్ జంప్ ఈవెంట్స్‌లో నేషనల్ రికార్డు నెలకొల్పాడు. ఆ రికార్డును 0.5 మీటర్ల తేడాతో జెస్విన్ అల్డ్రీన్ బ్రేక్ చేశాడు. కజకిస్థాన్‌లో జరిగిన 2023 ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో 7.97 మీటర్లు దూకి రజతం గెలిచిన జెస్విన్ అల్డ్రీన్, ఆ తర్వాత వరుసగా విఫలమై కామన్వెల్త్ గేమ్స్ 2022 జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.



# రేపటి నుంచి ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ గడ్డపై శనివారం నుంచే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 మ్యాచ్‌లు ప్రారంభం కాబోతున్నాయి. టోర్నీలో మొత్తం అయిదు జట్లు పోటీపడుతుండగా మార్చి 4 నుంచి మార్చి 26 వరకు మ్యాచ్‌లు జరుగనున్నాయి. భారత కాలమాన ప్రకారం మ్యాచ్‌లు మధ్యాహ్నం 3:30 గంటలకు, రాత్రి 7:30 గంటలకు మొదలవుతాయి. అన్ని మ్యాచ్‌లను ముంబయిలోనే భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహించబోతోంది. డబ్ల్యుపిఎల్ 2023 సీజన్ 18 రోజులపాటు జరగనుండగా మొత్తం 22 మ్యాచ్‌లు ఉన్నాయి. ఇందులో డబుల్ హెడర్ మ్యాచ్‌లు నాలుగు మాత్రమే. మార్చి 4 నుంచి మార్చి 21 వరకు లీగ్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం మార్చి 24న ఎలిమినేటర్, మార్చి 26న ఫైనల్‌తో టోర్నీ ముగియనుంది. ముంబయిలోని డివై పాటిల్, బ్రబౌర్న్ స్టేడియంలోనే మ్యాచ్‌లన్నీ జరగనున్నాయి. టోర్నీలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, యుపి వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ రూపంలో అయిదు జట్లు పోటీ పడబోతున్నాయి. ప్రతి జట్టు లీగ్ దశలో ఎనిమిదేసి మ్యాచ్‌లను ఆడుతుంది. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కి వెళ్లనుండగా రెండు, మూడో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆడతాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్లో పోటీపడుతుంది. ముంబయి ఇండియన్స్ టీమ్‌ని కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ నడిపించనుండగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కి కెప్టెన్‌గా స్మృతి మంధాన ఎంపికైంది. అలానే ఢిల్లీ క్యాపిటల్స్‌కి మెక్‌లానింగ్, గుజరాత్ టైటాన్స్‌కి బెత్ మూనీ, యుపి వారియర్స్‌కి హీలీ కెప్టెన్‌గా సెలెక్ట్ అయ్యారు. శనివారం జరిగే ఫస్ట్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. డబ్ల్యుపిఎల్ 2023 సీజన్ మ్యాచ్‌లు వయాకామ్ 18 ఛానల్‌లో ప్రసారం కానున్నాయి.

# ఇండోర్ టెస్ట్‌లో రోహిత్ శర్మకు ఘోర అవమానం!



**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఘోర అవమానం జరిగింది. సొంత అభిమానులే రోహిత్ శర్మపై నోరుపారేసుకున్నారు. బాడీ షేమింగ్ కామెంట్స్ చేశారు. మూడో టెస్ట్‌లో భారత్ ఓడిపోవడాన్ని తట్టుకోలేకపోయిన అభిమానులు వడాపావ్ అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డవ్వడంతో వైరల్‌గామారింది. టీమిండియా కెప్టెన్ అయిన రోహిత్‌ను అవమానించడాన్ని క్రికెట్ అభిమానులు తప్పుబడుతున్నారు. ఈ తరహా వ్యాఖ్యలతో మనల్ని మనమే కించపరుచుకోవడమని మండిపడుతున్నారు. మూడో టెస్ట్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీలోనూ విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో కుహ్నామన్ బౌలింగ్‌లో స్టంపౌటైన రోహిత్ రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లయన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే తొలి టెస్ట్‌లో రోహిత్ శర్మతో పాటు మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. చతేశ్వర్ పుజారా ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరిపోరాటం చేయగా అతనికి అండగా ఎవరూ నిలవలేకపోయారు. ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోవడాన్ని సహించలేకపోయిన అభిమానులు రోహిత్ శర్మపై నోరు పారేసుకున్నారు. ఇక రోహిత్‌ను ఫ్యాన్స్ బాడీ షేమింగ్ చేయడం ఇదే తొలిసారి. గతంలోనూ అనేకసార్లు అతన్ని వడపావ్ అంటూ ట్రోల్ చేశారు. ఫిట్‌నెస్ విషయంలో కాస్త కేర్‌లెస్‌గా ఉండే రోహిత్ తనకు ఇష్టమైన వడాపావ్‌ను బాగా తింటాడనే ఉద్దేశంతో కామెంట్స్ చేశారు. 76 పరుగుల లక్ష్యంతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 18.5 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 78 పరుగులు చేసి విజయాన్నందుకుంది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా సిల్వర్ డక్‌గా వెనుదిరిగినా ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్ అటాకింగ్ గేమ్‌తో విజయ లాంఛనాన్ని పూర్తి చేశారు. భారత బౌలర్లలో అశ్విన్ ఒక్కడే ఒక వికెట్ తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 109 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసి 88 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. రెండో ఇన్నింగ్స్‌లోనూ విఫలమైన భారత్ 163 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ మాథ్యూ కుహ్నేమన్ అయిదు వికెట్లతో భారత్‌ను దెబ్బతీస్తే రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లయర్ 8 వికెట్లతో పతనాన్ని శాసించాడు.

# పిచ్‌ల విషయాన్ని భారత్ మరిచిపోయినట్లుంది

## ఇండోర్ పిచ్‌పై ఆసీస్ లెజెండ్ చురకలు

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ తయారుచేస్తున్న పిచ్‌లపై మరోసారి చర్చ మొదలైంది. ఇండోర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పిచ్ స్పిన్‌కు చాలా సహకారం అందించింది. దానికితోడు ఒక ప్యాటర్న్ లేని బౌన్స్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. దీనిపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ ఛాపెల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ ఇంత భయంకరమైన స్పిన్ పిచ్‌లు తయారుచేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించాడు. అలాగే మూడో టెస్టులో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ట్రావిస్ హెడ్ గురించి కూడా మాట్లాడాడు. తొలి టెస్టులో ఆసీస్ మేనేజ్‌మెంట్ అతన్ని పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. నాగ్‌పూర్ టెస్టులో ట్రావిస్ హెడ్‌ను పక్కన పెట్టడం వెర్రి పని. అది నాన్ సెలెక్షన్ స్టుపిడిటీ. అయితే ఆ తర్వాత కనీసం తమ పొరపాటు గుర్తించి తప్పు సరిదిద్దుకున్నారు. భారత్ కూడా తమ విధానాల్లో పొరపాటును గుర్తించాలి. అదే వాళ్లకు అనుకూలంగా ఉండే పిచ్‌లు తయారుచేసుకోవడం. ఈ తప్పును కూడా సరిదిద్దుకుంటే బాగుంటుంది అని చాపెల్ అన్నాడు. తొలి రెండు టెస్టుల్లో అద్భుతంగా ఆడిన భారత జట్టు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని రిటైన్ చేసుకుంది. అయితే తాము పన్నిన స్పిన్ ఉచ్చులో తామే పడ్డ టీమిండియా మూడో టెస్టులో దారుణంగా ఓడింది. ఇప్పటి వరకు ఈ సిరీస్‌లో జరిగిన మూడు టెస్టులు రెండున్నర రోజుల్లోనే ముగిశాయి. దీంతో అభిమానులు కూడా సంతోషంగా లేరు. దీనిపై మాట్లాడిన ఛాపెల్ ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు టెస్టు సిరీస్‌లు గెలిచామని వాళ్లు మర్చిపోయారా? క్యురేటర్ తప్ప మిగతా అడ్మినిస్ట్రేటర్లు, ఆటగాళ్లు, కోచ్‌లు ఏం చేస్తున్నారు. పిచ్ ఎలా ఉండాలో వాళ్లు ఎందుకు చెప్పున్నారు? అని ప్రశ్నించాడు. భారత్‌లో మరీ దారుణంగా స్పిన్ అయ్యే పిచ్‌లు తయారుచేస్తుండటంపై క్రీడాభిమానులు కూడా అంత సంతోషంగా లేరు. అయిదు రోజులకు టికెట్ కొనుక్కొని వస్తే మ్యాచ్‌లు కనీసం మూడు రోజులు కూడా జరగకపోవడంపై వాళ్లు కూడా అసంతృప్తిగానే ఉన్నారు. ఇండోర్ స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చిన కొందరు అభిమానులు ఇదే విషయాన్ని ప్రశ్నిస్తూ ప్లకార్డులు పట్టుకున్నారు. నాలుగు, అయిదు రోజుల టికెట్లు ఎందుకు అమ్ముతున్నావ్ బిసిసిఐ? వాటిని అమ్మడం ఆపెయ్ అని రాసి ఉన్న ఆ ప్లకార్డులు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చివరిదైన అహ్మదాబాద్ టెస్టులో అయినా పిచ్ మారుస్తారా? లేక అది కూడా ఇంతేనా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.

# 'ఆ నోబాల్ కొంప ముంచింది'!



**న్యూఢిల్లీ:** స్వదేశంలో టీమిండియా టెస్టుల్లో ఓడిపోవడం అరుదైన విషయం. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో భారత్ ఓటమిపాలైంది. టీమిండియా టెస్టు చరిత్రలో అత్యంత ఘోర పరాజయాల్లో ఇండోర్ టెస్టు కూడా ఒకటిగా నిలిచిపోతుంది. ఈ టెస్టులో టర్నింగ్ పాయింట్ ఏమిటన్నది క్రికెట్ దిగ్గజం, వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ వివరించాడు. జడేజా విసిరిన ఓ నోబాల్ కొంపముంచిందని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ఆడేటప్పుడు మార్నస్ లబుషేన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడు ఖాతా తెరవకముందే జడేజా బౌలింగ్‌లో అవుటైనా, జడేజా విసిరింది నోబాల్‌అని టీవి అంపైర్ తేల్చాడు. దాంతో లబుషేన్ బతికి పోయాడు. అతడు వ్యక్తిగతంగా 31 పరుగులు చేయడంతో పాటు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఎంతో విలువైన 96 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మ్యాచ్‌లో టీమిండియా పట్టు కోల్పోయింది ఇక్కడే. ఆ బంతి గనుక నోబాల్ కాకపోయుంటే లబుషేన్ సున్నా పరుగులకే అవుటై ఉండేవాడు. అందుకే జడేజా విసిరిన ఆ నోబాల్ టీమిండియా ఓటమికి కారణమైందని చెబుతాను అని గవాస్కర్ వివరించారు. ఇండోర్ టెస్టులో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే అనూహ్యంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసి కీలక ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో పుజారా అర్ధసెంచరీ సాయంతో టీమిండియా 163 పరుగులు చేయగలిగింది. ఆసీస్ ముందు 76 పరుగుల స్వల్ప లక్ష్యం నిలవగా 1 వికెట్ నష్టానికి ఛేధించిన ఆసీస్ 9 వికెట్లతేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది.

# 5 మిలియన్లకు చేరిన టాటా మోటార్స్ ఉత్పత్తి


**న్యూఢిల్లీ, మార్చి 3:** భారతీయ వాహన తయారీ దిగ్గజం టాటా మోటార్స్ 1998 నుంచి, ఇప్పటి వరకు కూడా అధిక ప్రజాదరణ పొందుతూ మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. ఇటీవల కంపెనీ ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని కంపెనీ శుక్రవారం వెల్లడించింది. టాటామోటార్స్ 1998 నుంచి ఇప్పటి వరకు ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో 5 మిలియన్లకు చేరుకుంది. గత 2.5 సంవత్సరాలలో ఒక మిలియన్ వాహనాలను ఉత్పత్తి చేసినట్లు, ఆ తర్వాత 2004లో ఒక మిలియన్, 2010లో రెండవ మిలియన్‌ను సాధించి, 2015లో 3 మిలియన్ల మార్కును చేరుకుంది. 2020 నాటికి కంపెనీ 4 మిలియన్ వాహనాలను ఉత్పత్తి చేసింది. మొత్తం ప్యాసింజర్ కార్ల ఉత్పత్తిలో ఎట్టకేలకు 5 మిలియన్ మార్కుని చేరుకుంది. టాటా మోటార్స్ చరిత్రలో ఈ రోజు మరచిపోలే నిది. కంపెనీ ఇలాంటి గొప్ప రికార్డ్స్ సాధించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ అండ్ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు.



గత కొంత కాలంలో ప్రపంచం కరోనా మహమ్మారి కోరల్లో నలుగుతున్న సమయంలో, సెమీకండక్టర్ చిప్ కొరత ఉన్నప్పటికీ కంపెనీ ఈ 5 మిలియన్ ప్రొడక్షన్ రికార్డ్ కైవసం చేసుకుంది. ఈ రికార్డ్ సృష్టించడానికి కారకులైన ఉద్యోగులకు, కస్టమర్లకు కంపెనీ కృతజ్ఞతలు తెలిపింది. 5 మిలియన్ల ఉత్పత్తి మైలురాయిని చేరుకున్న సందర్భంగా టాటా మోటార్స్ భారతదేశంలోని కస్టమర్‌లు, ఉద్యోగుల కోసం ఒక వేడుక ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఇందులో భాగంగానే కంపెనీ తమ తయారీ ప్రదేశాలు, ప్రాంతీయ కార్యాలయాల్లో నెలరోజుల పాటు వేడుకలను కొనసాగిస్తుంది.

# బెంగళూరులో ఫాక్స్‌కాన్ పెట్టుబడులు!

**బెంగళూరు, మార్చి 3:** భాగస్వామి ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ స్థానిక ఉత్పత్తిని పెంచడానికి భారతదేశంలో ఒక కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా సుమారు 700 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. వాషింగ్టన్–బీజింగ్ ఉద్రిక్తతలు పెరిగే కొద్దీ చైనా నుంచి తమ ప్లాంట్లను ఇతర ప్రాంతాలకు తరలించ డానికి ఆపిల్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరులోని విమానాశ్రయానికి సమీపంలోని 300 ఎకరాల స్థలంలో ఐఫోన్ విడిభాగాలను తయారు చేయడానికి ప్లాంట్‌ను నిర్మించాలని ఫాక్స్‌కాన్ యోచిస్తోంది. ఈ ప్లాంట్‌లో ఆపిల్ హ్యాండ్‌సెట్‌లను తయారు చేయనున్నట్లు తెలు స్తోంది. ఫాక్స్‌కాన్ ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారం కోసం కొన్ని భాగాలను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఫాక్స్‌కాన్ భారత్‌లో ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తే, ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ప్లాంట్ అయ్యే అవకాశం ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిదారుగా చైనా తన హోదాను కోల్పోయే అవకాశం ఉంది. ఆపిల్, ఇతర యుఎస్ బ్రాండ్‌లు భారత్, వియత్నాం వంటి ప్రత్యామ్నాయలో కోసం అన్వేషిస్తున్నాయి. బెంగళూరులో ఫాక్స్‌కాన్ ప్లాంట్ ఏర్పాటుతో



సుమారు లక్ష ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు. చైనాలోని జెంగ్‌జౌలో కంపెనీలోని విశాలమైన ఐఫోన్ అసెంబ్లీ కాంప్లెక్స్ ప్రస్తుతం రెండు లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కొవిడ్‌తో ఈ కాంప్లెక్స్ చాలారోజులు మూతపడింది. దీంతో కంపెనీ ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో చైనాలో కాకుండా ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని ఫాక్స్‌కాన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఏ ఒక్క ఉద్యోగినీ వదులుకోబోం: ఇన్ఫోసిస్

**ముంబై, మార్చి 3:** ఇన్ఫోసిస్ ఇప్పటివరకు జారీచేసిన 1,500 ఫ్రెష్ ఆఫర్లను గౌరవిస్తామని సంస్థ ఫౌండర్ నారాయణ మూర్తి ప్రకటించారు. ఏ ఒక్కరినీ వదులుకోవాలని చూడడం లేదని చెప్పారు. ఇందుకోసం కంపెనీ డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌ల వేతనాల్లో పెద్దఎత్తున కోత విధించనున్నట్లు నాస్కామ్ టెక్నాలజీ, లీడర్‌షిప్ ఫోరంలో వెల్లడించారు. ఈ విషయంపై సంబంధిత సిబ్బందితో మాట్లాడినట్లు, అందరూ కలిసి అంగీకారానికి వచ్చామని తెలిపారు. అయితే ఇలా చేసిన ఏకైక సంస్థ తమదేనని, అందుకు తాను గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. 'భవిష్యత్తులో మాంద్యం ముంచుకురానున్నట్లు వస్తున్న వార్తలపై నేను ఆందోళన చెందడం లేదు. దేశీయ కంపెనీలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అమెరికాలో తిరోగమన పరిస్థితి ఉన్నప్పుడు తమ వ్యయంలో కోత విధించుకుంటూ, మెరుగైన సేవలు పొందడంపై వారు దృష్టిపెడతారు. అలా చూస్తే భారతీయ టెక్ సంస్థలు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన సేవలు అందించడంలో ముందున్నాయి. కాబట్టి ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇండియన్ కంపెనీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి' అని నారాయణ మూర్తి అభిప్రాయపడ్డారు. తీవ్ర ఒడుదుడుకుల మధ్య ఐటి కంపెనీలు ఆన్ బోర్డింగ్‌ను వాయిదా వేస్తూ వస్తున్నాయి. గతంలో ఫ్రెషర్లకు రిలీజ్ చేసిన ఆఫర్ లెటర్లలోని వేతనాల్లో దాదాపు 46 శాతం కోత విధింపులకు అంగీకరిస్తే త్వరలో ఆన్ బోర్డ్ చేస్తామని విప్రో పేర్కొన్నట్లు కూడా వార్తలు వచ్చాయి. పలు టెక్ కంపెనీటల సిఇఒలు, ఫ్రెషర్ల మధ్య వేతనాల్లో భారీ వ్యత్యాసం ఉన్నట్లు తెలిసింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

# వాణిజ్యం

**ముంబై, మార్చి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు మార్కెట్ల దూకుడుకు మద్దతుగా నిలిచాయి. దీనికి దేశీయంగా దిగ్గజ కంపెనీల షేర్లు లాభాల్లో కొనసాగడం కూడా సూచీలకు కలిసొచ్చింది. అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు మూడో రోజూ కూడా భారీగా ర్యాలీచేశాయి. మరోవైపు సేవల రంగంలో కార్యకలాపాలు ఫిబ్రవరిలో 12 యేళ్ల గరిష్టానికి చేరుకోవడం కూడా సూచీల సెంటిమెంటును పెంచింది. దీంతో రెండు ప్రధాన సూచీలు నాలుగు వారాల్లోనే అతిపెద్ద ఒకరోజు లాభాన్ని నమోదు చేశాయి. ఉదయం సెన్సెక్స్ 59,241.20 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 59,967.04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 899.62 పాయింట్ల లాభంతో 59,808.97 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,451.25 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి నిఫ్టీ 272.45 పాయింట్లు పెరిగి 17,594.35పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా,



భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్‌కంపెనీ, కోటాక్‌మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అమెరికా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జీక్యూజీ పార్టనర్స్‌కు తన నాలుగు నమోదిత సంస్థల్లో మైనార్టీ వాటాలను రూ.15,446 కోట్లకు విక్రయించినట్లు ప్రకటించిన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు వరుసగా మూడో రోజు ర్యాలీ చేయశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఏకంగా 16.60 శాతం పెరిగి రూ.1,874 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ గత 23 నెలల్లోనే అతిపెద్ద ఒక రోజు లాభాన్ని నమోదుచేసింది. అదానీ విల్మర్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ గత మూడు రోజుల తరహాలోనే అప్పర్ సర్క్యూట్ అయ్యాయి.

# క్లౌడ్ కిచెన్ వ్యాపారానికి స్విగ్గీ స్వస్తి

**న్యూఢిల్లీ, మార్చి 3:** వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఫుడ్ డెలివరీ వేదిక స్విగ్గీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ క్లౌడ్‌కిచెన్ వ్యాపారం స్విగ్గీయాక్సెస్‌ను కిచెన్స్@కు విక్రయించినట్లు వెల్లడించింది. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా స్విగ్గీ ఇప్పటికే 380మంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. తమ అంచనాలకు అనుగుణంగా వ్యాపార వృద్ధి కొనసాగడంలేదని స్విగ్గీ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు శ్రీహర్ష తెలిపారు. ఈ నేపథ్యంలో లాభదాయకతపై ప్రభావం చూపుతున్న పరోక్ష ఖర్చులను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఆఫీసు స్థలాలు, సదుపాయాల విషయం లో ఖర్చులను నియంత్రించే చర్యల్ని చేపట్టినట్లు గుర్తుచేశారు. స్విగ్గీ యాక్సెస్ 2017లో ప్రారంభమైంది. ఫుడ్ డెలివరీకి గిరాకీఉండి రెస్టారెంట్లు లేని ప్రాంతాల్లో ప్రత్యేకంగా డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేయడమే ఈ వ్యాపాం లక్ష్యం. ఈ కేంద్రాల్లో ఆయా రెస్టారెంట్లు తమ కిచెన్‌లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశంఉంటుంది. తద్వారా రెస్టారెంట్లకు కూడా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు అవకాశమేర్పడింది. 2017-19మధ్య స్విగ్గీ ఈ వ్యాపారంపై రూ.175కోట్లు పెట్టుబడిపెట్టింది. మరో రూ.75కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు ప్రకటించింది. అలాగే 14 నగరాల్లో దాదాపు 10 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కూడా కొనుగోలు చేసింది. కానీ కరోనా సంక్షోభంతో ప్రణాళికలన్నీ తలకిందులయ్యాయి. ప్రస్తుతం కేవలం 4నగరాల్లో మాత్రమే స్విగ్గీ యాక్సెస్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

# 12యేళ్ల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్ సేవల రంగం ఈ యేడాది ఫిబ్రవరిలో బలమైన వృద్ధిని నమోదు చేసింది. కొత్త ఆర్డర్లు ఊపందుకోవడం, వ్యాపార కార్యకలాపాల్లో వేగవంతమైన పెరుగుదల ఇందుకు దోహదం చేసింది. దాంతో ఎస్అండ్‌పిగ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పిఎంఐ) గత నెలలో ఏకంగా 12 యేళ్ల గరిష్టంతో 59.4పాయింట్లకు పెరిగింది. అంతకుముందు జనవరిలో సర్వీసెస్ పిఎంఐ 57.2 పాయింట్లుగా నమోదైంది. ఫిబ్రవరి నమోదైన సూచీ 2011, ఫిబ్రవరి తర్వాత అత్యధికం కావడం విశేషం. కొత్త పనులకు గిరాకీ పుంజుకోవడం కలిసొచ్చింది. అంతేకాకుండా 2021, ఆగస్టు తర్వాత వరుసగా 19వ నెలా సేవల రంగం వృద్ధిని సాధించింది. సాధారణంగా పిఎంఐ సూచీ 50కి కింద నమోదైతే క్షీణతగానూ, 50 పాయింట్లకుపైన ఉంటే వృద్ధిగానూ పరిగణిస్తారనే సంగతి విదితమే. జనవరిలో స్వల్పంగా నెమ్మదించిన సేవల రంగం వృద్ధి తిరిగి గాడిన పడింది. డిమాండ్, ధరలు స్థిరంగా ఉండడంతో వ్యాపార కార్యకలాపాలు 11 యేళ్లలోనే వేగవంతమైన వృద్ధిని సాధించాయని ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా చెప్పారు.




# మరోసారి ఆల్ఫాబెట్ ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, మార్చి 3:** ఆర్థిక మాంద్యం భయాలతో దిగ్గజ కంపెనీలు పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగుల్ని తొలగిస్తూ ఖర్చుల్ని తగ్గించుకుంటున్నాయి. తాజా ఆల్ఫాబెట్ ఉద్యోగుల్ని ఇంటికి పంపించింది. ప్రపంచ దేశాల్లో టెక్ సంస్థల్లో ఉద్యోగుల తొలగింపులు ముమ్మరం కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ 'వేమో' పేరుతో సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల ప్రాజెక్ట్‌పై పనిచేస్తుంది. అయితే కాస్ట్ కటింగ్‌లో భాగంగా ఆల్ఫాబెట్ వేమోలో 8శాతం వర్క్ ఫోర్స్‌ను తగ్గించేందుకు సిద్ధమైంది. 2వ విడత ఉద్యోగుల లేఆఫ్స్‌తో ఆ సంస్థలో 137 మంది ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం పడనుంది. కమర్షియల్ అంశాలపై దృష్టిసారించిన ఆల్ఫాబెట్ ఈ యేడాది ఇప్పటివరకు వేమోకు చెందిన 209 మంది ఉద్యోగులపై వేటు వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.